# 11

# విశ్వాస విజయాలు

## (11:1-40)

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11 అధ్యాయములోని "విశ్వాసమునుబట్టి" అనే మాటతో పద్దెనిమిది వాఙ్మూలాలు ప్రారంభమయ్యాయి. ఇవి దేవునియందు వారికున్న ప్రగాఢ విశ్వాసాన్ని కాపాడుకొనుటలో శోధన, హింస మరియు మానసిక వేదనను అనుభవిస్తూ, ఎదిరించి పోరాడిన ప్రజలను గురించి తెలియజేస్తున్నాయి. "తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన" వారిపై దృష్టిసారించినది (వచనము 3). దేవుని వాగ్దానముల చేత తమ యావత్తు జీవితాలను క్రమబద్ధీకరించుకొని సమర్పించుకున్న స్త్రీ పురుషుల వృత్తాంతములను పాత నిబంధన వివరించుచున్నది. ఆయన వారికి తెలియజేసిన ఆశీర్వాదములు సుదీర్ఘ భవిష్యత్తులో సంభవమని తెలిసినప్పటికిని, ఆయన వారికి ఏమి వాగ్దానము చేసాడో దానిని వారు విశ్వసించారు. తరచుగా ఆయన చేసిన వాగ్దానములకు సంబంధించిన విషయాలను అరుదుగా కలగాంచారు, జీవించి వాటిని చూడలేమని భావించినప్పటికిని, ఇంకనూ అవి వాస్తవములని అంగీకరించారు. వారి విశ్వాసము "చూపునకు" లెక్కించబడినది.

### విశ్వాసము గూర్చిన ఒక వర్ణన (11:1)

**[1]విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది.**

**వచనము 1.** ఈ అధ్యాయములోని **విశ్వాసము** యొక్క సారాంశం సాధారణంగా దేవునిని, అతని మాటనుబట్టి అంగీకరించడమే. ఈ వచనము వాక్యమును గూర్చిన నిర్వచనము కంటె విశ్వాసమును గూర్చిన వివరణను కలిగియుంది; బహుశా ఈ వచనము విశ్వాసము యొక్క రెండు లక్షణములను కలిగియున్నదని చెప్పడం సబబుగా ఉంటుంది.[1] విశ్వాసమనునది **నిరీక్షణకు మరియు దృఢ (రుజువైన)** విశ్వాసము.

విశ్వాసమనేది దేవునిని గురించిన మన ఆలోచనకు "నిరీక్షణ" లేక "సారాంశం" (KJV) ఇస్తుంది. ఇక్కడ వాడబడిన *hupostasis* గ్రీకు పదము హెబ్రీయులకు 1:3లో మాత్రమే తప్ప మరెక్కడ కనిపించదు, ఎక్కడైనా "స్వభావము" అనే అర్థాన్నిస్తుంది ("వ్యక్తి"; KJV), మరియు 3:14లో ఇది మరల "నిరీక్షణ" అని అనువదించబడినది ("దృఢ విశ్వాసం"; KJV). ఈ పదము క్రొత్త నిబంధనలో 2 కొరింథీయులకు 9:4 మరియు 11:17 వచనములలో రెండు సార్లు మాత్రమే చూడవచ్చును, NASBలో ఇది "దృఢ విశ్వాసం" అను అర్థాన్ని ఇస్తుంది.

రెండవదిగా, విశ్వాసము యొక్క స్వభావం "దృఢ విశ్వాసం" *elegchos*, లేక "రుజువునైయుంది" (KJV). మన ప్రస్తుత పాఠ్య సందర్భములో, NIV

బైబిల్ "ఖచ్చితమైన" (*hupostasis*) మరియు "రూఢియైన" (for *elegchos* అను పదములను ఉపయోగించబడినది): "ఇప్పుడు మనము దేని కొరకు నిరీక్షించుచున్నామో అది ఖచ్చితముగా ఉన్నదియు, మనము దేనిని చూడ లేదో అది వాస్తవముగా ఉన్నదని నమ్మడమే విశ్వాసము." ఈ వాఖ్యాల వివరణ సవిస్తారమై, ఒకే ఒక్క ప్రాముఖ్యమైన సత్యాన్ని రెండు విధాలుగా వక్కాణిస్తున్నట్లుగా కనిపిస్తుంది.

NIV వెర్షన్ మరీముందుకు వెళ్ళి, దేనియందు విశ్వాసముంచుచున్నామో అది ఒక పరిపూర్ణ నిశ్చయము లేక వాస్తవము అని తెలియజేస్తున్నది. వాస్తవమైన విశ్వాసము యొక్క స్వభావాన్ని తెలియజేయడంలో ఈ వివరణ మరొక ఆలోచనకు తావు లేకుండా చేస్తున్నది. చూడని దాని కొరకు నిరీక్షించే ఆలోచనను నిజానికి అది దూరపరుస్తుంది. "ఈ వివరణ పరీక్షించబడాలి అనే దృగ్విషయాలకు పరిమితమైనట్లయితే, విశ్వాసముతో అవసరము ఉండనక్కరలేదు."[2]

1:3 వచనములో, *hupostasis* పదము యేసును దేవ "స్వభావము" గలవానిగాను, ఆయన వ్యక్తిత్వాన్నీ తెలియజేయడానికి ఉపయోగింపబడినది. "ఇంకొక మాటలో చెప్పలంటే, విశ్వాసమనునది దేవుని వాగ్దానాల 'వ్యక్తిత్వమైయున్నది."[3] NEB వెర్షన్, "మన నిరీక్షణలకు ఆధారమైన విషయాన్ని విశ్వాసము ఇస్తున్నది." "విశ్వాసము, మనము దేని కొరకు నిరీక్షస్తున్నామో ఆ విషయాలను వాస్తవము చేస్తుంది, మరియు మనము చూడని వాటిని గూర్చిన రుజువు చేస్తుంది" అని McCord అనువాదము తెలియజేస్తుంది. "ఈ భావ వివరణ విశ్వాసము దాని యొక్క క్రియాత్మక స్వభావ లక్షణము ద్వారా, ఎదురుచూస్తున్న వాటి నిజస్వరూపాన్ని తెలియజేస్తున్నది; అది చూడని విషయాలను గురించిన సత్యాన్ని ప్రదర్శన చేస్తున్నది."[4]

పై వివరణ అంతటి వలన అర్థమైయ్యేదేమనగా, విశ్వాసము అత్యంత అద్భుతమైనది, బైబిలు వివరణ ప్రకారము, "భవిష్యత్తును గురించి దేవుడు ఏ వాగ్దానాలు చేసాడో అవి ప్రస్తుతములోను వాస్తవముగా ఉన్నాయి అనునది."[5] వాస్తవానికి విశ్వాసము సాధారణముగా భవిష్యద్విషయాలకు ముడిపెట్టబడినది. "'విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపం' అని చెప్పుటకు, భవిష్యత్తులో అత్యధికముగా పొందడానికి దేవుడు ఉద్దేశించిన వాటిని ప్రస్తుత కాలములో కూడా ఆనందిస్తున్నామని చూడడమే విశ్వాసము."[6] భవిష్యత్తుకు దేవుడు ఏవైతే వాగ్దానం చేసాడో వాటియందలి మన విశ్వాసము కొరకైన సారాంశమును మరియు నిరీక్షణను విశ్వాసం ఇస్తుంది.

"విశ్వాసము" గూర్చిన పలు విధాల దృక్పథాల్ని ఇచ్చుటలో, Philip Edgcumbe Hughes అను అతను "దృఢమైన విశ్వాసముతో కూడిన నిరీక్షణ" అనేది అత్యధికమైన సంతృప్తికరమైన తర్జుమాయని అంగీకరించాడు.[7] "ఇక్కడ ప్రాథమికంగా వేటిని భావిస్తున్నామో లేక కలిగియున్నామో వాటిని గూర్చి కాక – నిరీక్షణ, దృఢ విశ్వాసం – బదులుగా, వాగ్దానము చేసిన దానిని విశ్వాసము ఎలాగు రుజువుపర్చును లేక 'సారాంశమునిచ్చును,' అదృశ్యమైన మరియు నిరీక్షించే వాస్తవమైన వాటి విషయమై నమ్మువాటికి ఏ విధంగా రుజువులనిస్తుంది" అని మరొక విమర్శకుడు అభ్యంతరాన్ని తెలియజేసాడు.[8]

విశ్వాసము లేకుండా వాస్తవమైన నిరీక్షణ ఉండదు, మరియు నిరీక్షణ లేకుండా

నిజమైన విశ్వాసముండదు. **అదృశ్యమైన వాటి కొరకు** ఎదురుచూడడమనేది శ్రేష్ఠమైన వాటిని ఎదురుచూడడం. ఇది విశ్వాసానికి ఒక ప్రధానమైన రూపచిత్రం. "వాగ్దానముల ఫలము (దేవుని వాగ్దానాలు) అనుభవింపక పోయినను దూరము నుండి చూసి" (వచనము 13). పితరులైన వారు "విశ్వాసము ద్వారా" వారు చూచిన దాని యొక్క నిజ స్థితిని ఎరిగియున్నారు. "అదృశ్యమైన వాటినుండి దృశ్యమైన సంభవాలు వస్తాయి అని ముందుగా చెప్పబడిన ఆశ్చర్యకరమైన వాఙ్మూలమును కేవలము విశ్వాసము ద్వారా మనము అంగీకరించగలమా (NEB)."[9] ఏది ఏమైనప్పటికిని, దేవుని సత్య వాక్యము యొక్క రుజువుల వలన కలిగిన మన విశ్వాసమునకు రుజువులున్నాయి (రోమీయులకు 10:17). దేవుడు నమ్మదగిన వాడని పదే పదే రుజువు పర్చుకొన్నందున మనం విశ్వాసమును కలిగియున్నాము. "అదృశ్యమైనవి ఉన్నవనుటకు రుజువు లేక నమ్ముటకు భౌతికమైన కన్నులు ఆధారాలను యిస్తున్నాయి; అదృశ్యమైన క్రమమును చూచుటకు (27వ వచనములోని మోషేవలె) మనుష్యులను శక్తిమంతులను చేసే ప్రధానమైన సాధానము విశ్వాసమైయున్నది."[10]

విశ్వాసము మనకు "దృష్టి"నిస్తుంది. అది నిశ్చయముగా చీకటిలోనికి దూకడం కాదు. ఏవైతే జ్ఞానేంద్రియములకు బయలుపరచబడలేదో వాటిని విశ్వాసము ఒక నిజవాస్తవమువలె విశధపరుస్తుంది ... "విశ్వాసమనునది పై చూపునకు మాత్రమే వాస్తవంగా కనిపించునది అని చెప్పజాలము. అది నిజవాస్తవాల్ని తెలుపుతుంది: ఏది అదృశ్యమైయుండి నిరీక్షణకు ఆధారమైయుందో అది నిజమైనదై మరియు వాస్తవమైదై అగును."[11] మన హృదయములలో నిరీక్షింపబడువాటి యొక్క "రుజువు" మన విశ్వాసమైయుంది.

"విశ్వాసము చేతనే మనము గ్రహించుచున్నాము" (వచనము 3) అనే వాక్యము జ్ఞానము మరియు విశ్వాసము పూర్తిగా వేరు వేరు కాదని గట్టిగా తెలియజేస్తున్నది. మనము ఆత్మసంబంధమైన వాస్తవాలను చూడలేము, గాని ఏవైతే బయలుపరచబడినవో వాటిలోని వాస్తవ సంభవాలు ఒక నమ్మకాన్ని కలుగజేస్తున్నాయి. "ఏదైతే నిరీక్షించుచున్నామో అది సంభవించునని నమ్మడమే"[12] విశ్వాసము.

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో వాడబడిన మాటలు విశ్వాసానికి పూర్తి నిర్వచనాన్నియిస్తున్నాయి, మనము దానిని "భరోస" లేక "వాస్తవమైన విశ్వాసము" అని పిలవవచ్చును. అక్షరార్థముగా, *pistis* అనుమాట "విశ్వాసము" లేక "నమ్మిక" అను అర్థాన్నిస్తుంది. ఏమైనప్పటికి, సాధారణముగా, హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో దేవుని వాక్యమందున్న విశ్వాసమును ప్రదర్శించు ఒక క్రియను జరిగించు విశ్వాసమును విశదపర్చుచున్నది. "విశ్వాసము ద్వారా" నడిపించబడిన అనేక మందిని గురించి 11వ అధ్యాయము తెలియజేస్తున్నది. దేవుని యందలి మరియు ఆయన వాగ్దానముల యందలి విశ్వాసపు ఫలితముగా విధేయతతోకూడిన కార్యము సంభవిస్తున్నది. "దేవుడు దానిని చెప్పాడు, నేను దానిని విశ్వసిస్తున్నాను, మరియు అది స్థిరపడినది!" ఇది సాధారణమైనదిగాని, ఈ వాఙ్మూలము "విశ్వాసము" యొక్క సారాంశంను కలిగియున్నది. ఈనాడు, ఎప్పుడైతే ఒక వ్యక్తి తన పూర్తి జీవితాన్ని దేవుని వాక్యము ద్వారా నడిపించబడాలని నిర్ణయించుకుంటాడో అప్పుడు అతడు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలోని "విశ్వాసము" యొక్క వాస్తవ భావాన్ని గ్రహించగలుగుతాడు; "దేవుడు ఏమి చెప్పుచున్నాడో దానిని చేయడమే విశ్వాసము."[13] అది

మూఢ నమ్మకముగాని అమాయికత్వముగాని కానిదైయుంటుంది. అది అనుగ్రహించబడిన ఋజువు మీద ఆధారపడియున్నట్లుగా, హెబ్రీయులకు 11 అధ్యాయములో అనేక సందర్భాలలో మనము చూడగలము.

విశ్వాసమనునది మన నిరీక్షణకు సంబంధించిన మన "అభయ" మైయున్నది. నిరీక్షణ లేకపోతే, మన ఇహలోక సంబంధమైన సమస్యల విషయమై దుఃఖపూరితుల మగుదుము. "మనము నిరీక్షణ పై ఆధారపడని యెడల మనకు ఏమి సంభవించును, దేవుని వాక్యము ఆయన ఆత్మ ద్వారా లోకమునకు అతీతముగా మన మనస్సులు అంధకార సంబంధమైన ఈ లోకమునుండి లేవనెత్తబడకపోతే మనకు ఏమి సంభవించబోతుంది" అని సంస్కరణోద్యమ నాయకుడు జాన్ కెల్విన్ (1509–1564) అడిగాడు.[14] విశ్వాసము వాంఛ పైన కాక దేవుని వాగ్దానాలపై ఉంది. కేవలము అకాంక్ష మీద ఆధారపడియున్న విశ్వాసము. అబ్రాహామునకు పరలోకమును వాస్తవము చేసినది విశ్వాసమే (వచనము 10).

అది ఋజువులేని నమ్మకము కాదు; దృఢ నమ్మకము ఒక స్థిరమైన పునాది మీద ఆధారపడియున్నది. అది ఒకడు రాతిని తాకుట వలన లభించిన ఋజువు లాంటిది కాదు; అయినప్పటికి, దానికి వాస్తవమైన "విషయ సారంశము" గలదు. ఒక రాయి ఉనికి కలిగి యున్నట్లుగా, మనము దేవుని ఉనికిని ప్రత్యక్షముగా నిరూపించలేము, కాని మనము, మన విశ్వాసము కొరకైన ప్రామాణిక కారణాలను కలిగియున్నాము. ఉదాహరణకు, క్రీస్తు పునరుత్థానము గురించి నమ్ముటకు బలమైన కారణములు మనకున్నవి. మరియు మనము లేపబడుదుము అని ఆయన చెప్పియున్నాడు (యోహాను 5:28, 29). ఎందుచేత మనము దీనిని అంగీకరిస్తున్నాము? ఎందుచేతనంటే, మనము లేపబడుదుమని క్రీస్తు చెప్పాడు, మరియు ఆయన తన సొంత పునరుత్థానము వలన, మనయొక్క పునరుత్థాన సంభవాన్ని ప్రదర్శించి ఋజువు పర్చియున్నాడు. మనయొక్క అదృశ్య దేవుని నుండి కలిగిన ఆజ్ఞ యొక్క ఫలితముగా అదృశ్యమైన సమస్తమును కలిగియున్నదని మనకున్న విశ్వాసము ద్వారా గ్రహించుచున్నాము.

"చూడని విషయములను గురించిన బలమైన లేక స్థిరమైన నమ్మకము [*elegchos*]" విశ్వాసమైయున్నది. ఏదో ఒక విషయము జరుగబోతోంది అని నిరూపించడానికి ఎప్పుడు ఏ కారణము ఉండబోదు, కాని దైవిక బయల్పాటు (లేఖనములు) ద్వారా విశ్వాసపు ఋజువు, అందించబడి, విశ్వాసికున్న సంశయమునకు అతీతంగా అది స్థిరపర్చగలదు. ఉదాహరణకు, 1 కొరింథీయులకు 15:35–41లో పౌలు ఉపయోగించిన సాదృశ్యములు పునరుత్థానము యొక్క సంభవాన్ని సూచిస్తున్నాయి. చెప్పబడిన సాదృశ్యాలు ఏ విషయాన్ని నిరూపించలేవుగాని, మృతుల పునరుత్థానమునందు విశ్వాసముంచుటకు అవి పైకి నమ్మశక్యముగా ఉన్నట్లుగా చేయగలవు, చివరకు, సాదృశ్యవృత్తాంతాలు, ఒక్క పునరుత్థానము సంభవించలేదు అని వాగ్వివాదము చేయడము ఎంత అజ్ఞానమో, చూపిస్తాయి. పౌలు ఉపయోగించిన, విత్తనమునకు ఏమి సంభవిస్తుంది, అను ఉదాహరణ (విత్తనము చనిపోవుట వలన దానిలో నుండి ఒక క్రొత్త మొక్క జీవముతో వస్తుంది) శరీర సంబంధమైన పునరుత్థానము అసాధ్యము అనేది అవివేకము అని చూపించబడినది. ఒక నూతనము మరియు ప్రత్యేకమైన శరీరము మరియు ఇంకా ఒక "శరీరముగా" ఉంటుంది అని అతడు విశదపరిచాడు. అతడు ప్రకృతిలో సహజ స్థానము

గల ఉదాహరణలను వినియోగించాడు. మృత శరీరాలు జీవమును తిరిగి పొందడానికి లేపబడతాయి అని తిరస్కరించే వ్యక్తి ఒక "అవివేకి" (1 కొరింథీయులకు 15:36). కాబట్టి మనయొక్క దృఢ విశ్వాసము, దేవుని బయల్పాటు మీద ఆధారపడియున్నది, అది అటువంటి వివిధ సాదృశ్యములను చూపించుట వలన నమ్మశక్యమైనదని తెలియజేయుచున్నది.

ఇది "నేను నమ్మాలని ఆశిస్తున్నాను, అందుచేత నేను విశ్వసిస్తున్నాను" అనేది కాదు, అభిలాష ఒక్కటి మాత్రమే విశ్వాసాన్ని పుట్టిస్తుంది అన్నట్లయితే, అది క్రైస్తవ విశ్వాసపు సారాంశము కానేకాదు. ఏమైనప్పటికి, ఒకడు యథార్థపరుడైన అన్వేషికానట్లతే అతడు నమ్మలేడు (వచనము 6). ఒక వ్యక్తి అర్థము చేసుకోవడానికి, మరియు సత్యమును అంగీకరించి దాని యొక్క భావమును గ్రహించడానికి తప్పని సరిగా ఇష్టపడాలి (యోహాను 7:17); దేవునికి విధేయత చూపించాలనే ఒక కోరిక లేనటువంటి వారికి, అటువంటి అవగాహన చేసుకొను సామర్థ్యము వాగ్దానము చేయబడలేదు. సత్యమును అంగీకరించు విషయములో వారి యొక్క మనస్సులకు గ్రుడ్డితనము కలుగజేయడానికి సాతానుకు అనుమతి ఇయ్యబడినది (2 కొరింథీయులకు 4:3–5). విశ్వాసము అనునది మనలోని అభయము యొక్క భావనను గూర్చిన ఇంద్రియ జ్ఞానము మరియు కొన్ని వాస్తవాలు మనము భౌతిక నేత్రములతో చూడకపోయినప్పటికిని అవి ఉనికి కలిగియున్నాయి అని హెబ్రీయులకు 11 అధ్యాయములో వివరించబడినది.

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో "విశ్వాసము" మరియు "నిరీక్షణ" అను పదములు ఒకదానితో ఒకటి సమానార్థముగా వాడబడినవి.[15] నిజవిశ్వాసము అనునది భవిష్యత్ సాంపధ్యమునకు ఒక "పట్టా–పత్రము" ("అభయము" కొరకు) వంటిదైయున్నది.[16] మన నిరీక్షణ, విశ్వాసం మీద ఆధారపడినదై మరియు ఋజువుల వలన కలిగినదై, రక్షణ యొద్దకు తీసుకొనివెళ్ళుచున్నది (రోమీయులకు 8:24, 25). ఒక వ్యక్తి ఎన్నడును తన పరిశుద్ధ గ్రంథమును చదవకపోయిన, దానిని పరిశీలన చేయకపోయిన లేక సువార్త ప్రకటనను వినకపోయిన యెడల ఇటువంటి గొప్ప విశ్వాసమునకు రాలేదు.

## విశ్వాసము యొక్క ప్రదర్శన (11:2, 3)

**2దానినిబట్టియే పెద్దలు సాక్ష్యముపొందిరి. 3ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము.**

**వచనము 2.** విశ్వాసము గల కొంతమంది పితురుల పేర్లు తెలియజేయక ముందు, గ్రంథకర్త, వారు **సాక్ష్యముపొందిరని** (*martureō*) చెప్పుట వలన వారిని అభినందిస్తున్నాడు. **పెద్దలు** అను పదము *presbuteros* అను పదము నుండి అనువదించబడినది, క్రొత్త నిబంధనలో తరుచుగా "పెద్దలు" అని వాడబడినది. హేబెలు, హనోకు, నోవహు మరియు అబ్రాహాము ఈ పితరుల జాబితాలో చేర్చబడిరి. అటువంటి "పితరులు" వారి విశ్వాసమునుబట్టి అభినందించబడ్డారు, అంతేగాని, వారియొక్క తలంతులనుబట్టి, ఐశ్వర్యాన్నిబట్టి, వారి జ్ఞానమునుబట్టి లేక వారు ఇహలోక సంబంధమైన వాటినిపొందియున్న దానినిబట్టి గాని కాదు. వారు దేవుని యందు విశ్వాసముంచారు, దానిబట్టియే వారు మంచి

పేరు ప్రతిష్ఠతను పొందారు. ఈ వచనము, "ఇందునుబట్టి ఆ పూర్వీకులను గూర్చి దేవుడు సాక్ష్యమిచ్చాడు" అని చెప్పుచున్నది.[17] "వారు లేఖనములలో అమరజీవులైయున్నారు" అను భావనను సుసాధ్యము చేయుచున్నది.[18]

ఒక "సాక్ష్యము" లేక ఒక "నిరూపణ" హేబెలునకు ఇవ్వబడియున్నది (వచనము 4) మరియు బహుశా యితరులకు కూడా, కాని బైబిలులో మొట్టమొదటిగా నోవహును "నీతిమంతుడని" పిలువబడ్డాడు (ఆదికాండము 6:9). అతను ఒక్కడు మాత్రమే సంభవింపబోవు దానిని గురించి హెచ్చరింపబడిన వాడైనందున, దేవునితో తనకున్న ప్రత్యేకమైన స్థాయిని ఎరిగిన వాడైయున్నాడు (వచనము 7). ఏకమైన ప్రశంసనీయతను మనకు మాదిరిగా ఉండు నిమిత్తము "శాశ్వతంగా దాఖలు"[19] చేయబడింది. వారి విశ్వాసము వారిని మిగతావారికన్నా ప్రత్యేకమైన వారిగా చేసియున్నది మరియు దేవుని అంగీకారమును పొందియున్నది.

**వచనము 3. విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము ...** క్రైస్తవులు విశ్వాసము వలన ఒక దైవికమైన మేధామనస్సు మరియు శక్తి మనం నివసిస్తున్న ప్రపంచమును నిర్మించినదని గ్రహించుచున్నారు. సృష్టి సంభవాన్ని ఎవరు చూడలేదు గనుక, చూడని విషయములను గురించిన మంచి ఉదాహరణ ఈ వచనము యిస్తున్నది. అది ఏ విధముగా సంభవించినది అనేదానికి సంబంధించిన ఏ సిద్ధాంతమును గురించి మనము అతిశయించవలసిన అవసరత మనకులేదు; ఏమైనప్పటికి, విశ్వాస హృదములకు రచయిత చెప్పేదేమిటంటే, "సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు" అనేది ఎంత సహజమో, నిశ్చయమో ఆ విధముగానే "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అనేది కూడా అంత నిశ్చయమైయున్నది.

దైవసంబంధమైన సృష్టి కార్యక్రమము విజ్ఞాన శాస్త్రపు వాస్తవాలతో విభేదిస్తుంది అని చాలా మంది నమ్ముతున్నారు. విజ్ఞాన శాస్త్రము ఒక సమ్మేళనము అనగా ఏమిటో తెలియజేసి, అది భౌతిక పదార్థ లక్షణముల మీద ఆధారపడి, మరియొక సమ్మేళనముతో కలిసి ఏ విధముగా రసాయనిక ప్రతి చర్య జరిగించుచున్నదో తెలియజేయుచున్నది - గాని, అది పదార్థ ప్రారంభముల ఉనికి గూర్చి ఏమి తెలియజేయుటలేదు. బహుశా ఈ కారణమును బట్టే, అనేక మంది మన ప్రపంచము యొక్క ఆరంభము గురించి యోచించటానికి ఇష్టపడుతున్నారు. సృష్టి ఆరంభ సమయములో పరిశీలన చేయడానికి అక్కడ ఏమిలేదు.[20] క్రొత్త పరిశోధనలు చేయడము వలన విజ్ఞాన శాస్త్రపు సిద్ధాంతాలు మారిపోతున్నాయి. కొన్ని సమయలలో ఒక్కో పరిశోధన లేఖనమును అవగాహన చేసుకొనుటలో మన ఆలోచనను పునఃపరిశీలన చేయడానికి బలవంతం పెడుతోంది, ఎందుచేతనంటే, మనము ఆ లేఖనాల్ని సరియైన రీతిలో విభజించి, అర్థము చెప్పలేదు. ఏది ఏమైనప్పటికి, విశ్వాసము శాస్త్రానికి అతీతముగా వెళ్ళుతుంది గనుక, అది విశ్వాసమును పాడుచేయదు.

పరిణామ సిద్ధాంతము అనునది విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ఒక సిద్ధాంతము మరియు కాని దానంతట అది విజ్ఞాన శాస్త్రము కాదు; "విజ్ఞానం" అనే మాట సాధారణంగా "జ్ఞానము" అనే అర్థానిస్తుంది. తత్వశాస్త్రము మాత్రమే కొంచెము ముందుకు వెళ్ళి "ఏమి లేని దానిలోనుండి ఏది పుట్టదు" అని చెప్పుతుంది. విశ్వాసము వీటన్నిటికి అతీతముగా ఇలా తెలియపర్చుచున్నది. "దేవుని వాక్యము వలన నిశ్చయముగా మనం చెప్పగలిగేదేమంటే, లోకము శూన్యములోనుండి ఉద్భవించింది, దేవుడు పలికిన మాటనుబట్టి

అది సృష్టించబడియున్నది." **ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవని,** బైబిలు సంబంధమైన విశ్వాసము ధృవీకరించుచున్నది. ఇంకా అక్షరార్థముగా చెప్పాలంటే, విశ్వము "దేవుని వాక్యం వలన" కలిగియున్నది. ఇక్కడ "వాక్యము" (*rhēma*), అనునది యోహాను 1లోని వాక్యము (లోగోస్) అనే క్రీస్తు శాస్త్ర భావము కంటె "దేవుడు పలికిన మాటను" సూచిస్తుంది.

దేవుడు ఇటువంటి శక్తి గలిగి యుండి, సృష్టి కార్యమును జరిగించి యున్నాడని నిరూపించడానికి హెబ్రీయులకు వ్రాసిన పత్రిక ప్రయత్నము చేయలేదు. అంతకుమించి, మోషే వలె (ఆదికాండము 1:1) మరియు కీర్తనాకారుని (కీర్తనలు 33:6–9) వలె ఆత్మయొక్క అధికారముతో అది మాట్లాడుచున్నది. విశ్వము ఈ విధముగానే సృజించబడినదని మనకు కొంత అనుభవ పూర్వకమైన ఋజువు ఉన్నది, అయితే దేవుని వాక్యము మనకు చివరి రుజువైయున్నది. "తెటపడుచున్నది" (*noeō*) అని తర్జుమా చేయబడిన పదమును పౌలు రోమా 1:20లో ఉపయోగించాడు. అది దేవుడు సృజించిన వాటినుండి ఆయన యొక్క స్వభావ లక్షణాలను గూర్చిన కొన్ని సత్యాలను తెలుసుకోగలిగిన మానవ సహజ సామర్థ్యాన్ని సూచించుచున్నది.

"ప్రపంచములు" (*aiōnas, aiōn* నుండి) మరియు "యుగములు" అనునవి దేవుడు సృజించిన వాటిలో చేర్చబడినవి. "ప్రపంచము యొక్క జీవము దాని ఫలవంతమైన, అభివృద్ధికరమైన స్థాయి నుండి ... క్రీస్తు ద్వారా సమస్తమును సమకూర్చుట"[21] అను అర్థమును ఇచ్చుచున్నది. అది "కాల సమయాలలో ఉన్నదానంతటిని" సూచిస్తుంది.[22]

**కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు** అనగా, "ఏమి లేని దానిలో నుండి కలిగినది" అని స్పష్టముగా తెలియజేయుచున్నది. ముందుగా ఉన్న పదార్థము నుండి ప్రపంచము కలుగలేదు; బదులుగా, అది "శూన్యము నుండి సృష్టి" అనునది లాటిన్ పదమైన *creatio ex nihilo* నుండి వచ్చింది. ఇది గ్రీకు ఆలోచనతో పోసగడము లేదు. *Ex nihilo* అను పదము హెబ్రీ గ్రంథకర్తచే వాడబడలేదు, కాని "ఈ విశ్వము (పంచేంద్రియములు గ్రహించగలిగిన) అసాధారణమైన వాటి వలన కలిగెను అను అతని నిరాకరణలో అది ప్రయోగాత్మకముగా వ్యక్తీకరించబడినది."[23] ఈ సృష్టి దేవుని వాక్యము వలన పరిపూర్ణముగావించబడినది: "యెహోవా మాట వలన ఆకాశములు సృజించబడినవి ... ఆయన పలుకుట వలన అవి కలిగియున్నవి; ఆయన ఆజ్ఞాపించుట వలన అవి స్థిరముగా నిలిచియున్నవి" (కీర్తనలు 33:6–9).

### నీతిమంతులైన మనుష్యుల యొక్క రూప చిత్రము (11:4–7)

**4విశ్వాసమునుబట్టి హేబెలు కయీనుకంటే శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణనుగూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమునుబట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసముద్వారా మాటలాడుచున్నాడు.**
**5విశ్వాసమునుబట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను; అతడు కొనిపోబడక మునుపు దేవునికి ఇష్టుడైయుండెనని సాక్ష్యము పొందెను; కాగా దేవుడతని కొనిపోయెను గనుక అతడు కనబడలేదు. 6విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము;**

**దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా. [7]విశ్వాసమునుబట్టి నోవహు అదివరకు చూడని సంగతులనుగూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై, తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధముచేసెను; అందువలన అతడు లోకముమీద నేరస్థాపనచేసి విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసుడాయెను.**

విశ్వాసమును గూర్చిన తన వివరణలోని ఈ భాగములో, గ్రంథకర్త పాత నిబంధనలోని నీతిమంతులైన వ్యక్తుల మీద ఒక విభాగాన్ని జతచేసియున్నాడు. అతడు హేబెలు, హనోకు మరియు నోవహులతో (వచనములు 4, 5, 7) ప్రారంభించాడు. తదుపరి, అతడు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మరియు శారా వంటి విశ్వాసమునకు విధేయులై ప్రయాణం చేసినవారిజాబితాను సిద్ధపరిచాడు (వచనములు 8–16). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు మరియు మోషేలను వారితో కలుపుకొని ఎందరైతే శ్రమల వలన పరీక్షింపబడ్డారో వారందరికిని సంబంధించిన మూడవ వర్గపు జాబితా ఉన్నది (వచనములు 17–28).[24]

**వచనము 4. విశ్వాసమునుబట్టి హేబెలు కయీనుకంటే శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను** (ఆదికాండము 4:1–16 చూడుము). "శ్రేష్ఠమైన" (*pleiona, polus* నుండి) అనే పదము "గొప్పదైన" లేక "మరింత ప్రాముఖ్యమైన"[25] అను అర్థము నిచ్చుచున్నది. "తీసుకొనివచ్చాడు" మరియు బహువచన రూపమైన "తొలిచూలి" అను ఆదికాండము 4:4లోని మాటలను బట్టి కొందరు అతడు కయీను కంటె అత్యధికముగా యిచ్చాడనే ఆలోచనను చెప్పుతారు. అక్షరార్థముగా, హేబెలు "అధికముగా" ఇచ్చాడు, అనే దానికి విలువలో ఎక్కువగా లేక పరిమాణములో అధికముగా అని అర్థము నిచ్చుచున్నది.[26]

హేబెలు **విశ్వాసమునుబట్టి** అర్పణ చేసాడు, కాని కయీను తన ఆలోచనుబట్టి మాత్రమే నడుచుకున్నాడు. "ఈ అర్పణ నామట్టుకు చాలినంత మంచిదైతే, అది దేవునికి కూడ సరిపోవునంత మంచిదై" ఉంటుందని అతడు స్పష్టముగా ఆలోచన చేసాడు. అతని వైఖరి విశ్వాసానికి సంబంధించినది కాదు; ప్రతి ఫలముగా, అతని అర్పణ హేబెలు అర్పణ కన్నా తక్కువగా లెక్కించబడినది. అతని అర్పణ, అతనికి పాపమును గురించిన వాస్తవ జ్ఞానము కలిగి యుండలేదని సూచించుచున్నది.[27] ఆదాము యొక్క యిద్దరు కుమారుల హృదయమును దేవుడు ఎరిగియున్నాడు, మరియు కయీను గురించిన దేవుని తీర్పును, అతని తమ్ముని విషయములో అతడు చేసిన దానినిబట్టి నిరూపించబడ్డాడు. హేబెలు "విశ్వాసమునుబట్టి" అర్పణను అర్పించాడు మరియు **నీతిమంతుడు**; కావున హేబెలు యొక్క హృదయపు స్థితి దేవుని యెదుట నీతిమంతుడుగా నిలబడుటకు మరియు అతనికి అతని సహోదరునికి మధ్య ఉన్న తారతమ్యమును తెలియజేయుచున్నది.

హేబెలు **సాక్ష్యము పొందెను** (*martureō*). అది ఏ విధముగా జరిగింది, మనకు చెప్పబడలేదు. దేవుడు ఆ బలిని దహించడానికి అగ్నిని కలుగజేసాడనుటకు ఒక అవకాశమున్నది; 1 రాజులు 18:38,లో దేవుడు ఏలియా అర్పణకు చేసినట్లుగానే చేసాడు.[28] వాస్తవముగా, కయీను అర్పణకు అంగీకారము ఇవ్వబడినదనేదానికి ఎలాంటి సాక్ష్యాధారములేదు. ఆదికాండము 4:6, 7లో దేవుడు కయీనుతో మాట్లాడినాడు.

ఒకవేళ తన యొక్క అంగీకారాన్ని తెలియజేయడానికి దేవుడు హేబెలుతో కూడా మాట్లాడియుంటాడు. ఆయన స్పష్టముగా, ఒకడు నీతిమంతుడని మరియొకడు చెడ్డవాడు అని పలికియుండవచ్చును (1 యోహాను 3:12). చెడు ఎల్లప్పుడూ మంచిని ద్వేషిస్తూనే ఉంటుది.

హెబ్రీ రచయిత ఈ కొద్ది వచనములలో, అతడు ఆదికాండములోని విషయాలన్నిటిని విశ్వసిస్తున్ననట్లు స్థిరముగా చెప్పుచున్నాడు. "నేను క్రొత్త నిబంధనను అంగీకరిస్తాను గాని పాత నిబంధన కాదు" అని చెప్పడానికి ఒకనికి ఇది అసంగతముగా ఉంటుంది. లేఖనములలో[29] శాశ్వతముగా లిఖించబడి భద్రము చేయబడిన మాటల ద్వారా ఇప్పుడు కూడా హేబెలు **మాటలాడుచున్నాడు**. అతడు మరణించిన బహుకాలము తర్వాత కూడా అతని క్రియలు అతనిని వెంబడిస్తున్నాయి (ప్రకటన 14:13). "నేను విశ్వాసముద్వారా రక్షింపబడ్డాను. హెబ్రీయులైన మీరు రక్షింపబడాలని కోరుతున్నట్లయితే, నేను చేసినట్లు మీరు విశ్వాస క్రియలు కలిగి నడుచుకోవాలి" అని వారంటారు. వాస్తవానికి ఒక వ్యక్తి తాను బ్రదికినకాలములో చేసిన దానికన్నా మరణించిన తర్వాత ఎక్కువ "మాట్లాడును," ఏలయనగా ఒకడు బ్రదికియున్నప్పటి కంటె చనిపోయిన తర్వాత వాని జీవితం మరియు గుణగణలను గూర్చి యితరులు అత్యధికముగా కొనియాడుతుంటారు. హేబెలు తండ్రి చిత్తమునకు విధేయుడై చేసిన క్రియలనుబట్టి, మనము కూడా తండ్రి చిత్తమునకు విధేయులమై ఆయన చేసినట్లుగా ప్రవర్తించినట్లయితే, మనముకూడా దీవించబడుదుమని, లేఖనముల బయల్పాటు వలన హెచ్చరించుచూ, ప్రోత్సహించుచు, తన మాదిరి విశ్వాసము ద్వారా, ఇరవైఒకటోవ శతాబ్దములోని ప్రజలతో ఇప్పటికి మాటలాడుతున్నాడు. అతడు మరణములోకూడా విముక్తి మరియు న్యాయపు తీర్పు ఉంటుందని మనకు ఆదరణతో కూడిన అభయాన్నిస్తున్నాడు. అందువలన మంచి వారికొరకు దేవుడు సమస్త కార్యములు చేస్తున్నాడు అని అది ఋజువు పర్చుచున్నది (రోమీయులకు 8:28). హేబెలు రక్తము ఇప్పటికిని భూమిలోనుండి మొర్రపెట్టుచున్నది (ఆదికాండము 4:10 చూడుము). తీర్పుదినమున, ఆ మొరలకు న్యాయముతో కూడిన సమాధానము పూర్తిగా ఇవ్వబడుతుంది.

"హేబెలు రక్తముకన్నా శ్రేష్టముగా యేసు రక్తము మొరపెట్టుచున్నది" (హెబ్రీయులకు 12:24), "పాపక్షమాపణ ఇప్పుడు సుసాధ్యము" అని ఆయన యొక్క రక్తము మొరపెట్టుచున్నది. క్రొత్త నిబంధన దినములలో న్యాయముకొరకు మొరపెట్టిన ప్రాణత్యాగము చేసి అమరులైన పరిశుద్ధులతో హేబెలు జత కలుస్తూ ఉన్నాడు, ప్రాణత్యాగము చేసిన విశ్వాసుల యొక్క పట్టిక సంపూర్ణము చేయబడినపుడు, ఇది తప్పక సంభవిస్తుందని మనము నేర్చుకోగలము (ప్రకటన 6:9-11).

**వచనము 5. హనోకు**ను గురించిన క్లుప్తమైన సమాచారము ఆదికాండము 5:21-24లో ఉంది; 24 వచనము మన పాఠ్యాంశములో ఉల్లేఖించబడినది: **దేవుడతని కొనిపోయెను గనుక అతడు కనబడలేదు.** హనోకు ఒక ప్రవక్త అని యూదా 14వ వచనము చెప్తుతుంది. అతడు నోవహు వలెనే (2 పేతురు 2:5) నీతిని గూర్చి ప్రకటించిన ఒక బోధకుడై ఉండి యుంటాడు. అతని కుమారుడైన మెతూషెలు పుట్టిన తర్వాత అతడు దేవునితో నడిచాడు అని ఆదికాండము బయలుపరుస్తుంది. అనేకులు తమకు పిల్లలు కలిగిన తర్వాత దేవునితో నడవడానికి ఎన్నిక చేసుకుంటారు; ఆ ప్రశస్తమైన బహుమానం దేవుని పట్ల తన

భాధ్యత మరియు తన యొక్క పూర్తి ఆకాంక్ష గ్రహించి ప్రారంభించేలా చేస్తుంది. పిల్లలు నడవవలసిన త్రోవలో తన బిడ్డను నడిపించడానికి మరియు పోషించి సంరక్షించడానికి తన సొంత సామర్థ్యమునకు మించిన సహాయము అవసరమైయుందని చూడడం ప్రారంభిస్తాడు (సామెతలు 22:6).

దేవునితో నీతిమంతుడుగా నడుచుట వలన హనోకు **మరణమును** రుచి చూడకుండా, భూమిమీదనుండి పరలోకమునకు బదిలీ చేయబడ్డాడు. (ఇటువంటిది తన జీవితములోను ఏలీయ జీవితములోను మాత్రమే సంభవించినది; 2 రాజులు 2:1, 11.) అతడు **కొనిపోబడ్డాడు** (*metatithēmi*) గనుక అది ఒక వాస్తవమైన "పరమానందం"తో కూడినది. ("కొనిపోయెను" అనునది "rapture" అనే లాటిన్ పదము నుండి వచ్చిన భావామైయుంది.) హెబ్రీ రచయిత సెప్టుజెంటు నుండి తీసుకొని తరచుగా ఉల్లేఖించిన ఈ పదము, "రవాణా చేయబడుట"గా ఆదికాండము 5:24లో సూచిస్తున్నది. హనోకు సామాన్యముగా "పక్షాలను మారాడు," అనగా భౌతిక రూపము నుండి ఆత్మరూపముగా తరలించబడినది, ఒక పక్షము నుండి. మరొక పక్షమునకు, లేక ఐహిక సంబంధము నుండి పరలోక సంబంధమునకు మార్చబడినాడు.

యాకోబు దేహము షెకమునకు తరలించడంలో అపొస్తలుల కార్యములు 7:16లో "తీసుకొనిపోబడెను" అను అదే పదాన్ని ప్రయోగించడం జరిగినది. గలతీయుల యొక్క సిద్ధాంతపరమైన నమ్మకాలలో, పౌలు గలతీయులకు 1:6లో ఆకస్మిక మార్పునకు అదే పదప్రయోగాన్నివాడాడు. (వారు ఆకస్మికముగా పట్టబడినవారై యున్నట్లుగా, లేక పొరబాటున తీసుకొని పోబడ్డారు.) హెబ్రీయులకు 7:12లో అదే విధముగా ఆ పదము ధర్మశాస్త్రము మార్చబడినది అనుటలో కూడా వాడబడినది.

ఏలీయా వెడలిపోవుటను చూడడానికి ఎలీషా అనుమతించబడినట్టే (2 రాజులు 2:1-14) ఒక స్నేహితుడుగాని సహోదరుడుగాని హనోకు వెళ్ళుతున్నప్పుడు చూచియున్నట్లయితే ఆశ్చర్యమగును. ఏలీయా యొక్క శరీరమును (2 రాజులు 2:17) తరువాత కొందరు వెతికిన విధంగానే హనోకు శరీరమును వెతికారా? "అది కనుగొనబడలేదు" అని సూచించియుండవచ్చు. హనోకు జీవితము యొక్క మరొక వైపునకు తీసుకొనిపోబడ్డాడు, (*metatithēmi* అను పదము కూడ తెలియజేస్తుంది) మరియు దాని కనుగొనుటయు అసాధ్యమైన విషయము. TEV వెర్షన్ ఇచ్చే వివరణ ఏమిటంటే, ఎవరో ఆయన దేహముకొరకు వెదకి చూచారు కాని, "ఎవరూ కనుగొలేకపోయారు" అని అంటుంది. అతడు ఎక్కడికి వెళ్ళిపోయాడో పరిశోధించలేకపోయారు, కాని అతడు అదృశ్యము కాకమునుపు అను నిత్యము ఎవరితో నడుస్తున్నాడో, తెలిసియున్నట్లయితే అతను చేరిన గమ్యమును గురించిన విషయాన్ని తెలిసికొని యుండగలిగి యుండేవారు. దేవుడు తనతోను తాను దేవునితోను మాట్లాడియున్న విషయాన్ని ఎవరో ఒకరితో తప్పనిసరిగా చెప్పియుంటాడు.

అతని యొక్క "విశ్వాసము అతనిని కొనిపోయేలా చేసిందని" 5వ వచనము చెప్పడములేదు. బదులుగా, భూమిమీద ఉన్నవారందరి కంటె దేవుని ప్రేమతో కూడిన కృప మరణపు లోయలగుండా వెళ్ళకుండా పరలోకమునకు కొనిపోబడే ఆధిక్యత ఇతనికి అనుగ్రహింపబడెనని చెప్పుతుంది.

హనోకు దేవునితో కూడ ఉండుటకు మార్పుచెందక మునుపు అతని యొక్క ఆత్మీయ నడిపింపునకు సంబంధించి ఒక అభినందన పూర్వకమైన ప్రత్యక్షత పొందుకున్నాడు. అతని నీతియుక్తమైన విశ్వాస[30] జీవితమునకు ఇది మనకు ఋజువుగా ఉన్నది. అతని కుమారుడైన మెతూషెలకు ఇది బయలుపర్చబడియున్నదా, తద్వారా దేవుని గురించిన జ్ఞానము అతని పూర్తి జీవితము ఒక యథార్థమైన విధానములో నడపబడడానికి దోహదము చేసియున్నదా? అలాంటి జ్ఞానమును అనుసరించి అతడు నడిచియున్నట్లయితే, ఆ కారణమునుబట్టి, లేఖనాలలో దాఖలు చేయబడిన ఏ ఒక్కరి కన్నా సుదీర్ఘమైన జీవితాన్ని జీవించడానికి దేవుడు అతనిని అనుమతించియుండవచ్చును (969 సంవత్సరాలు, ఆదికాండము 5:27). హనోకు తన కుమారునికి ఏదైతే వివరించియున్నాడో, అది అతడు ఎక్కడ ఉండటానికి ఆశపడుతున్నాడు మరియు ఎక్కడికి వెళ్ళి ఉంటాడు అనే దానిని గురించినదై వుంటుంది. క్రీస్తు రెండవరాకడలో, జీవించియుండే నీతిమంతులు అదే మాదిరిలో తీసుకొనిపోబడతారు (1 కొరింథీయులకు 15:51, 52; 1 థెస్సలొనీకయులకు 4:13-18).

అతడు కొనిపోబడకముందు హనోకు దేవునితో సహవాసము కలిగియున్నాడని లేఖనములు తెలియజేస్తున్నాయి. ఒకడు విశ్వాసము ద్వారా ఈ విధమైన సహవాసము కలిగి ఉండినట్లయితే, వెలుగులో నడుచుటవలన, క్రీస్తు మహిమలో ప్రవేశించగలడు. లేకపోయినట్లయితే క్రీస్తు మహిమలో ఆయనను కలుసుకోవడానికి అతడు మార్పుచెందలేడు (1 యోహాను 1:6, 7; 3:2-6).

మరణమునుండి హనోకు యొక్క అద్భుతమైన విడుదల అతని విశ్వాస కారణమునుబట్టి సంభవించినది. అటువంటి విశ్వాసపు ఆవశ్యకతను గురించి హెబ్రీయులకు 11:6 విశదపర్చుచున్నది. అతని యొక్క విశ్వాసము మరియు విధేయతలు **దేవునికి ఇష్టమాయెను.**

**వచనము 6.** తదుపరి, ఎందుచేత హనోకు యొక్క విశ్వాసము దేవునితో సహవాసము చేయడానికి మరియు పరలోకమునకు కొనిపోబడే స్థితికి అతనిని తీసుకువెళ్ళినది గ్రంథకర్త వివరిస్తూ ఉన్నాడు: **విశ్వాసము లేకుండా** [దేవునికి] **ఇష్టుడైయుండుట అసాధ్యము**. దేవునియందు విశ్వాసం లేకుండా ఏ ఒక్కరు దేవునిని ఎప్పుడు సంతోషింపజేయలేదు. హనోకు దేవునిని అపరిమితముగా సంతోషింపజేసాడు, ఋజువు ఏమిటంటే అతని విశ్వాసము కేవలము మానసిక సమ్మతికన్నా అతీతముగా ముందుకు వెళ్ళి ఒక సంపూర్ణమైన మరియు నమ్మదగిన విధేయతతోకూడినది. అది హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలో కనిపిస్తున్న "విశ్వాసము"లో ఇమిడియున్న అతి ప్రాముఖ్యమైన భావమైయున్నది. విశ్వాసము లేకుండా దేవునిని సంతోషింపజేయుట, "అసాధ్యము" - అనేది, అది కష్టసాధ్యమైనది కాదనే అర్థమిచ్చుచున్నది, కాని దానికి మినహాయింపులు ఏమిలేవు. ఇది ఏదో ఒక రకమైన "దేవుళ్ళ" యందు ఒక "ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి" లేక ఒక "గొప్ప ఆత్మ" యందున్న నమ్మికవంటిది కాదు. అది ఒక నిజదేవుని యందున్న విశ్వాసమైయున్నది! ఏ దేవుడు ప్రవక్తల ద్వారా పలికియున్న మరియు ప్రస్తుతము క్రీస్తు ద్వారా మాట్లాడియున్నాడో, ఆ దేవుని యందలి విశ్వాసమైయున్నది (1:1, 2).

దేవుని సంతోషింపజేయడానికి ఒకడు రెండు సత్యాలను **నమ్మవలసియున్నది:** (1) **ఆయన ఉన్నాడనియు** మరియు (2) **తన్ను వెదుకు వారికి ఫలమిచ్చువాడైయున్నాడని.**

ఈ రెండవ భావన దేవుని యొక్క అత్యవశ్యకమైన మంచితనము నందున్న ఒక నమ్మికకు తప్పనిసరిగా కలపబడుచున్నది, అది అనేకుల వలన సంశయింపబడి తరచుగా సందేహ వాదమునకు కారణముగా యివ్వబడినది. అంత్య బహుమానమునందు మనము విశ్వాసముంచియున్నట్లయితే, మనము దేవునిని మాత్రమే (NIV) "చిత్తశుద్ధితో వెదకాలి." "వెదకు" అనుమాట (*ekzēteō*) "బాహాటముగా వెదుకు, దానికొరకు పరిశోధించు" అను అర్థమిచ్చుచున్నది.[31] వాహనములను, ఇండ్లను, మరియు ఇతర ఆస్తిపాస్తులను సంపాదిచుకొనుటచేత ఆ బహుమానమును పొందలేము. దేవునిని కనుగొనందులకైన బహుమానం నిత్యత్వములో పరిపూర్ణముగా పూర్తిచేయబడుతుంది. అప్పటి వరకు, ఆయన అనుగ్రహముతో సిద్ధపరచిన బహుమానము గురించిన అభయమును పొందియున్నాము (రోమీయులకు 8:28). ఆయనను శ్రద్ధతో వెతుకు వారికి ఈ వాగ్దానము చేయబడినది, అలాంటివారే ఆయనను కనుగొందురు.

హెబ్రీ పత్రికలోని "విశ్వాసము" ఒక విధమైన ట్రస్టుతో కూడినదై ఒక వ్యక్తి ఆత్రుతతో కూడిన కొరికతో దేవునిని వెదకడానికి కారణమవుతున్నది. "దేవుని యొద్దకు వచ్చువాడు" ఎవడైనను ఆయన చిత్తమునసుసరించి జీవిస్తూవుంటాడు మరియుప్రవర్తించడు, ఎందుకనగా శరీరానుసారమైనవాడు "దేవుని సంతోషపెట్టలేడు" (రోమీయులకు 8:8). "నేను యెహోవా యొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను, నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను" (కీర్తనలు 34:4) అని దావీదు చెప్పిన దానిని ఈ విధమైన విశ్వాసము సాధిస్తూ ఉన్నది.

విశ్వాసము నుండి తొలగిపోయిన వారిని గురించి కొందరు ఈ విధముగా చెబుతూ ఉంటారు, "వారు దేవుని నమ్మారుగాని విశ్వాసముంచి యుండలేదు." 6వ వచనములో అటువంటి ఆలోచన తిరస్కరింపబడినది. "*Pistis*" అనుమాట గ్రీకు మాటకు సమాంతరముగా ఇంగ్లీషు భాషలో "విశ్వాసము" మరియు "నమ్మిక" అను రెండు అర్థములనిచ్చు పదమైయున్నది. ఇంగ్లీషులో రెండు పదములు ఉండగా, గ్రీకులో ఒకేఒక్క మాట ఉన్నది. ఈ వచనము "విశ్వాసము లేకుండా" దేవుని సంతోషపరచలేము, "ఒక వ్యక్తి తప్పనిసరిగా నమ్మవలసిదే" అని స్పష్టము చేస్తున్నది. ఇంగ్లీషు అనువాదము వైవిధ్యముకొరకు ఈ రెండు వేర్వేరు పదములను ఉపయోగించుచున్నది. నమ్మకముంచువాడు విశ్వాసము కలిగి ఉంటాడు. క్రొత్త నిబంధనలో "నమ్మకమైనవారు" అని చదువుట వలన వారిని "విశ్వాసం"[32] కలిగియున్న వారితో గుర్తించగలము. "అదృశ్యుడైన ఆయనను" చూడడానికి మోషే యొక్క విశ్వాసము సాధ్యపరిచినది (వచనము 27).

ఒక వ్యక్తి ఎందుచేత దేవునియందు విశ్వాసముంచాలి? అనేక కారణములలో కొన్ని: (1) ఆయన సమస్తమునకు సృష్టికర్త (ఆదికాండము 1:1; యోహాను 1:3), మరియు (2) ఆయన సమస్తము సృజించాడు అంతేగాకుండా ఆయన చిత్తానికి అనుగుణముగా సమస్త కార్యములను జరిగించుచున్నాడు (ఎఫెస్సీయులకు 1:11). ఆయన చిత్తముతో పొందిక కలిగియున్న ఏదైనను అది ఒప్పు, ఏదైతే ఆయన చిత్తమును భంగపరుస్తుందో అది తప్పిదమైయున్నది. దేవుని చిత్తమునకు అసంబద్ధముగా ఎవడైతే ప్రవర్తిస్తున్నాడో వాడు విశ్వమంతటిలో సర్వమునకు ఆధారభూతుడగు సర్వోన్నతునికి వ్యతిరేకముగా తిరుగుబాటు దారుడుగుచున్నాడు. దేవునియందు నమ్మకముంచకుండా,

ఆయన మానవునికి అనుగ్రహించిన బయల్పాటును విశ్వసించకుండా ఒకడు దేవుని చిత్తమును సఖ్యతతో ఎలాగు జరిగించగలడు? విశ్వాసముతో దేవుని యొద్దకు వచ్చుటకు ఒకడు ఆయన ఆజ్ఞలకు విధేయత చూపించాలి, మారుమనస్సు మరియు బాప్తిస్మము పొందియుండాలనే ఆజ్ఞలకు కూడ విధేయుడు కావాలి (అపొస్తలుల కార్యములు 2:38; 3:19; మార్కు 16:16). హెబ్రీయులలోని నిజ విశ్వాసము ఒకడు తన విధేయత వలన ప్రదర్శించిన విశ్వాసమైయుంది, ఏలయనగా విధేయత లేకుండా ఉన్నట్లయితే అది కేవలము "మృతమైన" విశ్వాసముగా ఉంటుంది (యాకోబు 2:17). ఆ ఆజ్ఞలన్నియు విశ్వాసము లేకుండా పొందిన ఏ బాప్తిస్మమునైనను విలువలేనిదిగా చేస్తాయి; విశ్వాసము లేకుండా ఎవరైతే విధేయత కలిగియుంటామని భావిస్తారో వారు అబద్ధముగా వాదించేవారును, ద్రోహులును మరియు జ్ఞానములేని శిష్యులునైయున్నారు.

ఏ "మంచి తండ్రి" యైన ఒక పిల్లవాని కొరకు నమ్మకాన్ని కలిగియుండలేడు, ఏ వ్యక్తియైన ఇతరులను గురించి నమ్మకాన్ని కలిగియుండలేడు. ప్రాథమిక స్థాయిలో ఒక వ్యక్తి విధేయతను చూపినప్పుడు ఎంత బలియమైన విశ్వాసమును కలిగియుండాలో దేవుడే చెప్పాలి, అయితే అది ఒక వ్యక్తి "హృదయ పూర్వకంగా" "ఉపదేశ క్రమము"నకు విధేయుడగుటకు చాలినంత స్థిరమైనదిగా ఉండాలి. ఎవరైతే పరిశుద్ధ గ్రంథ బోధను అనుసరించడానికి చాలినంత విశ్వాసమును కలిగియుంటారో అతడు నిజమైన విశ్వాసిగా ఉంటాడు (రోమీయులకు 6:17).

**వచనము 7.** దేవునియందు విశ్వాసముగల వాడెవడైనా సరే ఆయన ఏదైతే వాగ్దానము చేసినప్పుడు, అది సంభవించడానికి ఏ కొంచెమైనా, లేక ఏ విధమైన ఆధారము గాని లేనప్పుడు, ఆయన దానిని జరిగిస్తాడని నమ్మిక ఉంచువాడని **నోవహు** (యొక్క) **విశ్వాసము** గురించిన వృత్తాంతము మనకు తెలియజేస్తుంది (ఆదికాండము 6-9; యెహెజ్కేలు 14:12-14). నోవహు విశ్వాసము "అదృశ్యమైన" వాటిని గురించిన ఒక దృఢమైన వాస్తవమైన నిశ్చయమైయున్నది (వచనము 1). అది మొదటిగా ఆయన హెచ్చరింపబడినప్పటినుండి నూట ఇరువది సంవత్సరములు గతించి జలప్రళయము సంభవించునప్పటి వరకు అలాగే ఉన్నది (ఆదికాండము 6:3). తన **ఇంటి వారి రక్షణ కొరకు ఒక ఓడ,** అటువంటి ఒక గొప్ప ఓడను నిర్మిస్తున్నప్పుడు (అతడు ఎలా ఉన్నడో మనము ఊహించుచున్నట్లుగా) ఒక గొప్ప జలరాశి సంభవానికి సుదూరములో ఉండిన, ఆలోచన లేని ఒకనికి, ఒక మానవ దృక్పథముతో చూస్తే, అది తెలివి తక్కువగా కనిపిస్తుంది. అతడు ప్రజలందరి అపహాస్యానికి సాధనమైనాడు, మరియు అదే విధముగా అతని పని "నోవహు యొక్క వెర్రి సాహసము" జాబితాగా ఇవ్వబడినది, ఏది ఏమైనప్పటికి దేవుడతనికి అనుగ్రహించిన బయల్పాటునందు తనయొక్క విశ్వాసమును అతడు కాపాడుకున్నాడు మరియు, ఓడ నిర్మాణము పూర్తియగు పర్యంతము అతడు దానిని కొనసాగిస్తూనే ఉన్నాడు.

ఆ జలప్రళయము మనకొరకైన ఒక గుణపాఠముగా ఉన్నది. హెచ్చరికలున్నప్పటికి, అది ఒక ఆశ్చర్యమైన, మరియు ఊహించని సంఘటన, తీర్పు కొరకైన క్రీస్తు యొక్క రెండవ రాకడ అదే మాదిరిగా సంభవించబోవుచున్నది (మత్తయి 24:37-39; లూకా 17:26, 27). జలప్రళయము గురించిన భౌతికమైన ఆధారము లేనప్పటికి, మరియు అది ఏ స్థాయిలో సంభవిస్తుందో, ఆ జలప్రళయము ఎలా ఉంటుదో తెలియనప్పటికిని, నోవహు **అది**

**వరకు చూడని సంగతులను** గురించి హెచ్చరింపబడ్డాడు. నోవహు "భయభక్తులు కలిగి" లేక "దైవ సంబంధమైన" భయము వలన దేవునికి విధేయుడైనాడు. దైవికమైన ఉగ్రతను గురించిన భయము నిశ్చయముగా కనికరమును గురించిన ఒక అంశమైయున్నది.[33] దేవునియందు మరియు ఆయన మాట యెడల నోవహు ఒక వినయ విధేయతలతో కూడిన గౌరవ భావమును కలిగియున్నాడు. **భయభక్తులు** లేక "భయము" (KJV) అను మాట *eulabeomai* ఉన్నది. వాస్తవమైన భయము అను అర్థమిచ్చుచున్నది, అది రాబోవుచున్న జలప్రళయమును గురించిన వార్తకు ఒక సహజమైన ప్రతిస్పందనగా ఉండవచ్చు. ఒక వేళ దిగులు అను అర్థము అందులో ఇమిడియున్నదో లేదో కాని, అది నోవహు హృదయము దేవునియందు వినయ విధేయత కలిగిన భయభక్తులు కలిగియునట్టు ఋజువు చేయుచున్నది.

తన నీతిమంతత్వము ద్వారా నోవహు **లోకము మీద నేరస్థాపన** చేసినట్లుగా, యోనా యొక్క అభ్యర్థనల మేరకు స్పందించిన నీనెవె ప్రజలు అప్పుడు అదే విధముగా విధేయులైయ్యారు. వారి యొక్క విధేయత, వారికివ్వబడిన సమయములో, ఎవరైతే యేసు మాటను వినియున్నారో, వారు అవిశ్వాసుల మీద నేరస్థాపన చేయడానికి సహాయము చేయుచున్నది (మత్తయి 12:41, 42). వాస్తవానికి, ప్రతి నమ్మకస్తుడైన విశ్వాసి, విశ్వాసమునకు ఎవరు విధేయులవలేదో వారిమీద నేరస్థాపన చేస్తున్నాడు, అవిశ్వాసులు కూడా అదే విధముగా విశ్వాసముంచి మరియు విధేయులైతే, వారును అదే విధమైన కోరికతో "ఇరుకైన ద్వారము" ద్వారా ప్రవేశించినట్లయితే, నేరస్థాపన చేయగలరని ఋజువు చేయుచున్నది. ఆ మార్గములో ప్రవేశించడానికి మనము తప్పని సరిగా "ప్రతి విధమైన కృషిచేయాలి" (NIV) (లూకా 13:23, 24 చూడుము).

ఈ వాక్య భాగములోని **దేవునిచేత హెచ్చరింపబడి** అను మరి యొక్క పదజాలమునకు "క్రెమాటిజో" (*chrēmatizō*) అను మాట వినియోగింపబడింది, అనగా "పరలోక సంబంధముగా పిలువబడుట" అని సుస్పష్టముగా అర్థమిచ్చుచున్నది (అపొస్తలుల కార్యములు 11:26 చూడుము) లేక "దైవికమైన హెచ్చరిక" (చూడు హెబ్రీయులకు 8:6) అని భావమిచ్చుచున్నది. నోవహు యొక్క నీతికి ఈ హెచ్చరిక ఒక "సాక్ష్యము" లేక ప్రమాణమైయున్నది. ఇక్కడ చిన్న సంశయము మరియు బహుశా ఎక్కడనైన ఉండి వుంటుంది, *chrēmatizō* పదము దేవుడు వివరించుచున్న విషయము గురించిన ఒక నీతి పాఠమును తెలియజేస్తున్నది. అందరు సాధారణముగా "క్రైస్తవులు" అని "పిలువబడాలి." అప్పటినుండి ఇది ఒక "దైవ సంబంధముగా ఇవ్వబడిన" గౌరవప్రథమైన బిరుదును చూడడానికి సమాంతరముగా ఉన్నది. నోవహు "భయభక్తులతో" లేక "దేవునియందు భయము" తోను పూర్తిగా మరియు పరిపూర్ణముగా లోబడుట యందు ఆయనకు అనుకూలముగా స్పదించాడు. ఆదికాండము 6:22 ఇలా తెలియజేస్తున్నది, "నోవహు అట్లు చేసెను, దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను." అతని విధేయత తన యొక్క విశ్వాసమునకు ఒక ప్రదర్శనగా ఉన్నది, హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో విశ్వాసము అనునది విధేయతతో కూడియున్నదని మరియొక్క మారు చూపించుచున్నది.

తన యొక్క విధేయత వలన అతడు "లోకము మీద నేరస్థాపన చేసియున్నాడు," అను ఈ మాట నమ్మదగిన దేవునియందు విశ్వాసము వలన జీవించుట సాధ్యమైయున్నదని

వివరించుచున్నది. అతడు అది చేయగలిగియున్నట్లయితే, అతడు ఎవరికైతే బోధించెనో వారు కూడా చేయగలిగియుంటారు (2 పేతురు 2:5). నోవహు లోకము మీద నేరస్థాపన చేసాడు అనేది వారి మార్గము పాప సంబంధమైనది మరియు చెడ్డది, అయితే అలా ఉండకూడదు, అనే విషయాన్ని దృష్టిస్తున్నది. దేవుని చేత హెచ్చరింపబడినవాడై, మరియు నీతిమంతుడుగా జీవిస్తూ, తన సమాజములోని వారిని అనగా శత్రువునుగాని, స్నేహితునిగాని హెచ్చరిస్తుండాలి. అతడు వారికి ఏమి సమాచారము అందించాడో దానికి విధేయులవ్వడానికి ఎవరు తిరస్కరించారో వారికి అతని యొక్క బోధ ఒక నేరస్థాపన అవుతుంది: “ఒక గొప్ప జలప్రళయము వలన లోకమును నాశనము చేస్తాను అని దేవుడు నాతో చెప్పియున్నాడు. నేను చేస్తున్నట్లుగా మీరు కూడా సిద్ధపడియుండాలి” అని అతడు ఒక వర్తమానాన్ని వారికి తప్పనిసరిగా ఇచ్చియుంటాడు.

“ఎన్నిక చేయబడినవారి” మధ్యలో విశ్వాసులైన వారు ప్రత్యేకంగా గాని మరియు వ్యక్తిగతముగా గాని దేవునిచే ఎంపికచేయబడిన వారు కారు. మనము విశ్వాసించి మరియు సత్యమునకు విధేయులమైనప్పుడు విశ్వాసుల సమూహపు సంఖ్యలోనికి మనంతటి మనమే చేర్చబడ్డాము. 2 థెస్సలొనీకయులకు 2:13, 14లో ఒక మంచి వివరణ ఇవ్వబడినది. 13వ, వచనములో వాగ్దానము చేయబడిన ఆశీర్వాదములు పొందుటకు “మా సువార్త వలన మీరు ఏలాగు రక్షింబడి మనము పిలువబడియున్నామో” 14వ వచనము తెలియజేయుచున్నది. నీతిమంతుల సమూహములో భాగముగావున్న మనము, నీతిమంతుల సమూహనకు చెందినవారముగా, సువార్తకు విధేయులమైన మనం ఏర్పరచబడిన వారమై మరియు తద్వారా నిత్యజీవమునకు నిర్ణయిచబడిన సమూహములోనికి ప్రవేశించుదుము. నోవహు యొక్క విశ్వాసము అతనిని విధేయుడవడానికి ఏ విధముగా నడిపించియున్నాదో, అదే విధముగా మన విశ్వాసము కూడా క్రియలతో కూడినదైన యెడల మనలను కూడా రక్షించుచున్నది. దేవుడు అబ్రాహామునకు చేసిన విధముగానే, నోవహు విశ్వాసమును బట్టి నీతిమంతుడని తీర్పు తీర్చియున్నాడు (ఆదికాండము 15:6).

హేబెలు, హనోకు, మరియు నోవహులు దేవునితో నడిచిన నీతిమంతులైయున్నారు. విశ్వాసము చేత వారు దేవుని చిత్తానికి అనుగుణముగా జీవించి ఆరాధించియున్నారు. వారిలో ప్రతి ఒక్కరు **విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసు**లయ్యారు. ఆ పితరులు వారి యొక్క విశ్వాసమును బట్టి రక్షింపబడియున్నారు, అది వారికి నీతిని అనుగ్రహించినది. దేవుని కృప ద్వారా వారు కృప పొందారు.

## విశ్వాసులకు తండ్రి (మరియు తల్లి) (11:8-12)

**8అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్లెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలువెళ్లెను. 9విశ్వాసమునుబట్టి అతడును, అతనితో ఆ వాగ్దానమునకు సమానవారసులైన ఇస్సాకు యాకోబు అనువారును, గుడారములలో నివసించుచు, అన్యుల దేశములో ఉన్నట్టుగా వాగ్దత్తదేశములో పరవాసులైరి. 10ఏలయనగా దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో, పునాదులుగల ఆ పట్టణముకొరకు అబ్రాహాము**

**ఎదురుచూచుచుండెను. [11]విశ్వాసమునుబట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను గనుక తాను వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తిపొందెను. [12]అందుచేత మృతతుల్యుడైన ఆ యొకనినుండి, సంఖ్యకు ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి లెక్కింప శక్యముకాని యిసుకవలెను సంతానము కలిగెను.**

విశ్వాసము కార్యమును జరిగించుచున్నది. 11:4-7 వచనములలో ఇవ్వబడిన దృష్టాంతములలో విశ్వాసము దేవుని ఆరాధించడములో తెలియపర్చబడినది, దేవునితో నడుచుటలోను మరియు రానైయున్న ఒక గొప్ప జలప్రళయమును గురించిన దృశ్యమును గాంచి ఒక ఓడను సిద్ధపరచు పనిని జరిగించుటలోను ప్రత్యేక్షపర్చబడినది. ప్రస్తుతము, అబ్రాహాము మరియు శారాల జీవితాలకు సంబంధించిన విషయములో, విశ్వాసము దేవునియందు వారికున్న దృఢ నమ్మకమేనని మనము చూడగలము. అసాధారణమైన పరిస్థితులలో కూడా ఆయన యొక్క వాగ్దానముల నెరవేర్పును గురించి విశ్వాసము దేవునివైపు ఏకాగ్రతతో దృష్టిస్తుంది.

**వచనము 8.** పాత నిబంధనలో, **విశ్వాసమును** కలిగియుండుటలో ప్రత్యేకముగా ఉదహరింపబడి చెప్పబడిన మొదటి వ్యక్తిగా **అబ్రాహాము** ఉన్నాడు (ఆదికాండము 15:6; అతని వృత్తాంతము ఆదికాండము 12:1-25:11లో చెప్పబడియున్నది). అతని విశ్వాసం నీతిని అనుగ్రహించినది, అనగా అతడు నీతిమంతుడుగా లెక్కించబడ్డాడు.

అబ్రాహాము యొక్క విశ్వాసము బహు ప్రాముఖ్యముగా ఉన్నది, ఎందుచేతనంటే క్రొత్త నిబంధన విశ్వాస సంబంధమైన అంశమును గురించిన చర్చలో అబ్రాహాము యొక్క విశ్వాసము పదేపదే ఉదహరించబడినది (రోమీయులకు 4:9-25; గలతీయులకు 3:7-14; యాకోబు 2:21-23). అతడు పాపము లేని పరిపూర్ణుడు కాడు గాని, అతడు విశ్వాసముతో జీవించాడు. యూదా మతమును విడిచి వెళ్ళిన హెబ్రీ పత్రిక చదువరుల వలె మరియు తదనంతరము యూదా మతమునకు సంబంధించిన "గుంపు"ను విడిచిపెట్టవలెనని గద్దించబడియున్న వారివలె అబ్రాహాము కూడ "విడిచి వెళ్ళు" అని **పిలువబడ్డాడు** (13:13). వర్తమానకాలానికి సంబంధించిన క్రియా నామవాచక రూపము యొక్క క్రియా పదము **బయలువెళ్లెను** (*exerchomai*) అని అనువదించబడినది. అది అతడు పిలువబడినప్పుడు (దేవునిచేత) వెనువెంటనే అతడు **వెళ్ళాడు** అని చూచిస్తూ ఉన్నది. B. F. Westcott విచారణ చేసి వ్రాసినదేమిటంటే, "అది అతని చెవులలో ఇంకనూ మారు మ్రోగుతూవుండగనే ... అతడు దేవుని పిలుపునకు విధేయుడైనాడు."[34] "విధేయుడైనవాడు" అనే పదము ఈ వచనములలో ప్రధానమైన క్రియావాచకముగా ఉన్నది. మిగిలిన క్రియ అంతాకూడా ప్రధాన క్రియకు అనుబంధముగా ఉన్నది, అతని విధేయత ప్రాథమికమైన విషయముగా ఉన్నది.

ఆ పితరుడు **ఎక్కడికి వెళ్ళుచున్నాడో తెలియకయే** ప్రయాణము కొనసాగించాడు, ఆ పరిస్థితులు అతనికి నిరాశ జనకముగా లేక భయము కలిగించేవిగా ఉండవచ్చును. హారానులోనుండి దేవుడతనిని పిలిచినప్పుడు, రాబోవు స్వాస్థమును గూర్చి స్పష్టమైన వివరణ అతనికి యివ్వబడలేదు. అతని విశ్వాసము, అతని యొక్క జీవితాన్ని **శాసించేదిగా** ఉన్నది. నోవహుకు ఇవ్వబడిన తరహాలో నిర్దిష్టమైన సూచనలు ఇవ్వబడకపోయినప్పటికి అతడు

విధేయత కలిగి ఉన్నాడు. బహుశా ఆ కారణమునుబట్టి కాబోలు అబ్రాహాము, నోవహును అధిగమించి "విశ్వాసులకు తండ్రి" అను పేరుతో ప్రసిద్ధి చెందాడు.

**వచనములు 9, 10.** అబ్రాహాము ఒక యాత్రికుడుగా, మతసంబంధమైన దేశదిమ్మరిగా స్థిర నివాసము లేనివాడుగా జీవించాడు. అతడు **తన జీవిత దినములన్నియు వాగ్దాత్త దేశములో**[35] ఒక పరవాసిగా ఉన్నాడు (అపొస్తలుల కార్యములు 7:2–5). "పరదేశి" అను మాట (*paroikeō*) నుండి వచ్చినదై, "కలిసి నివసించుట" అను అర్థమిచ్చు పదము "పరదేశ నివాసి"[36] అను భావమును తెలియజేయుచున్నది. అటువంటి ప్రజలు పరిహసింపబడుట లేక స్థానిక పాలకుల ఆజ్ఞానుసారము వెళ్ళ గొట్టబడుటకు తరచుగా గురియవుతూ ఉండేవారు. ప్రపంచములో అత్యంత సుందరమైన ప్రదేశముగా కొనియాడబడిన రోము పట్టణమునకు మెరుగైన జీవితమునాశించి వస్తున్న చాల మంది ప్రజలు మొదటి శతాబ్దములో పరదేశులుగా మారిపోయారు. అబ్రాహామునకు మరియు హెబ్రీ రచయితకు ఒక శ్రేష్ఠమైన దేశము తెలుసును.

అపొస్తలుల కార్యములు 7:2, దానికి వివరణనిస్తున్నప్పటికి, అబ్రాహామునకు ఇవ్వబడిన మొదటి పిలుపును గూర్చి ఆదికాండములో నమోదు చేయబడలేదు. ఆదికాండము 12:1–3లో[37] మనము కనుగొనుచున్నది రెండవ పిలుపునకు సంబంధించినదైయున్నది. అతని పిలుపు **ఇస్సాకు మరియు యాకోబులు** పొందిన వాగ్దానముతో కూడినదైయున్నది (వచనము 9).

ఆ వాగ్దానము ఒక భూభాగమునకు సంబంధించినది మాత్రమే కాదు గాని, వాగ్దాన సంబంధమైన సంతానము, క్రీస్తును గురించినదై, మనయందరి ఆశీర్వాదముల కొరకు దేవుడు ప్రస్తాపించిన వాగ్దానమైయున్నది (గలతీయులకు 3:16). వాగ్దాన సంబంధమైన (వచనము 10) స్వాస్థ్యమైన ఒక పరలోక సంబంధమైన పట్టణము కొరకు అతడు **ఎదురుచూస్తువున్నాడు** (*ekdechomai*), గనుక అబ్రాహాము గుడారములలో (లేక "డేరాలు"; వచనము 9) నివశించడానికి ఇష్టపడియున్నాడు (వచనము 10). ఆ గ్రీకు పదము అతడు కలిగియున్న నిరీక్షణను గురించి తెలియజేస్తున్నది. అతని విశ్వాసము క్లిష్టపరిస్థితులలో ఓర్పుతో కొనసాగింపబడుచూ స్థిరముగా ఉన్నది. "అదృశ్యమైన" వాటియందు నమ్మికయుంచుటలో అతని జీవితము విశ్వాసము యొక్క స్వభావమును వెల్లడి పర్చుచున్నది (వచనము 1). అతని విశ్వాసము అసాధారణమైనది. గృహాన్ని మరియు గృహ సంబంధమైన భద్రతను విడిచిపెట్టి తెలియబడని దానికొరకు నడవడానికి ఒప్పించబడుట ఎంత కష్టము! దేవుడు పితరులకు పరలోక సంబంధమైన సమాచారాన్ని తెలుసుకొనగలిగే కొంత తెలివిని తప్పనిసరిగా ఇచ్చియుంటాడు, అయినప్పటికి దానిని గురించిన లిఖిత సమాచారము మనము కలిగియుండలేదు. "స్థిరమైన పునాదులు" అను ఈ ఆలోచన నిత్యము నిలిచి ఉండే పట్టణమును గురించి తెలియజేస్తున్నది, అది జలప్రళయము చేత కొట్టుకొనిపోవడము గాని లేక మానవులచే పడగొట్టబడదు.

హనోకు కొనిపోబడుటను ఎరిగిన దేవునియందలి విశ్వాస ముంచిన పూర్వికులు వారి కొరకు శ్రేష్ఠమైన జీవితం ఎదురుచూస్తున్నదని తెలుసుకొన్నారు. హనోకు వృత్తాంతమునుబట్టి ప్రేరణపొందియున్నారు. మనవలెనే వారు కూడా, ముందుగా పరలోక ప్రయాణము చేసియున్న వారి నుండి తెలుసికొనియుండవచ్చును. "పూర్వకాలమందు ఏదైతే

వ్రాయబడియున్నదో, అది మనకు బుద్ధికలుగుటకు వ్రాయబడియున్నది" (రోమీయులకు 15:4). వారు నేర్చుకొన్నదంతయు నోటి ద్వారా చేసిన బోధయైయుండవచ్చును. పాత నిబంధనలో చెప్పబడిన అనేక పద్ధతులు, విధానాలుకు సంబంధించిన మూలాలు ఏమైతే ఉన్నవో అవి కొద్దిగానో అసలు తెలియబడనివో, లేక మనకు కొద్దిగా బయలుపర్చబడినవి (బలులర్పించుట, కానుకలిచ్చుట మరియు పితరుల యాజకత్వ విధానము మొదలైనవి).

కొంతమట్టుకు, **దేవుని** (యొక్క) అనుచరులు శాశ్వతమైన గొప్ప పట్టణము యొక్క **శిల్పి మరియు నిర్మాణకుడయున్నాడని** ఆయనను ఎరిగియున్నారు. అటువంటి పట్టణము కొరకు అబ్రాహాము ఎదురుచూచియున్నాడు. అతడు భూసంబంధమైన ఏ పట్టణమునకు చెందినవాడు కాడు. అబ్రాహాము హెబ్రోనులోని మక్పెలా భూమి కొనగొలు చేయునంత వరకు, అతడు సొంతమైన భూమిని కలిగియుండలేదు, దానికి నిదర్శనముగా శవమును పాతిపెట్టిన స్థలము సొంత ఆస్తిగా ఎక్కడా పరిగణించబడలేదు (ఆదికాండము 23:6). "పాదము మోపునంత స్థలము" కూడా అతనికి స్వాస్థ్యముగా లేదని స్తెఫను తెలియజేసాడు (అపొస్తలుల కార్యములు 7:5).

అబ్రాహాము విశ్వాసము వలెనే మన యొక్క విశ్వాసము కూడా ఎవరైతే రూపకల్పన చేసి విశ్వాసులైన వారి (వచనము 10) కొరకు పరలోకమును నిర్మించియున్నాడో ఆ దేవునియందే. ఆ పరలోకపు "శిల్పి" (*technitēs*) లేక "నిర్మాణకుడు" ప్రపంచము యొక్క వాస్తవ "సాంకేత నిపుణుడు" అయి ఉన్నాడు; మన దేవుడు నిపుణులందరి పైగా నైపుణ్యము గల వాడైయున్నాడు. లోకము పునాది వేయబడినది మొదలుకొని, ఆయన దృష్టిలో మన నిత్య నివాసము ఉన్నది. సిద్ధపడిన ప్రజల కొరకు సిద్ధపర్చిన స్థలమునకు యేసు ప్రస్తుతము చివరి అలంకరణలు అద్దుచున్నాడు (యోహాను 14:1-3).

దేవునియందు విశ్వాసము కలిగియుండుట మరియు పరలోక పట్టణమును గురించి తెలుసుకొని యుండుట వలన అబ్రాహాముకు దానివైపుకు ప్రయాణించడానికి ఓర్పు ఇవ్వబడినది (వచనము 10). అతని అంచనాలకు సంబంధము లేకుండా "అతని ఎదురుచూపులు మరియు నిరీక్ష ఉన్నత స్థలములో ఉన్న పరలోక పట్టణములోనికి ప్రవేశించు వరకు సంతృప్తిపర్చబడలేదు."[38] నిత్యము ఉండు పట్టణము అతని యొక్క నిజమైన లక్ష్యము, మనము కూడ ఆ విధముగానే ఉండవలసిన వారమైయున్నాము. పరలోకసంబంధమైన దేశము మీదనున్న అతని యొక్క దృష్టి, అతని జీవితమంతా సహనముతో కొనసాగించబడినది, భూ స్వాస్థ్యములేనివాడైయున్నప్పటికి, వాగ్దాన దేశములో రమారమి వంద సంవత్సరములు జీవించడానికి సామర్థ్యముగల వాడైయున్నాడు.[39]

రచయిత అబ్రాహాము మరియు ఈ అధ్యాయములోని మిగిలిన నిజ విశ్వాసము గలిగి జీవించి చాలకాలము క్రిందట ఉన్నప్పటి వారిని నిజమైన ప్రజలుగా గుర్తించాడు. అబ్రాహాము మరియు మిగిలిన వారందరిని "నిజమైన చారిత్రాత్మక గుణవంతులైన వ్యక్తులుగాను, వారినుండి తర్వాత తరములవారు వారి జీవిత అనుభవాలనుండి నేర్చుకొనడాన్ని ఈ విశ్వా విజయుల జాబితిను మన రచయిత పొందుపరచడం జరిగినదని" F. F. Bruce పరిశీలనాత్మకముగా వివరించాడు.[40] వీరందరి ఆత్మలు ఈనాడు కూడా సజీవులై, "దేవుని కొరకు జీవిస్తున్నారు" (లూకా 20:38; చూడు మత్తయి 22:32; మార్కు 12:27). ఆదికాండములోని పితరులయుగాన్ని దృష్టించిన పురావస్తు శాస్త్రజ్ఞులు

మరియు చరిత్రకారులు ఒక "పురాణము" లేక కల్పించబడిన కథవలె యెంచి క్రీస్తునందున్న విశ్వాసమును మరియు క్రొత్త నిబంధనను పాడుచేయడానికి ప్రయత్నించడము జరుగుతువుంది.

**వచనములు 11, 12.** మొట్టమొదట, ఒక బిడ్డను అనుగ్రహించే విషయములో దూత చేసిన వాగ్దానమును గురించి **శారా** అనుమానించియున్నది, ఒకవేళ ఆ మాట్లాడువాడు దేవదూత అని గ్రహించకపోయి ఉండుటవలనై యుండవచ్చు (ఆదికాండము 18:9–15). పాత నిబంధనలో శారా విశ్వాసమును గూర్చి ప్రస్తావించలేదే శారాకు సంబంధించినంత వరకు అనువాదములో సమస్యవలన ఆమె యొక్క విశ్వాసము గూర్చి సరియైన రీతిలో చెప్పబడలేదు. ఈ వచనములోని సమస్యను పరిష్కరించుటకు దాని భావార్థమును ఈ విధముగా తెలియజేయవచ్చు: "విశ్వాసమువలన అతడు (అబ్రాహాము) శారాతో కూడ, బహుకాలము గడిచినవాడైనప్పటికి ఒక బిడ్డను కనుటకు శక్తిగలవాడైనాడు, అతని విశ్వాసమును బట్టి ఎందుకనగా వాగ్దాన చేసినవాడు అతనిని విశ్వాస గలవాడని ఎంచాడు."[41] శారా తనలో తాను నవ్వుకొన్నది మరియు ఆమె దానిని ఒప్పుకొనలేదు. అబ్రాహాము యొక్క నవ్వు గద్దింపును పొందనప్పటికిని, శారా తన నవ్వునుబట్టి గద్దించబడినది (ఆదికాండము 17:17; 18:12–15). అబ్రాహాము యొక్క నవ్వు చిరునవ్వుతో కూడినదై ఉండి ఉంటుంది. అబ్రాహాము విశ్వాసము వలెనే శారా విశ్వాసము కూడ సంవత్సరములు గతించుకొలది వృద్ధిచెందినది, మరియు అందుచేత ఆమె **గర్భము ధరించడానికి శక్తిని** పొందుకొనియున్నది. కుమారుడైన ఇస్సాకు జన్మించినప్పుడు, దేవుడు తనకు నవ్వు కలుగజేసియున్నాడని తెలియజేసినది (ఆదికాండము 21:6). ఆమె యొక్క వాఙ్మూలమునుబట్టి ఆమెకు ఆయన యందు పూర్ణవిశ్వాసము గలదని తెలియుచున్నది, తన యొక్క బిడ్డకు జన్మనిచ్చుట ద్వారా ఆ విశ్వాసము మరింత బలపర్చబడినది.

అద్భుతమైన నిజము ఏమిటనగా, శారా ఇస్సాకును ప్రసవించినపుడు ఆమె తొంబది సంవత్సరములు వయస్సు గలదైయున్నది (ఆదికాండము 17:17). ఇదే సంఘటను పౌలు రోమీయులకు 4:18–21 వచన భాగములలో చెప్పియున్నాడు. ఒక బిడ్డను కనగలిగిన పితృత్వము లక్షణము విషయములో అబ్రాహాము దేహము **మృతతుల్యమైన** దేహములానే యున్నది (వచనము 12; రోమీయులకు 4:19). మానవ దృక్పథములో ఆలోచించినట్లయితే, "ఒక మృతతుల్యుడైన మానవుని కన్నా అత్యధికముగా అబ్రాహాము ఒక బిడ్డకు తండ్రికాగల అవకాశమును కలిగియుండలేదు."[42] అయినప్పటికీ, ఆకాశ **నక్షత్రముల** కంటే అసంఖ్యాకమైన **జనాంగములకు** అబ్రాహామును తండ్రినిజేయుటకు, నిశ్చయముగా, దేవుడు తన వాగ్దానమును నిలబెట్టుకొనియున్నాడు (ఆదికాండము 22:17).

Hubble దూరదర్శని మరియు ఇతర సాధనముల ద్వారా, బాహ్య ప్రపంచము, ఆకాశ విశాలమును గూర్చి మనం ఎంతో తెలిసికొనియున్నాము, మరియు, అసంఖ్యాక నక్షత్రములను చూడలేని మనము, వాటిని గురించి ఎంతో ఎక్కువగా తెలుసుకొనియున్నాము (వచనము. 12). కోటాను కోట్లు వాటి సమూహములను గురించిన ఉనికికి సంబంధించిన విషయాలు ఋజువుతో సహా మనము కలిగియున్నాము. పూరాతన గ్రీకులు వాటి సంఖ్య మూడు వేల సమూహాలు ఉంటుందని ఆలోచన చేసారు. ఎంత మంది ప్రజలు "అబ్రాహాము సంతానము"గా జన్మించియున్నారు? అధిక సంఖ్యలో

అరబ్బీయులు మరియు ఇశ్రాయేలీయులు ఇంకను పుట్టుకొస్తూనే ఉన్నారు, అందునుబట్టి, దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానము ఇంకను నెరవేర్చుతూనే ఉన్నది. ఆ క్రమములో, క్రైస్తవులందరితో కలుపుకొని, ఆత్మ సంబంధమైన వారసులందరి ఒక అతి గొప్ప సమూహములో ఆ విధముగానే ఆ వాగ్దానము నెరవేర్చబడినది (గలతీయులకు 3:26–29).

## దేవుని యొక్క వాగ్దానము పొందియుండక పోయినప్పటికి, వీరు విశ్వాసనీయులు (11:13–16)

**13వీరందరు ఆ వాగ్దానముల ఫలము అనుభవింపక పోయినను, దూరమునుండి చూచి వందనముచేసి, తాము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసముగలవారై మృతినొందిరి. 14ఈలాగు చెప్పువారు తమ స్వదేశమును వెదకుచున్నామని విశదపరచుచున్నారు కారా? 15వారు ఏ దేశమునుండి వచ్చిరో ఆ దేశమును జ్ఞాపకమందుంచుకొన్నయెడల మరల వెళ్లుటకు వారికి వీలు కలిగియుండును. 16అయితే వారు మరి శ్రేష్ఠమైన దేశమును, అనగా పరలోకసంబంధమైన దేశమును కోరుచున్నారు. అందుచేత తాను వారినిగూర్చి సిగ్గుపడదు; ఏలయనగా ఆయన వారికొరకు ఒక పట్టణము సిద్ధపరచియున్నాడు.**

13, 16 వచనములను పరిశీలించినట్లయితే, విశ్వాసము ద్వారా నడుస్తున్న నిజమైన వ్యక్తి యొక్క రూపచిత్రము ఇవ్వబడియున్నది. ఈ నడక ఒక జీవనశైలికి సమర్పించుకొనుటకంటే అధికమైనది, అది జీవిత అంతమువరకు విశ్వాస ప్రమాణములో ప్రతిఫలించు జీవన విధానమైయుంది.

**వచనము 13.** ఈ సందర్భములో పేర్కొనబడిన వ్యక్తులు **ఆ వాగ్దానములను అందిపుచ్చుకొననప్పటికిని, వారి విశ్వాసములోనే మరణించియున్నారు.** "విశ్వాసములో" మరణించుట, (*Kata* "తదనునుగుణముగా" అని అర్థమిచ్చుచున్నది) అనేది "విశ్వాసమును బట్టి" అనే మాటకన్నా ప్రత్యేకమైన వివరణయైయున్నది ఈ వచనము వక్కాణిస్తున్నది. వారు దేవుని వాగ్దానములను పొంది యుండలేదు, కాని "విశ్వాసముతో"[43] వారు మరణించినప్పుడు వారు "విశ్వాసముగలవారై" జీవిస్తూ ఉండినారు.

4 నుండి 11 వచనముల వరకు పేర్కొనబడిన దైవికమైన వ్యక్తులు ఆ **బహుమానమును దూరమునుండి (వాగ్దానములను) దృష్టించినవారై వందనము** చేసి మిగతా విశ్వాసుల తరగతిలోనికి చేర్చబడియున్నారు–అనగా వారి విశ్వాసమును అంతము వరకు కొనసాగించియున్నారు. అది భౌతికమైన దృష్టితో చూడబడి యుండలేదు; కాని వాగ్దానములయందు వారికున్న విశ్వాసము ఎంత బలీయమైయున్నదంటే పరలోకం వారికి వాస్తవమైనదని ఈ వాఙ్మాలము వివరించుచున్నది. యేసు యోహాను 8:56లో ఏమి చెప్పాడో దానిని గురించి ఆలోచించండి: "మీ తండ్రియగు అబ్రాహాము నా దినమును చూచి ఆనందించవలెనని కోరెను, మరియు అతడు దానిని చూసి సంతోషించాడు." ఆహా, అటువంటి విశ్వాసము మనము కలిగియున్నామా!

**ఇవి** అబ్రాహాము, శారా, ఇస్సాకు మరియు యాకోబు అదే విధముగా నోవహు మరియు హేబెలు విశ్వాసమునకు తార్కాణముగానున్నవి గాని హనోకుకు మాత్రము కాదు,

అతడు మరణము రుచిచూడలేదు. వీరిలో ప్రతి ఒక్కరు దేవుడు వారికి చేసిన వాగ్దానములు వారు నెరవేర్చబడాలని కోరుకున్న విధముగా పొందుకుండగానే, వారు విశ్వాసముతో మృతిపొందారు. నిశ్చయముగా, ఒకడు విశ్వాసమునందు జీవించడముగాని మరణించడము గాని జరిగితే అతడు అత్యద్భుతమైన ఆశీర్వాదములు పొందుకొనగలడు.

విశ్వాసమువలన వారు ఆ వాగ్దానములను దూరమునుండి చూసారు. Alexander Nairne పితరుల యొక్క జీవితాలకు సరూప్యముగా చెబుతూ, "దేశదిమ్మరులు ఎడారి మార్గముగుండా ఒక పట్టణమునకు ప్రయాణిస్తున్నారు, వారు ఆ పట్టణపు గోపురాలను దూరమునుండి చూస్తున్నారు; ఆ రోజంతటి ప్రయాణములో దానిని చేరుకోలేక పోయారు; వారు దూరమునుండి ఆ దృశ్యమునకు వందనము చేసారు, కాని దానికి సుదూరములో[44] గుడారము వేసి బసచేసారు" అని ఒక వృత్తాంతాన్ని జోడించాడు. అబ్రాహాము మరియు యాకోబు, వారు భూమి మీద కేవలము "యాత్రికులము మరియు పరదేశులమునైయున్నామని" చెప్పుకున్నారు (ఆదికాండము 23:4; 47:9). "ఎవరైతే ఇట్టి విషయములను చెప్పుచున్నారో" (ఈ లోకము తమ యొక్క గృహాము కాదని ఒప్పుకొనుచున్నారు; వచనము 14), వారు తమ నిత్య నివాసము పరలోకములో ఉన్నదని చెప్పుచున్నారు.

ఈ విశ్వాసపు పరదేశులకు దేవుడు సిద్ధపరచిన భౌతికమైన, తాత్కాలికమైన ఆశీర్వాదములైన పిల్లలు లేక భూములు మొదలైన వాట్టికన్నా అధికమైనది వాగ్దానములు అనగా ఆయన వారి తండ్రిగా ఉండు మహాభాగ్యమును అనుగ్రహించాడు. అదనముగా వాటికి ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములను కూడా కలిపియున్నాడు. అబ్రాహాము సంతానము వలన భూలోక వంశములన్నియు ఆశీర్వాదింపబడును (ఆదికాండము 12:3; 22:18). గలతీయులకు వ్రాసిన పత్రిక 3:16 ఆ "సంతానము" క్రీస్తే అని వివరించుచున్నది. ఆ కారణమునుబట్టి అబ్రాహాము రెండు జనాంగములకు తండ్రియైయున్నాడు - ఒకటి శరీర సంబంధమైనది మరియు మరియొకటి విశ్వాససంబంధమైనది, ఇప్పుడు క్రీస్తు యేసునందున్న ప్రతి దేవుని బిడ్డ విశ్వాసము వలన అబ్రాహాము కుమారుడగుచున్నాడు (గలతీయులకు 3:26-29).

అబ్రాహాము యొక్క విశ్వాసము మీద యేసు అర్థవంతమైన వివరణ ఇస్తూ ఆ పితరుడు (అబ్రాహాము) నా యొక్క దినమును చూచెననియు మరియు ఆ వాస్తవమునందు ఆనందించెననియు చెప్పుచున్నాడు (యోహాను 8:56-58). ఈ లోకసంబంధమైన పరిస్థితును గురించి అబ్రాహాము యొక్క వైఖరి ఏ విధముగా ఉన్నదోఆ విధముగా మనకును ఉన్నట్లయితే, దాని యొక్క ఆనందోద్రేకము కలిగించు ప్రలోభ విషయమునుండి మనలను అటుఇటు తొణికిసలాడకుండా, అవి తరచుగా మన మీద పనిచేయకుండా, కాపాడబడగలము.

అబ్రాహాము మరియు మిగిలిన విశ్వాసులందరు తాము **పరదేశులము మరియు యాత్రికులమని ఒప్పుకొనియున్నారు.** అబ్రాహాము తన జీవితపు చివరి దినములు సమీపించినప్పుడు ఈ నిజాన్ని నిర్ధారించి చెప్పియున్నాడు (ఆదికాండము 23:4). కనానులో ఎప్పుడును గృహంలో ఉండలేదు. ఆదికాండము 47:9లో యాకోబు ఫరో యెదుట ఇదే రకమైన మాటలు చెప్పియున్నాడు. వారందరి యొక్క ఒకే విధమైన భాషా

ప్రయోగము, మనకు తెలియజేస్తున్నదేమిటంటే, అది వారి జీవితాలకు సంబంధించిన ఒక సర్వ సాధారణమైన భావ ప్రకటన, అది వారి అమరిన జీవితాలలో భాగముగా పితరులు వినియోగిస్తున్న సంభాషణ మాటగా తెలియుచున్నది.

పరదేశియైయుండి మరియు ఏ విధమైన హక్కులు లేని ఎడారి నివాసియైన ఒక షేక్‌వలే ఉండుట, మరియు పరిస్థితుల ప్రభావము వలన రాజైన అభిమెలెకుతో (ఆదికాండము 20; 21). మంచి సంబంధము కలిగియున్నప్పటికి అది అబ్రాహాముకు ఎంత కష్టమైయుంటుది. అతని యొక్క విశ్వాసము పరలోకమందున్న దేవుని యొక్క సన్నిధికి నడిచి వెళ్ళడానికి అతనిని ఎంతగానో, త్వరపెట్టియున్నది.

**వచనములు 14-16.** పితరులు (*patris*) ఒక **దేశము** కొరకు వెదుకుతున్నారు. **లేక వారి స్వంత** "పితృ దేశము" కొరకు ఎదురుచూసారు (వచనము 14). తదననుగుణముగా, ఆయన ఎక్కడెక్కడి వెళ్ళాలని నిర్దేశించాడో అక్కడకు వారు దేవునిని వెంబడించారు. వారందరు ఒక శ్రేష్ఠమైన దేశమును (వచనము 16), **వారు** ఒక్క సారి ఊరు అనే ప్రాంతమును విడిచిపెట్టిన తరువాత వారికి భూ సంబంధమైన స్వదేశం లేకపోయెను. వారు ఎల్లప్పుడు, శాశ్వతమైన విలువలను వారి యొక్క హృదయములలో దాచుకొనియున్నారు.

**దేవుడు** అటువంటి విశ్వాసము గలిగిన పితరులను గురించి గర్విస్తునే ఉన్నాడు, ఎందుచేతనంటే, వారు మొదటి ఆత్మ సంబంధ విషయములను వెదకియున్నారు, మరియు ఆయన **వారి దేవుడనని అనిపించుకొనుటకు సిగ్గుపడలేదు** (వచనము 16; చూడు నిర్గమకాండము 3:6). 16వ వచనపు మాటలు 2:11, 12 యొక్క సంస్మరణమై యున్నది, మరియు కీర్తనలు 22:22 నుండి తీసుకొనిన అన్వయపు మాట. యేసు తన శిష్యులను "సహోదరులు" అని పిలుచుటకు అన్వయించుట జరిగినది. అనేక శతాబ్దలు గతించిన తర్వాత కాలములో, పౌలు వంటి పితరులు, పరలోకసంబంధమైన బహుమానమును పొందుకొనుటకు, శ్రేష్ఠమైన వాటినన్నిటిని నష్టపోవడానికి యిష్టపడ్డారు (ఫిలిప్పీయులకు 3:8 చూడు). వారికి రక్షణను తెచ్చుటకు క్రీస్తు ఎలాగు పరిపూర్ణమైన బలిగా మరణించుననుది వారు ఎరిగినవారు కాదు కాని వారు దేవుని వాగ్దానములను విశ్వాసించియున్నారు.

వారికి వాగ్దానము చేయబడిన దేశములో, "మనుష్యుల చేతులతో కట్టబడని గృహమును" వారు కనుగొనగలుగుదుము అని విశ్వసించారు (2 కొరింథీయులకు 5:1). వారి మనస్సులను దేవుని మీద కేంద్రీకరించి, ఆయన పిలుపును వెంబడించారు, అంతేగాక, వారి వెనుక విడచివచ్చిన దేశమును గురించిన ఆలోచన ఎక్కువగా చేయలేదు (వచనము 15). భూసంబంధమై పరిస్థితులలో మనుగడ సాగించేదానికన్నా పరలోకమును గురించి మనము మనస్సుపెట్టి ఆలోచిస్తునట్లయితే, ఇంకెంత కాలము మనము దానికొరకు ఎంత ఎక్కువగా ఎదురుచూస్తూ ఉండగలము!

వచనము 16 పరలోకసంబంధమైన దేశమును గురించిన సంభాషణను ముగింపులోనికి తీసుకువస్తున్నది, అది అబ్రాహాము మరియు అతని యొక్క కుటుంబమునకును వాస్తవముగా చెందియున్న దేశం. వారు ఊరు దేశమును గాని కనాను దేశమును గాని వారి నివాస గృహముగా పరిగణించలేదు. పరలోకసంబంధమైన దేశము మీద వారికున్న నిరీక్షణను, కాలనుగుణముగా వారు తెలుసుకొనినవారైనప్పుడు,

వారు ఎదురుచూస్తున్న-పట్టణము వారి జీవితకాలములో వారిదైయుండే నెరవేర్పుగాదని గ్రహించినప్పుడు, వారు నిరాశ నిష్పృహలకు దూరముగా ఉంచబడ్డారు. "ఈ యొక్క పరలోకసంబంధమైన నిరీక్షణ, ప్రారంభ జీవితమునందున్న సమస్యల పరిస్థితి కన్నా శ్రమలు అనుభవించడానికి సంబంధించిన సిద్ధపాటు కొరకైన జీవితానికి ఒక ఆధారముగా వుంటుంది అని రచయిత స్థిరముగా తెలియజేస్తున్నాడు."[45]

## శ్రమలవలన పరీక్షింపబడిన విశ్వాసముగల మనుష్యులు (11:17-29)

### 11:17-22

**[17-19]అబ్రాహాము శోధింపబడి విశ్వాసమునుబట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో,**

**-ఇస్సాకువలననైనది నీ సంతానమనబడును అని యెవనితో చెప్పబడెనో, ఆ అబ్రాహాము, మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై, తన యేకకుమారుని అర్పించి, ఉపమానరూపముగా అతనిని మృతులలోనుండి మరల పొందెను. [20]విశ్వాసమునుబట్టి ఇస్సాకు జరుగబోవు సంగతుల విషయమై యాకోబును ఏశావును ఆశీర్వదించి. [21] విశ్వాసమునుబట్టి యాకోబు అవసానకాలమందు యోసేపు కుమారులలో ఒక్కొక్కని ఆశీర్వదించి తన చేతికఱ్ఱ మొదలుమీద ఆనుకొని దేవునికి నమస్కారము చేసెను. [22]యోసేపు తనకు అవసానకాలము సమీపించినప్పుడు విశ్వాసమునుబట్టి ఇశ్రాయేలు కుమారుల నిర్గమనమును గూర్చి ప్రశంసించి తన శల్యములను గూర్చి వారికి ఆజ్ఞాపించెను.**

**వచనములు 17-19. అబ్రాహాముకు** సంభవించిన శ్రమలన్నిటిని అతని యొక్క కుమారుడు ఇస్సాకును బలిగా **అర్పణ** చేయుటతో పోల్చినప్పుడు అది విశిష్టమైనదిగా కనిపించుచున్నది.[46] గృహాన్ని విడిచిపెట్టి, తెలియని ప్రదేశమునకు ప్రయాణము చేయడానికి, మరియు ఇష్మాయేలును అతని తల్లినీ కొంచెము నీరు ఆహారముతోను పంపించి వేయడానికి అతడు దేవునిచేత హెచ్చరించబడినాడు. ఏది ఏమైనప్పటికి, ఇస్సాకును ఒక బలిపీఠము మీద ఉంచుమని కోరియున్నప్పుడు, అతడు అతిగొప్ప **పరీక్షను** ఎదుర్కొన్నాడు.

"తండ్రీ, ఇది నీ గుణానికి అనుగుణముగా లేదు; నీ వాగ్దానములతో ఇది విభేధిస్తునట్టు కనిపిస్తుంది" అని ఆయన ఆజ్ఞకు అబ్రాహాము అనేకమైన సహేతుకమైన కారణాలు చెప్పియుండగలిగేవాడు. చివరకు ఏ విధమైన మానసిక ఆటంకములు అతని విశ్వాసాన్ని జయించలేకపోయాయి, అందుచేత నలుబదిమైళ్ళ దూరాన్ని ఇంచుమించు రెండురోజులలో ప్రయాణించ్చాడు, అది ఇంకా ఎక్కువ సమయము పట్టునని ఆలోచించి యుండవచ్చును. అతడు నిస్సందేహముగా నిద్రలేని రాత్రులు సహనముతో గడిపి ఉంటాడు, కాని అతడు ఇంకనూ, తనకు అంత్యత ఆత్మీయుడు మరియు ప్రాణ ప్రియమైన వానిని అర్పణగా తనతో తీసుకొని వెళ్ళుతూనే ఉన్నాడు. మానవ బల్యర్పణ అనే ఈ కార్యము ద్వారా కూడా అబ్రాహాము విధేయతను చూపించి, బాహాటముగా ప్రదర్శించినప్పుడు దేవుడు తన **వాగ్దానమును** నూతనమైనదానిగా చేసాడు (ఆదికాండము 22:11-18).

17 వచనములో ఉపయోగింపబడిన గ్రీకు కాలమానము, దేవదూత అతనిని ఆపుచేసినపుడు, అతడు అప్పటికే ఇస్సాకును[47] బలి అర్పించే కార్యక్రమములో నిమగ్నమైయున్నాడు అని చూచిస్తున్నది. అతడు ఇస్సాకును "బలి అర్పించ ప్రయత్నిస్తూనే ఉన్నాడు." ఇక్కడ చూచినట్లయితే, అబ్రాహాము విశ్వాసము యొక్క శక్తిని గురించి ఏ సంశయమును లేదు.

దేవుని వాగ్దానముల విషయములో ఇస్సాకు స్థానము మార్చబడలేని భాగముగా ఉన్నప్పుడు, బలి అర్పణ జరిగినతోడనే దేవుడు ఇసాకును పునరుజ్జీవింపజేయగలగడని అబ్రాహాము చివరికి నిశ్చయించుకున్నాడు (వచనము 19). దేవుడు జీవమును మరణమును రెండింటిని తన ఆధీనమున ఉంచుకొనియున్నాడని అబ్రాహాముకు తెలియును. ఇస్సాకు బల్యర్పణ విషయములో నీతికి సంబంధించిన ప్రశ్నను రచయిత చర్చించలేదు. ఇది యొకటి మాత్రమే దేవుడు ఆ విధమైన అర్పణను అంగీకరించే మార్గము అని మరియు దేవుడు తన నిష్కాపట్యను[48] ఇంకను కొనసాగిస్తాడని ఆలోచించినట్లుగా అబ్రాహాము కనిపిస్తున్నాడు.

"నేనును ఈ చిన్నవాడును అక్కడికి వేళ్లి (దేవునికి) మ్రొక్కి మరలా మీ యొద్దకు వచ్చెదమని" అబ్రాహాము ఆదికాండము 22:5లో చెప్పిన మాటలు అబ్రాహాము ఆలోచనలోని సత్యాన్ని తెలియజేస్తున్నాయి. గతములో దేవుడు మృతిచెందినవారిలో ఎవరినో ఒక్కరిని లేపాడు అనే వ్రాత రూపకమైన దాఖలలు ఉంటేనే తప్పా, అబ్రాహాము యొక్క ఆశావాదనికి ఆధారముగా అంతకు ముందు సంభవించిన సంఘటన ఏది లేదు. అబ్రాహామునకు అతని అసాధారణ విశ్వాసమును బట్టి పునరుత్థానము సాధ్యమైనది.

అది దేవునికి సంబంధించినదని; మరియు వాగ్దానమును మరియు ఆజ్ఞను సమన్వయం చేయవలసినది దేవుడే కాని, అబ్రాహాము కాదు[49] అని F. F. Bruce చూచించాడు. ఆ విధముగా అది జరిగియున్నట్లయితే (మరియు ఎంతోకొంత తీవ్రముగా అది ఉండి ఉంటుంది), ఇది అన్నిటిలో కన్నా ఆశ్చర్యకరమైన విశ్వాస సంబంధమైన కార్యముగా ఉంటున్నది. ఆ సంఘటనకున్న కారణలను అతడు ఆలోసించినవాడైతే, అతడు ఆలోచించిన ప్రకారముగా చేసియున్నాడు. "మాకిచ్చిన కుమారుడు శారాకునాకు దేవుడు వాగ్దానము చేసాడు. అతని వృద్ధాప్యము పిల్లలను కలుగ చేయడానికి సామర్థ్యము గలది కాదు, కాని దేవుడు ఇప్పుడు మాకు ఆ విధముగా జరిగించడానికి శక్తినిచ్చాడు; అందునుబట్టి, ఆయన మరల అతనిని మాకు తిరిగి ఇస్తాడు" అని అబ్రాహాము ఆలోచన చేసియుండవచ్చును. అబ్రాహాము ఏమి ఆలోచన చేసినాడో పరిదిలోనికి తీసుకోనకుండా, మనము ఈ విధముగా చెప్పియుంటాము; అతనికి ఆజ్ఞ ఇవ్వబడినప్పుడు, అబ్రాహాము తగినరీతిగా విధేయుడవ్వడానికి నిశ్చయించుకున్నాడు.

తన కుమారుని బలియివ్వడానికి అబ్రాహామును అడుగుచున్న సందర్భములో దేవుడు ఏ విధముగా సిద్ధపాటు చేయగలడు? **మృతులలోనుండి సహితము మనుష్యులను లేపడానికి దేవుడు శక్తి గలిగినవాడని** అబ్రాహాము ఆలోచించాడు (వచనము 19ఎ), దేవునికి సమస్తమును సాధ్యము (మత్తయి 19:26; మార్కు 10:27; లూకా 18:27). వాస్తవానికి, అవసరమయినట్లయితే, రాళ్ళు వలన పిల్లలను పుట్టింపగలడు (లూకా 3:8 చూడుము). అబ్రాహాము ముందుగా ఏవైతే దేవుని యొద్దనుండి ఆశీర్వాదములు పొందుకొనియున్నాడో కేవలము వాటి మీదనే తన విశ్వాసమును ఆధారము చేసుకొనియున్నట్లయితే, మరియు

ఇంక పునరుత్థానమును గురించిన అనుభవ జ్ఞానము లేకుండా, నిజముగా అతని విశ్వసం అతి గొప్పది.[50]

మోరియా పర్వతము మీద సంభవించిన ఈ అసాధారణమైన సంఘటననుబట్టి ఆది క్రైస్తవులు ఇస్సాకును క్రీస్తుతో పోల్చి ఉన్నారు.[51] 19వ వచనము ఒక అసాధారణమైన **ఉపమానముగా** (*parabole*) ఉన్నది. ఇస్సాకు మరణమునుండి తప్పించబడనప్పటికిని, "మృతులలోనుండి లేపబడియున్నాడు," అందుచే ఇస్సాకు ఉపమాన రీతిగా దేవుని కుమారుని పోలి ఉన్నాడు (రోమీయులకు 6:4, 9). ఏమైనప్పటికి, ఈ వృత్తాంతము కూడా ఒక ఛాయాగా వినియోగించబడుతున్నది లేక భవిష్యత్ ఛాయా రూపముగా నీతిమంతులందరి యొక్క పునరుత్థానమును[52] గురించి తెలియజేయుచున్నది. యోహాను 8:56లో ఉన్న ప్రకారముగా, యేసు తనంతట తానుగా ఈ విధమైన మాదిరి సారూప్యములో ఉన్నాని తెలియపర్చుచున్నాడాని కొంతమంది భావిస్తున్నారు. అది ఒక అలంకార రూపములోని భావముగా, ఇస్సాకు అర్పించబడి, మృతులలోనుండి తిరిగి లేపబడియున్నట్లుగా తెలియజేయుచున్నది. అబ్రాహాము ఇస్సాకును చనిపోయిన వారికన్నా మేలుగా లెక్కించియున్నాడు; అందునుబట్టి, అతనికి అది ఒక పునరుత్థానముగా ఉన్నది.

"అద్వితీయ కుమారుడు" అను పదజాలము యొక్క అనువాదము యోహాను 3:16లో ఉపయోగించిన **అదే మాటను** (*monogenēs*) అదే రీతిగా తీసుకొనడము జరిగినది (వచనము 17). దాని అర్థాన్ని చూచినట్లయితే "ఒకే మాదిరికి చెందిన ఒకే ఒక్క కుమారుడు" లేక "ఏకైక కుమారుడు" అనేవి మెరుగైన అనువాదముగా ఉండవచ్చును. ఇస్సాకు మాత్రమే ఆ సమాయానికి అబ్రాహాము యొక్క ఏకైక కుమారుడుగా లేడు, బలి అర్పించే సమాయానికి కాని, అతడు నిశ్చయముగా "ఏకైక కుమారుడు"గానే ఉన్నాడు.

**వచనము 20. ఇస్సాకు,** తన పితరులు యొక్క **ఆశీర్వాదము** అతని తండ్రి దగ్గరను ఏ విధముగా పొందుకొనియున్నాడో, అదే విధముగా తన కుమారులను దీవించడానికి అధికారమును పొందియున్నాడు. అందు వలన దేవుని యొక్క ప్రతి ఆలోచనా చిత్తమును దైవ ప్రేరేపణ వలన మాట్లాడేను.

**ఇస్సాకు, యాకోబు,** ఏశావులను దీవించే కథను ఆదికాండము 27:26–40లో కనుగొనగలము. మోసపరచబడియుండడము, అతడు పొరబాటున యాకోబును దీవించడము, ఏది ఏమైనప్పటికిని, దేవుడు అందరికిపైన పరిపాలన చేస్తున్నాడని, సరియైన కుమారునినే ఆశీర్వాదింపజేయడానికి చూస్తాడని ఇస్సాకు విశ్వసించాడు, మరియు అందుచేత, ఆ సమయములోగాని, తర్వాతగాని మార్పు చేయలేకపోయాడు.

దేవుడు ఏమిజరగాలని అనుమతినిస్తాడో, అది ఆయన చిత్తము యొక్క పరిధిలోనే జరుగుతుంది, చివరికి అది మోసము చేత జరిగియుండినప్పటికి దేవుడు దానికి అనుమతిస్తాడు అని ఇస్సాకు నమ్మియుండవచ్చును. ఖచ్చితముగా "అదృష్టవశమున" అని అతడు నమ్మలేదు. అతనికి తెలుసు, తన కుమారుల అభివృద్ధిని గురించి ముందుగా తెలియజేయుచున్నప్పుడు, దేవుని మనస్సును బట్టియే వారితో మాట్లాడియున్నాడు. అతడు సాధారణమైన రీతిలో దేవుని చిత్తానికి తప్పు నిర్ణయము చేసాడు, బహుశా, ఊహించడము వలన కాబోలు – తరచుగా లోకులు చేసినట్లుగా పెద్దవాడు, బలవంతుడు, మరియు వారి ఇద్దరిలో గొప్ప క్రీడకారుడు ఎవరు అనేది దేవుని యొక్క ఎంపిక మీద ఆధారపడియున్నది.

హేబెలు కయీనుకున్న బలహీనుడు; యాకోబు ఏశావు కన్నా బలహీనుడు; మరియు దావీదు, తాను అభిషేకింపబడుతున్న సమయములో, బలహీనుడు మరియు అతని అన్నలందరి కన్నా చిన్నవాడు. దేవుడు "శరీర సంబధమైన క్రమములో ఎన్నిక చేయడు గాని ఆత్మ సంబంధమైన విశ్వాస క్రమములో ఎంపిక చేస్తాడు."[53]

మొట్ట మొదటిగా జరుగుచున్న సంఘటనలను చూస్తే, ఏశావు సంతానపు వారసులు (ఎదోమీయులు) అధికముగా ఆశీర్వాదింపబడినట్లుగా కనిపిస్తున్నది. కాని, సౌలు మరియు దావీదు కాలక్రమములో వారిని జయించారు (1 సమూయేలు 14:47; 2 సమూయేలు 8:14). రెండు నిబంధనల మధ్యకాలమైన మక్కాబీయుల కాలములో జాన్ హైర్కనాన్; ఇశ్రాయేలు రాజ్యము క్రీ.పూ. 135–106 వరకు పరిపాలన చేసాడు, అతడు ఎదోమీయులను ఓడించి, వారిని సున్నతి చేయించి కోవడానికి బలత్కారముగా ఒప్పించాడు, వారిని యూదా దేశములో అంతర్భాగముగా చేసాడు.[54] "దేవుని యొక్క అపరిమితమైన జ్ఞానము, తిరుగులేని పరిపాలన సార్వభౌమాధికారము మరియు ఆశ్చర్యకరమైన ఆయన కనికరములు"[55] మనలను ఆకర్షితులను చేస్తాయి.

**వచనము 21.** చిన్నతనములో **యాకోబు,** తాను ఏది కోరుకుంటాడో దానిని పొందడానికి తన సొంత ప్రణాళిక మీద ఆధారపడుతూ ఉండేవాడు. దేవునిని ప్రత్యక్షముగా నమ్మడానికి అతనికి కష్టముగా ఉండేది. ఈ వచనము అతని విశ్వాసములోని పరిపక్వతను ప్రతిబింబిస్తున్నది.

పితరులు, చనిపోవడానికి కొంచము ముందుగా వారి వారసులకు ఆశీర్వాదాలను ఇస్తారు. ఇది దేవుని బయల్పాటువలన కలిగిన మరియు వారి విశ్వాసమును బట్టి ఇవ్వబడేవి. జ్యేష్ట కుమారుడైన రూబేను విషయములో – ఆశీర్వాదము నిర్లక్ష్యము చేయబడినది – మరియు గొప్ప విశ్వాసము గలవానికి ఆశీర్వాదమియ్యబండింది. **యోసేపు** యొక్క ఇద్దరు **కుమారుల** మీద ఇవ్వబడిన ఆశీర్వాదములు, అతని అన్నలందరి కన్న ఎక్కువగా యోసేపుకు గౌరవాన్ని తెచ్చాయి, చాలా కాలము క్రిందట జరిగిన విషయము యోసేపు తన కలలను తన అన్నలకు చెప్పినప్పుడు అది పరోక్షముగా ధ్వనించినది (ఆదికాండము 37:5–11). దాని ఫలితముగా, యాకోబు యోసేపు యొక్క ఇద్దరు కుమారులను తనకు దగ్గరగా హత్తుకొని, వారిద్దరిని తన స్వంత కుమారుల వలే దీవించాడు, రెండు వంశముల నుండి రెండింతల స్వాస్థ్య భాగాన్ని ఇస్తూ, అవి వారి నుండి వస్తాయి అని ఆశీర్వాదించాడు.

యోసేపు కుమారులు మనష్షే, ఎఫ్రాయీములు, ఎఫ్రాయీము చిన్న వాడైయున్నాడు. యాకోబు ఇష్ట పూర్వకముగా తన చేతులు అడ్డముగా ఉంచి, దీవించాడు, ప్రవచనాను సారముగా చిన్న వాడైన ఎఫ్రాయీముకు, తన అన్నకు బదులుగా, గొప్ప దీవెన ఇవ్వబడినది (ఆదికాండము 48:5–20). ఈ రెండు వంశములలో ఎఫ్రాయీము గొప్పగా వర్ధిల్లినది; వాస్తవానికి, ప్రవక్తలు సందర్భానుసారముగా మొత్తము ఉత్తర రాజ్యాన్ని "ఎఫ్రాయీము"గా పిలిచారు (హోషేయా 11:1–3, 8, 9). ఇశ్రాయేలు ప్రజలకు కనాను దేశము ఇస్తాడని దేవుని వాగ్దానములయందు అతనికున్న నమ్మకమును బట్టి **విశ్వాసము చేత** తన కుమారులను యాకోబు దీవించాడు. తదుపరి, ప్రతి యొక్క కుమారుని అభివృద్ధిని గురించి ముందుగానే ప్రవచించాడు (ఆదికాండము 49).

ఎటువంటి గొప్ప ఔన్నత్యము వారికివ్వబడినది! యాకోబు కుమారులు వారిని గురించి

ముందుగా చెప్పబడిన భవిష్యత్తు ప్రవచనములను వెనుకకు తిరిగి చూడ కలిగియున్నారు. ఇశ్రాయేలు ప్రజలు నిజముగా వారి గమ్యాన్ని గురించిన నిశ్చయత కలిగియున్నారు. తదుపరి జనాంగము చెడిపోయి యూదా దౌష్ట్యములోనికి వెళ్ళినప్పటికిని, వారి యొక్క స్థాయి, దేవుడు ఏర్పరచుకొనిన జనాంగముగా వారికివ్వబడినది, అది వారికి ఒక గర్వించదగిన స్థాయిగా ఉన్నది.

యాకోబు **తన చేతికఱ్ఱ మొదలుమీద ఆనుకొని దేవునికి నమస్కారము చేసెను.** ఈ వాక్యము మరొకసారి సెప్టూజెంటును LXX వెంబడిస్తున్నది, కాని మాసోరెటిక్ ప్రతి ఒక అచ్చు శబ్దాన్ని చూపిస్తున్నది, ఆ మాట "మంచము"[56] అని అర్థమిచ్చుచున్నది. లాటిన్ వల్గేట్ చదువుతున్నప్పుడు అది తెలియజేయుచున్నదేమంటే, యాకోబు "తన కఱ్ఱ యొక్క పై భాగము ప్రియమైనదిగా భావించేవాడు," అది శిల్పానికి చేసినట్లుగా, అతడు తన కర్రకు తలవంచే వాడు. గ్రీకు వెర్షన్ పూజచేయు దానిని సూచించడము లేదు కాని, "పూజించే విధానము"[57] గురించి తెలియజేస్తున్నది. యాకోబు సహజముగా బహు వృద్ధుడైనాడు, అందుచేత తన కర్ర మీద ఆనుకొనుచున్నాడు, లేక ఒకవేళ తన పడక మీద పండుకొనియుండవచ్చునేమో, అతడు ప్రవచన రూపమైన దేవుని చిత్తమును అందించాడు.

**వచనము 22.** ఈ విశ్వాస వాక్యము ఆదికాండము 50:24, 25లో పరోక్షముగా వివరించుచున్నది. కనాను తన ప్రజలకు బహుమానముగా ఉంటుందని దేవుడు చెప్పిన వాగ్దానములయందు **యోసేపునకు** పూర్తి నమ్మకము ఉన్నది. ఐగుప్తులో యోసేపు యొక్క గొప్ప అభివృద్ధి వాగ్దాన దేశమును గురించిన దేవుని వాగ్దానమును పొందుటకు అతనికున్న కోరిక ఏ మాత్రమును తగ్గించలేదు. "దేవుడు తోడైయునందున" అతడు తనకు వచ్చిన కష్టములన్నిటిలోను తన విశ్వాసమును కాపాడుకున్నాడు (అపొస్తలుల కార్యములు 7:9, 10). అతడు దాదాపుగా తన జీవితకాలమంతయు ఐగుప్తులో గడిపినప్పటికి, 17వ సంవత్సరము పై బడిన వయస్సునుండి, అది తన దేశము కాదని అతడు ఎరుగును. అతని తండ్రి అతనికి బాగుగా తెలియజెప్పాడు, అందుచేత మరొక నివాస స్థలము కొరకు ఎదురుచూసాడు. హెబ్రీయులు ఐగుప్తులోనికి బానిసలుగా వెళ్ళుటకు ముందే కనానులో ప్రజలు దేవుని సేవించెదరని దేవుడు వాగ్దానము చేసినట్టు యోసేపునకు తెలియును (ఆదికాండము 15:13–16).

విశ్వాసమును బట్టి యోసేపు ఇశ్రాయేలీయుల **నిర్గమమును గురించి** చెప్పియున్నాడు ("ఐగుప్తునుండి వెడలిపోవుట [AB]"; ఆదికాండము 50:24, 25). వారు వాగ్దాన భూమిని స్వాధీన పర్చుకోవడానికి తిరిగి వెళ్ళునపుడు తన ఎముకలను తీసుకొని వెళ్ళవలెనని తన ప్రజలతో అతడు చెప్పాడు అతని శరీరము లేపనములు రాసి భద్రము చేయబడినది. అందుచేత సమయము వచ్చినప్పుడు అతని ఎముకలు కనానులో దాచబడతాయి (నిర్గమకాండము 13:19). యెహోషువ 24:32 ప్రకారము, యోసేపు **ఎముకలు** చివరికి షెకెములో భద్రముగా ఉంచబడ్డాయి. "నిరీక్షించు వాటిని గురించిన అభయము" మరియు "చూడని దానిని గురించిన నమ్మకము" నకు ఈ పై వృత్తాంతము ఒక ఉదాహరణగా ఉంటుంది (11:1). ఆ గొప్ప సంఘటన కొరకు యోసేపు విశ్వాసముతో ఎదురు చూసాడు, అది దాదాపు ఒక శతాబ్దము మరియు ఒక అర్ధ శతాబ్ద కాలమునకు సంభవించినది.

వారి నిర్గమమును గురించి ప్రవచనములో చెప్పబడియున్నది మరియు నెరవేర్పు పాత

నిబంధన మరియు క్రొత్త నిబంధనలలో పేర్కొనబడినది (1 కొరింథీయులకు 10:1, 2). ఎవరైతే దాని సంభవమును గురించి అనుమానిస్తున్నారో వారు తప్పని సరిగా వివరణ తీసుకోవాలి, ఎందుకంటే ఇది యూదుల చరిత్రకు కేంద్ర బిందువైయున్నది. "నిర్గమము" లేక "వెడలి పోవుట" అను పదము క్రొత్త నిబంధనలో అరుదుగా కనిపిస్తుంది. అది ఎక్కడైన ఉపయోగించ బడియున్నదంటే, అది లూకా 9:31లో మాత్రమే, యేసు మరణమునకు సంబంధించి, మరియు 2 పేతురు 1:15లో పేతురు మరణమునకు సంబంధించి వాడబడినది. మరణము అనేది కేవలము ఒక "నిష్క్రమణ" కాదు, గాని నిశ్చయముగా అది ఒక "విజయోత్సాహముతో కూడిన విడుదల" అనేది అత్యున్నతమైన క్రొత్త నిబంధన సిద్ధాంతమైయున్నది.[58]

**11:23-29**

**[23]మోషే పుట్టినప్పుడు అతని తలిదండ్రులు ఆ శిశువు సుందరుడై యుండుట చూచి, విశ్వాసమునుబట్టి రాజాజ్ఞకు భయపడక, మూడు మాసములు అతని దాచిపెట్టిరి. [24-26]మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి ఐగుప్తు ధనముకంటె క్రీస్తువిషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని, అల్పకాలము పాప భోగము అనుభవించుటకంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి, ఫరో కుమార్తెయొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు; ఏలయనగా అతడు ప్రతిఫలముగా కలుగబోవు బహుమానమందు దృష్టియుంచెను. [27]విశ్వాసమునుబట్టి అతడు అదృశ్యుడైనవానిని చూచుచున్నట్టు స్థిరబుద్ధిగలవాడై, రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడిచిపోయెను. [28]తొలిచూలు పిల్లలను నాశనము చేయువాడు ఇశ్రాయేలీయులను ముట్టకుండు నిమిత్తము అతడు విశ్వాసమునుబట్టి పస్కాను, రక్తప్రోక్షణ ఆచారమును ఆచరించెను. [29]విశ్వాసమునుబట్టి వారు పొడి నేలమీద నడిచినట్లు ఎఱ్ఱసముద్రములో బడి నడిచిపోయిరి. ఐగుప్తీయులు ఆలాగు చేయజూచి మునిగిపోయిరి.**

అబ్రాహాము తర్వాత పాత నిబంధనలో విశ్వాసముగలిగిన రెండవ అత్యున్నతమైన గొప్ప వ్యక్తిగా మోషే నిలుస్తున్నాడు. మోషే యొక్క కథ "ఒక గ్రీకు నాటకం వలే వాస్తవ సమ్మతముగా చెప్పబడియున్నది."[59] మోషే తల్లిదండ్రులైన అమ్రాము మరియు యాకెబెతులను (వారిపేర్లు నిర్గమకాండము 6:20లో ప్రస్తావించబడినది) గురించి మోషే యొక్క జీవితాన్ని గురించిన గాథలో మొదటి విశ్వాసపు ఉదాహరణగా చెప్పబడినది. వారి విశ్వాసము నిజమైన ధైర్య సాహసముతో కూడియున్నది మరియు అది ఫరో యొక్క ఆజ్ఞకు వ్యతిరేకముగా వారు నడిపించబడడానికి శక్తిమంతులను చేసినది.

**వచనము 23. మోషే** తల్లి **విశ్వాసము ద్వారా** ఏమి చేసెనో దానిమీదనే పాత నిబంధన దృష్టి సారిస్తున్నది (నిర్గమకాండము 2:1-10), కాని వాస్తవానికి అతని తండ్రి కూడ మంచి విశ్వాసముగల వ్యక్తి.[60] తల్లిదండ్రులిద్దరు కలసి అతనిని **దాచిపెట్టారు.**

దేవుడు అమ్రాము, యాకెబెతులకు వారి కుమారుడు ఒక ప్రత్యేకమైన బిడ్డ అని, అతడు జీవితములో ఒక దైవ కార్యమును సాధించడానికి పుట్టియున్నాడని చెప్పి యుండవచ్చును. హెబ్రీయులుగా, ఒక విమోచకుడు తమ ప్రజలను విడిపించడానికి పంపబడుతాడని

వారికి కొంత ఆలోచన కలిగియుండవచ్చు. తల్లిదండ్రులుగా వారి యొక్క కుమారుడు చంపబడడానికి అనుమతించినట్లయితే అది దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా చేసిన వారమగుదుమని వారికి తెలుసును, మరియు అతనిని కాపాడడానికి నిర్ణయము చేసుకొనియున్నారు. ప్రాథమికముగా మన వాక్య భాగము ఆ బిడ్డ "దేవుని దృష్టికి సుందరుడైయున్నాడు" అని తెలియజేయుచున్నది (అపొస్తలుల కార్యములు 7:20).

వారు రాజు యొక్క ఆజ్ఞకు భయపడి ఉంటే, మోషే తల్లిదండ్రులు అతనిని ఐగుప్తీయులకు అప్పగించియుండవచ్చును. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి, తమ బిడ్డను దేవతలకు బహిరంగముగా బలిగా అర్పించి చంపేటటువంటి విగ్రహారాధికులైన తల్లిదండ్రుల వంటి వారు కారు మోషే తల్లిదండ్రులు. అందుకు బదులుగా తమ కుమారుడిని తేలునటువంటి ఒక చిన్న బుట్టలో పరుండబెట్టినారు. అది దేవుని యందున్న నమ్మకానికి సంబంధించిన కార్యము గాను మరియు ఆయన యొక్క అనుగ్రహమునందు ఉంచిన నమ్మికగా ఉన్నది. వారు ఆలోచించిన ప్రకారముగా వారు చేసారు ఎందువలనంటే అతడు ఒక అందమైన బిడ్డగా ఉన్నాడు (నిర్గమకాండము 2:2 చూడు), మరియు **రాజు ఆజ్ఞకు భయపడలేదు.** వారి భయరాహిత్యము, వారు దేవునిని ఎంతగా గౌరవించారు మరియు విశ్వాసించారు అనే దానిని చూచిస్తున్నది, అందుచేత వారు ఫరోకు భయపడిన దానికన్నా ఎక్కువగా దేవునికి భయపడ్డారు.

యూదుల వాస్తవ కథనము (చారిత్రక వృత్తాంతము) మోషే యొక్క అందమును మరియు జ్ఞానమును నమ్మసక్యము కాని రూపములో వివరిస్తుంది. "అతడు పుట్టగానే అతని గొప్ప అందము మరియు అతని ఉన్నతమైన రూపము సాధారణ స్థాయి కన్నా ఎక్కువగా కనువిందు చేసినది"[61] అని ఫిలో వ్రాసాడు. "అందము"ను గురించిన ఆలోచన సాధారణముగా, అతడు ఒక సాధారణమైన బిడ్డ కాడు అని తెలియజేయుచున్నది. అతనిని గురించి ఇంకా తెలియపర్చేదేమిటనగా, అతడు గొప్పతనము కొరకు నిర్దేశింపబడినాడు, కాని అంతకంటే మించినది వాస్తవ దూరముగా ఉంటుంది. మోషే సకల విద్యలలోను[62] ఒక ఆరితేరిన వ్యక్తిగా వర్ణించబడినాడు. ఐగుప్తీయుల సైన్యానికి సర్వ సైన్యాధ్యక్షుడుగా అంతియోపియుల సైన్యము[63] మీద ఒక దండ యాత్ర సాగించిన విషయము గురించి చరిత్రకారుడు జోసీఫస్ తెలియజేసాడు. Eupolemus అను ఒక గ్రీకు యూదుడైన రచయిత, అక్షరమాలను[64] కనుగొనిన వానిగా అతని పేరును ప్రకటించాడు.

"ప్రవాహము తమ బిడ్డను సముద్రములోనికి తీసుకొనిపోతే పరిస్థితి ఏమిటి? గాలికి రేపబడిన కెరటాలు ఆ చిన్ని బుట్టను ముంచి వేసినట్లయితే ఏమవుతుంది?" అని అమ్రాము, యాకెబెతులు ఆశ్చర్యపోయారా. వారు విశ్వాసముతో పని చేసియున్నారు, అటివంటి సంభవాలు, వారిని కలవరపెట్టజాలదు. ఇశ్రాయేలీయులు ఆ సమయములో ఒక విమోచకుని కొరకు ఎదురు చూస్తూ ఉండవచ్చును, యేసు వచ్చినప్పుడు ఆయన ఏ విధముగా వారి జనాంగాలు ఎలా ఎదురు చూస్తారో ఆ రీతిగానే ఇశ్రాయేలీయుల పరిస్థితి ఉన్నది. ప్రార్థనలలోని వారి ఆర్తనాదాలు వినిపించినవి మరియు వాటికి సమాధానము ఇవ్వబడినది (నిర్గమకాండము 3:9).

మనము మోషే తల్లిదండ్రుల యొక్క బలమైన నమ్మకాలు, దేవునియందు ఓర్పుతో కూడిన విశ్వాసము ఈ చిన్ని వాక్య వివరణలో మనము చూడగలము. అది దేవుని

వలన అనుగ్రహింపబడిన అవకాశములను చూడగల విశ్వాసమైయున్నది, రాజాజ్ఞ ఎంత తీవ్రమైనప్పటికిని దానిని ధైర్యముగా ఎదుర్కొనగలిగినటువంటి విశ్వాసము, మరియు దేవుని యొక్క అనుగ్రహముతో కూడిన జోక్యమందలి నమ్మకముంచిన విశ్వాసముగా ఉన్నది.

మోషే యొక్క తల్లిదండ్రుల విశ్వాసమే అతడు పెద్దవాడగుచున్న కొలది తన విశ్వాసముగా మారినది. మోషే విశ్వాసనీయతను గురించి ఈ వాక్యభాగము ఐదు వేర్వేరు సంఘటనలను తెలియజేయుచున్నది.

**వచనములు 24-26.** ఆ దినాలలో ప్రసిద్ధిగాంచిన గొప్ప దేశములో ఒక యువ రాజుగా జీవించడానికి మోషే నిర్ణయించుకొని ఉండగలడు, అతడలాగు చేయలేదు. **మోషే పెద్ద వాడైనప్పుడు విశ్వాసమును బట్టి, ... ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు.** "ఒప్పుకొనలేదు" అను గ్రీకు మాట అనిర్దిష్ట కాలములోను మరియు ఐగుప్తును తిరస్కరించుటను కోరుకొనిన నిర్దిష్టమైన కార్యమును సూచించుచున్నది.

ఈ విధమైన నిర్ణయము చేసుకొనుట ద్వారా మోషే ఐగుప్తును తిరస్కరించడానికి సరియైన కారణము ఏమిటి? కొంతమంది రచయితలు ఆలోచిస్తున్నదేమిటంటే, Pharaoh Thutmose I,[65] ఏకైక కుమార్తెయైన Hatshepsut యొక్క దత్త పుత్రుడుగా మోషే ఉన్నాడని, మరియు ఆమెకు వివాహము జరిగి బహుకాలమైనప్పటికి ఆమెకు బిడ్డలు కలుగలేదని తెలియజేయుచున్నారు. మోషే ఫరో రాజ గృహములోని వారందరితో కలసి ఉండినట్లయితే ఐగుప్తు రాజ్య కిరీటము, సింహాసనము అంది పుచ్చుకొనే అవకాశము అతనికి దక్కియుండేది.

ఐగుప్తు నుండి దూరముగా వెళ్ళిపోవడానికి చేసుకొన్న నిర్ణయము అనాలోచనగా చేసినది కాదు. కాని అది మార్పు చేయలేని నిర్ణయముగా ఉన్నది. ఫరో ఇంటి వారిలో తన హోదాను వదులుకున్నప్పుడు, మోషే **దేవుని ప్రజలతో శ్రమలు అనుభవించడానికి ఎన్నిక** చేసుకున్నాడు. బానిసలు అనుభవించే అవమానకరమైన హింస మోషే దినాలలో బహు ఘోరముగా ఉండేది. యేసు వలెనే మోషే తన యొక్క ప్రజలలో బాధలు అనుభవిస్తున్నవారి మీద, పేదరికముతో బాధపడుతున్న వారి మీద దయగలిగియున్నాడు.

ఇటువంటి తన నిర్ణయమును తీసుకొనుటలో, మోషే ఐగుప్తు సంపదను "దేవుని యొక్క అభిషిక్తుని మీద ఉన్నటువంటి అవమానము"తో పోల్చుకున్నాడు (NEB). ఇశ్రాయేలు ప్రజలు "దేవుని చేత అభిషేకింపబడినవారు" అని ఈ నిర్ణయము తెలియజేయుచున్నది, కాని *christos* అనే మాట ఇక్కడ గాని లేక హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో మరెక్కడైనను క్రీస్తుకు గాక మరెవరికిని ఉపయోగించలేదు. ఆ మాటల సముదాయము "ఏర్పరచబడిన ప్రజలను" సూచిస్తునట్లయితే వారితో కూడ మోషే శ్రమలను అనుభవించడానికి నిర్ణయించుకున్నాడు అని ఆ వాక్యము వివరిస్తున్నది. రాబోవు శతాబ్దములలో దైవికంగా దేవుని చేత నియమించబడిన (లేక "అభిషేకింపబడిన") వార్తాహరులు శ్రమను అనుభవించువారి వలే ఆయన అనుభవించును. ఆ విధముగా అతడు "క్రీస్తు"తో కలిసినట్లు బహిరంగముగా కనిపిస్తున్నది. మెస్సీయ అనుభవించే శ్రమ అవమాన శిఖరానికి చేరుకుంటుంది. యూద క్రైస్తవుల, ఓర్పు ప్రమాదములో ఉంది. ఏలయనగా, క్రీస్తుకు కలిగిన అవమానము దేవుని కొరకైన మోషే భక్తిని చదువునప్పుడు వారిని ఎంతగానో ప్రోత్సాహించినది.

**అల్పకాలము పాప భోగ** మునకు బలియగుట సులభము. అంతేగాకుండా, ఒక వ్యక్తి

"పాపము వలన కలుగు భ్రమ చేత" ఒకడు కఠినపరచబడవచ్చు (హెబ్రీయులకు 3:13). మోషే ఐగుప్తు దేశాన్ని నడిపించడానికి గాని లేక ఇశ్రాయేలు ప్రజలను నడిపించడానికి గాని అవకాశమును కలిగియున్నాడు, అయితే అతడు రెండవ దానినే ఎంచుకున్నాడు. "యోసేపు ఈ దేశములో పరిపాలించే అధికారిగా ఎదిగాడు, చనిపోవు పర్యంతము ఈ దేశములోనే ఉండియున్నాడు. మొదటి నుండి అతడు దేవునిని హృదయ పూర్వకముగా సేవించాడు అదే విధముగా తన ప్రజలను కూడా బాగుగా చూసాడు, అందుచేత నేను ఆ విధముగా చేయలేనా?" అని అతడు కారణాంతరాలను ఆలోచించగలిగి యుండేవాడే. ఏమైనప్పటికి, అతడు వాస్తవముగా ఆ విధముగా ఆలోచించియున్నట్లయితే, తన మనస్సులో నుండి దానిని బయటకు నెట్టి వేసాడు. ఎందుచేతనంటే, తన విశ్వాసము వలన ఆలాగు చేయగలిగాడు. ఐగుప్తు తాత్కాలికమైన ఐశ్వర్యాభివృద్ధి మరియు పాప భోగములతో కూడిన జీవితమును మోషే చూసాడు.

మోషే **ఐగుప్తు ధనముకంటే**[66] దేవుని విషయాలు ఎంతో శ్రేష్ఠమైనవని **యోచించాడు**. ఐగుప్తు యొక్క ధనము అనేక తరాల నుండి ఇతిహాసం. 1922 సంవత్సరములో Tut-ankhamen అనే రాజు సమాధిలో కొంత ఐగుప్తు గొప్ప సంపదను ఆరు సంవత్సరాల తవ్వకాలు జరిపిన తరువాత Howard Carter మరియు Lord Carnarvon కనుగొన్నారు. ఆ సమాధి దాదాపుగా 3,500 సంవత్సరములు ముద్ర వేయబడి మూయబడియున్నది. చివరికి ఆ అరుదైన అన్వేషణకు సంబంధించిన సమాధి తెరువబడినప్పుడు, యౌవనస్థుడైన రాజుకు సంబంధించిన sarcophagus సమాధి గదిలో బంగారు ఆభరణముల సౌందర్యపు దృశ్యము వర్ణింపలేనిదిగా వుంది మరియు మిగిలిన ఉపకరణములు చెప్పలేనంత అసంఖ్యాకముగానున్నవి. ఆ సమాధిలో నుండి తీయబడిన ఒక ముసుగు ప్రపంచపు అతి విలువైన సంపదలలో అత్యంత అందమైన దానిగా పరిగణించబడుతుంది. ఆ బాలుడైన రాజు యొక్క దేహము ఒక దానిలో మరియొకటి పెట్టబడియున్న రెండు పెద్ద సమాధి పెట్టెలలో ఉంచబడినది. రెండు కూడ స్వచ్ఛమైన బంగారముతో చేయబడినవి! రాజైన Tutగా అతడు ప్రాచుర్యము పొందాడు, లేనంతట తాను ఎన్నికలేనివాడు, పద్దెనిమిది లేక పంతొమ్మిది సంవత్సరముల వయస్సులో మరణించాడు; అయితే పురాతన ఐగుప్తు సంపదను అతని సమాధి ఒక శక్తివంతమైన విధానములో వెలుగులోనికి తెచ్చినది.

మోషే మరియు టుట్ రాజు జీవించిన మధ్యకాల వ్యత్యాసము సుమారు వంద సంవత్సరలు ఉంటాయి. టుట్ తన సంపదకు సంబంధించిన జ్ఞాపకాలలో జీవించాడు; మోషే దేవుని యొక్క మరియు విశ్వాసుల జ్ఞాపకములలోను సర్వకాలము జీవిస్తూనే ఉన్నాడు. దేవుని పక్షమున వున్న అధమ స్థాయిలో ఉన్న ఇశ్రాయేలు జనాంగపు పక్షమును మోషే కోరుకున్నాడు. టుట్ రాజు యొక్క జీవితము, ఎంత ఖ్యాతి మరియు సంపద ఉన్నా ఒక అల్పకాలమువరకే, అది అంతరించిపోతుంది అనే గొప్ప సత్యాన్ని భోదిస్తున్నది. ఐగుప్తు సంపద మరియు ఔన్నత్యము, అధికారము నశించి పోయింది, కాని దేవుని యొక్క సంపద మరియు శక్తి ఎన్నటికిని నిలిచియుంటుంది. భూ సంబంధమైన సంపద మీద ఉన్న వ్యామోహము మరులుకొల్పేది మరియు నశించిపోయేదిగా ఉంటుంది. మోషే అణగద్రొక్కబడిన ప్రజాసమూహాన్ని కోరుకున్నాడు, మరియు వారి బాధలలో పాలు పొందడానికి పూర్తిగా వారిలో ఒకనిగా మారిపోయాడు.

**క్రీస్తు విషయమైన నింద** అనగా తన యొక్క సొంత వ్యక్తిత్వములో క్రీస్తు భరించియున్నటువంటి అదే రకమైన నింద అని అర్థమిచ్చుచున్నది (13:13 చూడు). ఎంతో కొంత స్థాయి వరకు ప్రతి పరిశుద్ధుడు ఆ నిందను భరించవలసియున్నది (2 తిమోతి 3:12). ఈ పత్రికను అందుకొనిన హెబ్రీయులైన క్రైస్తవులు క్రీస్తు యొడల వారికున్న భక్తి విశ్వాసమును బట్టి వారు శ్రమను అనుభవించారు, మోషే యొక్క మాదిరి వారికి గొప్ప గురుతుగా వారికి ఆదరణను యిచ్చుచున్నది.

మోషే యొక్క ప్రతి కార్యము క్రీస్తు వైపు చూపించుచూ, ఆయన వైపుకు నడిపించుచున్నది. ఇది తెలియజేయు భావము ఏమనగా, మోషే ఏదో ఒక రకమైన బయల్పాటను అనగా తన యొక్క పనికి క్రీస్తు యొక్క పనికి సంబంధముగలిగిన విషయమును పొందికొనియున్నాడు. సవాలును స్వీకరించుటలో అతడు దేవుని ప్రజల పక్షమున తనంతట తానుగా గుర్తించబడ్డాడు, కాని మరీ విశేషముగా క్రీస్తుతో కూడా అదే మాదిరిలో అతడు తదుపరి శ్రమ పడతాడు.[67] అదే భావములో ఆలోచన చేస్తే అతడు "క్రీస్తును గురించిన నింద" అనుభవించిన వాడుగా ఎంచబడతాడు, అది ఎంతో విలువైనది. అతడు ఆ విషయాన్ని అప్పుడు తెలుసుకోనట్లయితే, రాబోవు మెస్సీయ వలె అతడు ఉన్నాడని తర్వాత తెలుసుకున్నాడు (ద్వితీయోపదేశకాండము 18:15-18). అబ్రాహాము క్రీస్తును గురించి తెలుసుకొనిన వాడైనట్లయితే (యోహాను 8:56), అదే విధముగా తప్పని సరిగా మోషే కూడా మెస్సీయను గురించి తెలుసుకొని ఉంటాడు. బహుశా, పౌలు వలె, ఇతరులు ఏది తమకు లాభదాయకమనుకుంటారో, దానిని క్రీస్తు విషయమై తనకు నష్టముగా ఎంచుకున్నాడు (ఫిలిప్పీయులకు 3:7-10). ఏదైతే మోషే తెలుసుకున్నాడో మరియు ఏదైతే యోబు చూచియున్నాడో దానిని మనము తప్పని సరిగా అభ్యాసము చేయాలి: "దుష్టుల యొక్క విజయము కొద్ది కాలమే ఉంటుంది, మరియు భక్తిహీనుల సంతోషము క్షణకాలముండును" (యోబు 20:5).

మోషే యొక్క నిర్ణయం కొరకైన ప్రేరేపణను మనము చూస్తున్నాము: **కలుగబోవు బహుమానమందు దృష్టియించెను.** "బహుమానము" అను మాటకు సంబంధించిన గ్రీకు పదము *misthapodosia* నుండి వచ్చినది, 2:2 మరియు 10:35ల్లో కనుగొనవచ్చును. హెబ్రీ పత్రికలో అది ఒక ప్రాముఖ్యమైన ఆలోచనను బయలుపర్చుచున్నది, "బహుమానము" అని గాని లేక "శిక్ష" అని అర్థమిచ్చుచున్నది. KJVలో "బహుమానము ఒక్క ప్రతిఫలము" అర్థమునిచ్చుచున్నది.

తన యొక్క ప్రత్యామ్నయాల వైపు దృష్టించినపుడు, మోషే భూసంబంధమైన సంపదలకన్నా ఎంతో శ్రేష్ఠమైన బహుమానమును భవిష్యత్తు పొందడమును చూడగలిగాడు మరియు అది అన్ని తాత్కాలిక ప్రమాదాలను నిరోధిస్తుందనే దానికన్నా, ఐగుప్తు సంపదను, అధికారమును తృణీకరించుట వలన తన దారికి అడ్డుగా వచ్చే ప్రమాదాలను మరియు నిందలను భరించాలని ఎరిగినవారై ఆ మార్గాన్నే ఎంచుకున్నాడు. అతడు ఐగుప్తీయుని చంపక ముందే ఈ నిర్ణయము చేసుకొని యుండవచ్చును.

**వచనము 27. రాజాగ్రహమునకు భయపడక.** ఇది నిర్గమకాండము 2:11-15కి విరుద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నది. మోషే ఐగుప్తీయుని చంపిన తర్వాత భయముతో పారిపోయాడు అని తెలియజేస్తున్నది. అతడు తన సొంత వ్యక్తిగతమైన భద్రత

కొరకు భయపడి పారిపోయి ఉండవచ్చును, అయినప్పటికిని ఐగుప్తు[68] కంటే ఎంతో ఎక్కువగా దేవునిని సేవించాడానికి తీసుకున్న నిర్ణయమును గురించిన విషయములో అతనికి ఏ భయములేదు. “అతడు భయపడ్డాడు, ఒప్పుకొనదగినంతగా, అయితే అతడు ఐగుప్తును అందునుబట్టి విడిచిపెట్టలేదు కాని, అతడు ఐగుప్తును విడిచిపెట్టుట విశ్వాస సంబంధమైన[69] ఒక కార్యముగా ఉన్నది.” అది ఒక నిరంకుశుడైన రాజు కోపాగ్ని నుండి పారిపోవడానికి కావలసిన గొప్ప ధైర్యాన్ని ఇచ్చినది. ఆ రాజు అతనిని ఎక్కడైనా పట్టుకొనవచ్చు, ఎక్కడైనా చంపగలడు, కాని అతని ధైర్యముకన్నా అతని యొక్క విశ్వాసము ఎంతో ప్రాముఖ్యతగలదిగా ఉన్నది. అతడు ఆత్మ సంబంధమైన క్రియ ద్వారా నడిపించబడుతున్నాడు గనుక దేవుడు అతనిని కాపాడియున్నాడు. “మోషే ఐగుప్తును విడిచిన తర్వాత, పూర్వికుల కోవలోనికి చేరాడు, ఎవరైతే స్వదేశము లేకుండా భూమిమీద దేశదిమ్మరుల వలె తిరుగుచున్నారో వారి గుంపులోనికి చేరాడు.”[70] ఈ సమయానికి ఇశ్రాయేలీయుల దేవుని యందున్న అతని విశ్వాసము పూర్తిగా అభివృద్ధి చెందినది మరియు అతని భయము కూడా తగ్గిపోయినది.

ఇక్కడ అందుబాటులో ఉన్న వాగ్వివాదములను పరిశీలించినట్లయితే, మోషే మొదటిసారి, రాజుకు భయపడకుండా దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళడము చూస్తే యుక్తిగా నడుచుకొనినట్లు కనిపిస్తున్నది. ఏమైనప్పటికి, ఈ విడిచి పెట్టడములో మన పాత్యాంశము తెలియజెప్పేదేమింటే, అది ఒక విశ్వాస సంబంధమైన కార్యమైయున్నది. అప్పుడు విడిచిపెట్టాడు ఎందుచేతనంటే అతడు దేవుని యందు ఏది నమ్మాడో అది అతని కొరకు దేవుడు భద్రపరచియుంచాడు. ఏలాంటి భయము ఈ సంఘటనకు సంబంధించి కలిగియున్నను దేవుని సేవించుటకు అతనికున్న అభిలాష ముందు అది తక్కువ ప్రాముఖ్యత కలిగియున్నది.

మోషే భయానికి సంబంధించిన స్పష్టమైన అసంబద్ధాని పరిష్కరించడానికి ఒక ప్రత్యామ్నాయ ఆలోచన ఉద్దేశించబడినది, అది మోషే ఐగుప్తును విడిచివెళ్ళడానికి రెండు సందర్భాలను గుర్తించుచున్నది: ఒకసారి ఫరో వలన భయము చేత అతడు విడిచిపెట్టాడు (నిర్గమకాండము 2), కాని మరియొక సారి ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు నుండి బయటకు నడిపించినప్పుడు (నిర్గమకాండము 13). ఆ సంఘటనలు నిర్గమకాండమునకు సంబంధించియున్నట్లయితే, హెబ్రీ. 11 అధ్యాయములోని పేర్కొన్న విశ్వాసుల జాబితా కాలక్రమానుసారముగా నిక్షిప్తము చేయబడినది, 27వ వచనములోని విడిచివెళ్ళుట కనానుకు సంబంధించినది, విద్యానుకు కాదు.[71] ఏమైనప్పటికి, సందర్భానుసారముగా ఈ వచనము నిర్గమమును గురించిన సంబంధమును తెలియజేస్తున్నది.[72]

అతడు ఫరో ముందుకు వెళ్ళడానికి తక్కువ వాడిగా ఎంచబడి పిలువబడినప్పటికిని (నిర్గమకాండము 4:10), మోషే త్వరగానే రాజాస్థానపు భాష మాట్లాడే స్థితిని సంతరిచుచున్నాడు మరియు అరణ్యములో గడిపిన 40 సంవత్సరాల కాలములో దాదాపుగా అతని రాజరికపు నైపుణ్యములు బహుశా మర్చిపోయి ఉండవచ్చును. కాని వెంటనే అతడు ఫరో ఎదుట భయరహితుడుగా నిలవబడ్డాడు (నిర్గమకాండము 5-12). అది నిజముగా **విశ్వాసమును బట్టి ... ఐగుప్తును విడిచిపోయెను.** రెండవసారి ఫరోకు భయపడకుండ వెళ్లాడు. ఎఱ్ఱ సముద్రము దాటడముతోనే దేవుని పూజించుటకు అరణ్యములో ప్రవేశించాడు.

పాత నిబంధన, వారు నిర్గమించుతున్నప్పుడు రాజు యొక్క కోపాన్ని గురించి

తెలియజేయడము లేదు, కాని వారు విడిచిపెట్టి వెళ్ళినప్పుడు బానిసల నూతన సైన్యము చేత తరమడము చూస్తే వారి నిష్క్రమణ సమయములో రాజు యొక్క ఆశీస్సులను నీచపరిచారు గనుకనే అది ఫరోకు బాధ కలిగించినది (నిర్గమకాండము 14:5–9). ఇటువంటి పరిస్థితిలో కూడా మోషే **సహనముతో** ఓర్చుకున్నాడు. అప్పటి నుండి అతడు విశ్వాసమునందు "సహిస్తూ"నే అతడు ఆ ప్రజలను నడిపించాడు. మొత్తానికి అన్ని సమయాలలోను అతడు ఒంటరిగానే తన మంచి స్థాయిని దేవునితో నిలుపుకున్నాడు.

**అతడు అదృశ్యుడైనవానిని చూచుచున్నట్లు** గురించిన అతని జ్ఞాపక శక్తి, అతని సహనమునకు ఒక కారణముగా ఉన్నది. ఫలితంగా, మండుచున్న పొద అనుభవములో, మోషే దేవుని "చూచాడు" (నిర్గమకాండము 3:2–6). మోషే దేవునితో కలిగియున్న ప్రత్యేకమైన సంబంధమును గురించి నిర్గమకాండము తెలియజేయుచున్నది. ఒక స్నేహితుని వలె దేవునితో "ముఖాముఖిగా" మాట్లాడుచుండెను (33:11; సంఖ్యాకాండము 12:7, 8).

కాలిపోని పొద అయినప్పటికి దహించని అగ్నిజ్వాలలో మోషే చూచినదానిని "దేవుని దూత" అని పిలిచాడు (నిర్గమకాండము 3:2). అది దేవుని యొక్క ప్రత్యక్షత, దానిని మోషే చూసాడు, అంతే కాని దేవునిని చూడలేదు. ఏమైనప్పటికి, ఈ వృత్తాంతము విపులీకరిస్తున్నదేమిటనగా, దేవుని వైపు చూడకుండనట్టు అతడు తన ముఖమును దాచుకున్నాడు (నిర్గమకాండము 3:6). మోషే దేవత్వము యొక్క ప్రత్యేకమైన ప్రత్యక్షతను స్పష్టముగా చూచుటకు అనుమతించబడ్డాడు, కాని వాస్తవముగా దేవుని "ముఖము"ను చూచుటకు కాదు. అపొస్తలుడైన యోహానుకు నిశ్చయముగా మోషే యొక్క అనుభవము గురించి సువార్తలో వ్రాసినప్పుడు తెలుసు, "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను" (యోహాను 1:18). మోషే ఏమి చూసాడంటే అది దేవుని యొక్క "అవతల పార్శ్వము"గా ఉన్నది (నిర్గమకాండము 33:20–23), ఒక "దైవికమైన మహిమ యొక్క వెలుగు" అని చెప్పవచ్చునది.[73] దీనిని రాత్రి సమయములో ఒక జెట్ ఇంజను నుండి మిరిమిట్లు గొల్పుతూ వెలువడుతున్న అగ్నిజ్వాలల దృశ్యమునకు పోల్చవచ్చును. ఒకడు అగ్నిజ్వాలను చూడవచ్చు గాని ఆ విమానాన్ని ముందుకు నడిపిస్తున్న ఇంజన్నూ, చలింపజేస్తున్న దానిలోని శక్తి మాత్రము చూడలేడు. ఏ సాదృశ్యమైనా దేవుని వివరించడానికి సరిపోదు, కాని బహుశా ఈ ఆలోచన ఉపయోగకరముగా ఉంటుంది.

మోషే యొక్క మండుచున్న పొదను గురించిన అనుభవమునకు 27వ వచనము మరొక అవకాశమును అన్వహించుటలేదు. రచయిత సాధారణముగా ఆలోచన చేస్తూ "విశ్వాసము వలన" మోషే చూస్తూవున్నాడని, అదే "అదృశ్యమైనవి యున్నవనటకు రుజువు" (11:1) అని తెలియజేస్తున్నాడు.

**వచనములు 28, 29.** మోషే ఏ పస్కా పండుగను ఆచరించుటలో హెబ్రీయులను నడిపించినప్పుడు, అతడు దేవుని చిత్తమునసురించి నడుచుకున్నాడు (వచనము 28). అతడు అన్ని విషయములలో నోవహును పోలియున్నాడు. అతడు రాబోవు జలప్రళయమును గురించి దేవుని చేత హెచ్చరింపబడిన తర్వాత; ఆ విధముగా ప్రతి ఒక్కరు పూర్తి ఐకమత్యములో దేవుడు ఆజ్ఞాపించిన ప్రకారముగా, కనీసము అతడు ఏమి సంభవించుచున్నదో దానిని గురించిన భౌతికమైన ఆధారమేదియు కూడా చూడక

పోయినప్పటికి దేవుడు చెప్పిన దానికి అనుగుణముగా వారు పని చేసారు. **విశ్వాసమును బట్టి** (మోషే) **పస్కాను** లేక దానిని "ప్రారంభించెను" (ASV తర్జుమా సూచనలో ఇవ్వబడినట్లుగా). "ఉంచెను" అను మాట poieō ("చేయుటకు" లేక "చేయడానికి"), ఈ సందర్భములో దాని భావము "నియమించుటకు"[74] అను అర్థమును ఇవ్వగలదు. క్రియ పరిపూర్ణ కాలములో ఉన్నది, దాని అర్థము ఏమిటనగా పస్కా ప్రారంభించబడినది మరియు అప్పటినుండి నిరవధికముగా ఆచరింపబడుతూ ఉన్నది, అప్పటినుండి హెబ్రీ పత్రిక వ్రాయబడే సమయము వరకు ఆచరింపబడుతూనే ఉన్నది.

పస్కా అర్పణ మానవుని ఆలోచన నుండి రాలేదు. ఒక గొఱ్ఱెను వదించి, దాని **రక్తమును ప్రోక్షించుట**, మరియు దాని మాంసమును తినుటయు ఇశ్రాయేలీయుల ప్రథమ సంతానము తప్పించుటతో ఏ విధమైన స్పష్టమైన సంబంధము లేదు. మోషే దేవుని ఆజ్ఞ విషయములో ఆయన మాటలను స్వీకరించాడు. అతడు ప్రజలు ఏమి చేయాలో చెప్పాడు, మరియు **ప్రథమ సంతానము** వారియొక్క విధేయతతో కూడిన విశ్వాసమును బట్టి రక్షింపబడ్డారు. పస్కా పండుగ క్రీస్తు యొక్క బలిని సూచిస్తున్నది, క్రీస్తు మన "పస్కా"గా పిలువబడినాడు (వచనము 28; 1 కొరింథీయులకు 5:7).

ఒక "మరణ దూత" పాత నిబంధనలో ప్రస్తావించబడలేదు. నిర్గమకాండము 12:11-14లో ఏ "దూత" అనే ఆలోచన తెలియపరచబడలేదు; అక్కడ కనిపిస్తున్న నాశనము చేయువాడు లేక "సంహారకుడు" అనే మాట దేవుడైయున్నాడు. వచనము 13 ఇలాగు చెప్పుచున్నది, "... ఆ రక్తమును నేను చూచినప్పుడు, నేను నిన్ను దాటి పోవుదును ... ." నిర్గమకాండము 12:23 ఒక "సంహారకుడు" అనే మాట అది స్పష్టముగా దేవునికి సంబంధించినది కాదనే అభిప్రాయాన్ని తెలియజేస్తున్నది. దేవుడు ఏదైనా చేయడానికి ఆయన తన యొక్క సముఖములో వశించు దూతలకు చేయమని చెప్పగలడు (ఆదికాండము 22:15-18). ఐగుప్తునకు మరణము సంభవిస్తున్నప్పుడు, ఇశ్రాయేలీయులు పరిపూర్ణమైన భద్రతతో భోజనము తింటూ ఉన్నారు. వారి **విశ్వాసమును బట్టి** వారు తప్పించబడ్డారు (వచనములు 28, 29).

ప్రజలందరు భోజనము చేసిన వెనువెంటనే, దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళడానికి ఫరో దగ్గర నుండి ఆజ్ఞ వెలువడింది (నిర్గమకాండము 12:29-32). తదనంతరము ప్రజలందరు **ఎఱ్ఱ సముద్రము** దగ్గరకు చేరుకున్నారు (వచనము 29), దానికి హెబ్రీ భాషలో అక్షరార్థముగా "Sea of Reeds" (రెల్లు మొక్కల సముద్రము) ఆ మాటల సముదాయము క్రమముగా ఎఱ్ఱ సముద్రము అని LXX సెప్టుజెంట్[75]లో మార్పుచెందినది. ఫరో సైన్యము ఇశ్రాయేలీయులను కలుసుకొనినప్పుడు, వారి యొక్క నాశనము తప్పనిసరి అనిపించింది - మరల దేవుడు తన రక్షణ అనుగ్రహించునంతవరకు (నిర్గమకాండము 14:10-14).

దేవుడు సముద్ర జలమును **ఆరిన నేలగా** చేసాడు (నిర్గమకాండము 14:16). ప్రజల యొక్క విశ్వాసము బలహీనముగా ఉన్నప్పటికి, వారు ఇంకను సముద్రము గుండా ఆరిన నేల మీద నడిచినట్లు నడిచారు. దేవుడు వారిని ముందుకు సాగి పొమ్మని ఆజ్ఞాపించినందున, వారు విశ్వాసమును బట్టి ఆ విధముగానే చేసారు. విశ్వాసము ద్వారా వారు **ఆ మార్గము గుండా ప్రయాణము** చేస్తూ వారు దేవుడనుగ్రహించు విడుదలను గురించి తెలుసుకున్నారు. వారి విశ్వాసము వలన రక్షింపబడి ఆ దినమున విడుదల పొందియున్నారు, అదే

సమయములో, ప్రతి **ఐగుప్తు** సైనికుడు **నీళ్ళలో** మునిగి చనిపోవడము కళ్ళారా చూసారు (నిర్గమకాండము 14:28, 30), ఐగుప్తీయులు మాత్రము ఆ దృశ్యము చూస్తూ నడిచారు; వారు సముద్రములో ఏర్పడిన ఆ రహదారిని చూడగలిగారు. అతినమ్మకంగల రూపంలో, దేవుని దగ్గర నుండి ఒక్క మాట కూడా లేకుండానే, వారు ముందుకు సాగిపోయారు; ఆ విధముగానే, వారు ఏమి చేయవలసియున్నదో దాని మీద నిజమైన విశ్వాసము లేకుండా ఉన్నారు. సహజమైన ఫలితము కొరకు ఎదురు చూస్తున్నారు: వారందరు నీటిలో మునిగి పోయారు.

### ఇశ్రాయేలు మరియు రాహాబు యొక్క విశ్వాసము (11:30, 31)

**[30]విశ్వాసమును బట్టి యేడు దినములవరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను. [31]విశ్వాసమునుబట్టి రాహాబను వేశ్య వేగులవారిని సమాధానముగా చేర్చుకొని నందున అవిధేయులతో పాటు నశింపకపోయెను.**

**వచనము 30.** ఇశ్రాయేలీయుల యొక్క **విశ్వాసము** వాగ్దాన భూమిని జయించడానికి సంబంధించిన గొప్ప అనుభవాలతో పునరుద్ఘాటించబడినది. దేవుడు ఆజ్ఞాపించిన దానిని చేయుటకు ఇశ్రాయేలీయులందరు విశ్వాసమునందు ఏకత్వముగలవారై కలిసి సాధించిన ఇశ్రాయేలీయుల దేశమును గురించి ఈ ఘటన ప్రతిబింబించినది.

హెబ్రీ. 11:29–38లోని భావాన్ని ఆలోచన చేసే విధానములో ఈ వృత్తాంతము అత్యంత సుందరమైనదిగా మరియు హెబ్రీ పత్రికలోని హృదయాలను కదిలించే పాఠ్య భాగముగా గుర్తించబడియున్నది. అది మనకు "ఒక వక్తిని విశ్వాసముతో అన్ని వేళల ముందుకు నడిపిస్తుంది, లోక సంబంధమైన ఆడంభరాలకు వెనుదిరిగే పరిస్థితికి ఎన్నడు అనుమతించదు."[76]

29వ వచనము మీద ఆధారపడి మన పాఠ్యాంశము ఒక గొప్ప వ్యత్యాసమును అందిస్తున్నది. ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యగుండా నడిచిపోయారు మరియు వారు మరణము నుండి తప్పించుకున్నారు, ఐగుప్తీయులైతే నీటిలో మునిగిపోయి ఉన్నారని గ్రంథకర్త వాస్తవాన్ని సూచిస్తున్నాడు. ఈ సంఘటన ఇశ్రాయేలీయుల చరిత్రలో ఒక జాతీయ ఇతిహాసముగా ఉన్నది; కొన్ని సంవత్సరముల తర్వాత కీర్తనలలో జ్ఞాపకము చేసుకొనబడినది (కీర్తనలు 78:13; 135:8, 9; 136:10–15).

రెండవ వ్యత్యాసమును గురించిన వృత్తాంతము, విశ్వాసముతో యెరికో చుట్టూ ప్రదక్షిణము చేసిన నీతిమంతులకు మరియు యెరికో **వినాశనములో** నశించిపోయిన అవిశ్వాసులకు మధ్య చూపించబడినది (వచనములు 30, 31). నడవడము మరియు కేకలు వేయడము వలన ఏ విధముగాను కోట గోడలు పడగొట్టబడవు అనే దానికన్నా చిలకరించబడిన రక్తము ప్రథమ సంతానము యొక్క జీవితాలను సంరక్షింపగలిగి ఉంటుంది. ఏది ఏమైనప్పటికి, విశ్వాసము వలన ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞకు విధేయులయ్యారు, మరియు ఆయన వారికి చేస్తానని వాగ్దానము చేసినట్లుగా ఆయన వారిని దీవించాడు.

విశ్వాసము **బట్టి యెరికో గోడలు పడిపోయాయి** – ఒక విధేయతతో కూడిన విశ్వాసము వలన, ఇశ్రాయేలు ప్రజలు ప్రదక్షిణల సంఖ్యతో నిమిత్తము లేకుండా యెరికో గోడలు

పడిపోవడానికి కారణమయింది. సైనిక పటాలము ఒక బ్రిడ్జి మీద నుండి దాటుతున్నప్పుడు పుట్టుకున్న పాద ధ్వనులు, వారి భారము వలన బ్రిడ్జి కదిలించబడి పడిపోవడము వాస్తవమై యుండవచ్చును, కాని ప్రదక్షణము మరియు పాద ఘట్టముల ఒత్తిడి వలన, గోడ చుట్టు నడవడము వలన గోడలు కూలవు (యెహోషువ 6).

అపొస్తలుల కార్యములు 21:38లో పేర్కొనబడిన ఒక తిరుగుబాటు దారుడైన ఐగుప్తీయుడు యెరూషలేము గోడలు ఆయన మాట వలన పడగొట్టబడ్డాయి, కాని వారు పడగొట్టలేదు[77] అని చెప్పాడు. అది శక్తివంతమైన సైనికుల ఆయుధముల వలన కాదు, గాని దేవుని యందలి విశ్వాసము వలన మాత్రమే ఇశ్రాయేలు మనుష్యులు యెరికో గోడల చుట్టూ ఏడు రోజులు గొప్ప శబ్దము చేస్తూ తిరుగుట వలన వారి విశ్వాసమును బట్టి కోట గోడలు కూలిపోవడానికి కారణమైనది (యెహోషువ 6:1-5; 12-20). ఆ పట్టణ నివాసులు **ఏడు రోజులు** ఇశ్రాయేలీయులు ఆ పట్టణము చుట్టూ నడుస్తూ ఉన్నప్పుడు వారు దూషిస్తూన్నప్పుడు, ఏమి సంభవించాలని వారి ఆలోచన దృక్పథమైయున్నదో అది వారి యొక్క విశ్వాసము వలన ద్విగుణీకృతమైనది. యెరికో మీద యుద్ధ విజయము చెడ్డ వారైన విగ్రహారాధికుల దోషము ఆ సమయములో సంపూర్తియైయున్నదని, వాగ్దాన భూమి వారి చేతులలోనుండి ఇశ్రాయేలీయులు స్వాధీనము చేసుకొనడానికి దేవుని యొక్క ఆమోద ముద్ర వారికి వేయబడినదని ఋజువు పరుస్తున్నది (ఆదికాండము 15:13-16).

యెరికో మీద విజయము ఇశ్రాయేలు సమాజమంతటికి గొప్ప ప్రోత్సాహము నిచ్చిది. బలమైన గోడలతోను, శక్తివంతమైన యోధులతోను, దైవ సంబంధమైన సహాయము[78] లేకుండా ఉన్నట్లయితే వారి నుండి తప్పించుకోలేరు. కననాలోని లోయలను వశపరచుకొనుటకు ముందు యెరికో సైనిక స్థావరాలను జయించాలి. గోడలు కూలి పోవడముతో, ఇశ్రాయేలీయులు సాగిపోయి దేశమంతటిని జయించడానికి తగినంత విశ్వాసమును కలిగియుండాలి.

**వచనము 31. రాహాబు వేశ్య** ఇశ్రాయేలీయుల వేగుల వారి ముందు తన **విశ్వాసమును** ఒప్పుకున్నది. ఆ విశ్వాసము ఎవరో మరొక వ్యక్తి చెప్పిన సమాచారమునుబట్టి మాత్రమే కలిగినది, కాని ఆమె దేవుడైన యెహోవా “పైన ఆకాశమందును క్రింది భూమియందును” దేవుడే అని నమ్మెను (యెహోషువ 2:8-11; 6:22-25). ఆమె చెప్పిన వాఙ్మూలము యెరికో ప్రజలందరి వలన సాధారణముగా నమ్మబడుతున్న నమ్మకానికి విరుద్ధముగా ఉన్నది. ఆమె యొక్క విశ్వాసము వేగుల వారిని దాచడానికి మరియు కాపాడడానికి మరియు వారిని మరో మార్గమున పంపించుటకు అబద్ధమాడడానికి దారితీసినది; ఆ విశ్వాసమువలన ఆమె కుటుంబము రక్షింపబడినది, మరియు అది ఆమె యొక్క విమోచనమునకు నడిపించినది. యెరికో ప్రజల అవిధేయత వారి యొక్క వినాశనానికి దారితీసినది. ఆ విధమైన విశ్వాసము వలన ఆమె జీవితము మారిపోయినది, ఆది విధేయత చేత, ఆమె నీతిమంతురాలుగా తీర్చబడినది (యాకోబు 2:25). తదనంతర కాలములో రాహాబు శల్మాను భార్యయైనది మరియు ఆమె బోయాజుకు తల్లి, బోయాజు ఓబేదుకు తండ్రి, ఓబేదు యెష్షయికి తండ్రి అందుచేత ఆమె రాజైన దావీదుకు ముని- ముని- పితామహురాలైనది, మరియు తుదకు ఆమె మెస్సీయ యొక్క వంశావళికి చెందిన పితరురాలైనది (మత్తయి 1:5, 6). మిగిలిన యెరికోలోని ప్రజలు దేవుడు ఇశ్రాయేలీయులకు తోడైయున్నాడను సమాచారమును

నమ్మలేదు; అందుకు ఫలితముగా వారు నశించారు.

## విజయులైన నాయకులు మరియు శ్రమను అనుభవించుచున్న నాయకుల యొక్క విశ్వాసము (11:32-38)

**[32]ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సమ్సోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు, ప్రవక్తలను గూర్చియు వివరించుటకు సమయము చాలదు. [33]వారు విశ్వాసముద్వారా రాజ్యములను జయించిరి; నీతికార్యములను జరిగించిరి; వాగ్దానములను పొందిరి; సింహముల నోళ్ళను మూసిరి; [34]అగ్ని బలమును చల్లార్చిరి; ఖడ్గధారను తప్పించుకొనిరి; బలహీనులుగా ఉండి బలపరచబడిరి; యుద్ధములో పరాక్రమశాలులైరి; అన్యుల సేనలను పారదోలిరి. [35]స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానమువలన మరల పొందిరి. కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతనపెట్టబడిరి. [36]మరికొందరు తిరస్కారములను కొరడాదెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి. [37]రాళ్ళతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి, [38]గొఱ్ఱెచర్మములను మేక చర్మములను వేసికొని, దరిద్రులైయుండి శ్రమపడి హింసపొందుచు, అడవులలోను కొండలమీదను గుహలలోను సొరంగములలోను తిరుగులాడుచు సంచరించిరి. అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు.**

పాత నిబంధన నాయకులు 32వ వచనము ప్రారంభములో మూడు సమూహములుగా కనిపిస్తూ ఉన్నారు. మొదటి వర్గము సైనిక విజయాలను సాధించిన విజయులు లేక వరుస ప్రమాదములనుండి విడిపించబడియున్న నాయకులను పేర్కొనుచున్నది (వచనములు 32-34). రెండవ వర్గము శ్రమ నొందుచున్న నాయకులకు చెందియున్నది (వచనములు 35-38). మూడవ వర్గముగా ముగింపునిస్తున్న వివరణ (వచనములు 39, 40), యుగములన్నింటను[79] విశ్వాసులైన వారందరిని కలిసికట్టుగా కలుపుకొని ఒక సమూహముగా ఏర్పడుచున్నది. క్రీస్తు సంఘము లేకుండా వీరెవరూ కూడా "పరిపూర్ణులుగా చేయబడి" యుండలేరు. వారికైనను మరియు మనకైనను మన ప్రభువైన క్రీస్తు ద్వారా విజయము సాధింపబడి ఉంటాది.

**వచనము 32**. దైవ సహాయముతో జయించిన రాజ్యాలు, వాటిని గూర్చిన అంతర్భావమును మనము ఆలోచించినట్లయితే, అవినీతిపరులు జయింపబడియున్నారు మరియు నాశనము గావించబడియున్నారు (వచనములు 32-38). ఇక్కడ వివరించబడుతున్న హెబ్రీ చరిత్ర నుండి ప్రతి అంశము నుండి గొప్ప పాఠములు దొరుకుతాయి. ఈ వృత్తాంతము ఒక గొప్ప దేశ భక్తిని గురించిన ప్రసంగము యొక్క భాగమైయుండి ఏ యొక్క ఇశ్రాయేలు బిడ్డ చేతనైన వల్లించబడుతూ ఉండగలదు.

రచయిత ఎంపిక చేసి వ్రాసిన మాటలు అవి ఒక బోధకుని చేత ఉపయోగించబడి యుంటాయి, **ఇకను ఏమి చెప్పుదును?** మరియు **వివరించుటకు సమయము చాలదు.** వ్రాయుటకు సమయము కాదు, స్థలము నిషేధింపదగియున్నది. సమయము చాలని ఒక ప్రసంగమును గూర్చి ప్రస్తావిస్తున్నాము.

పరిశుద్ధ గ్రంథము విశ్వాసమును గురించిన ఆశ్చర్యకరమైన ఉదాహరణలతో

నిండియున్నది – చాలా ఉదాహరణలు, వాస్తవానికి రచయిత తనకు అందుబాటులో ఉన్న వాటినన్నింటిని ఉపయోగించగలిగియుండలేదు. వాటన్నిటి అవసరత అతనికి ఉండదు. ఆ పత్రికను అందుకోబోయే గ్రహితలైన ప్రతి ఒక్కరికి తెలియబడిన వ్యక్తుల పేర్లు, వారు జరిగించిన కార్యాలను వరుస క్రమములో పొందుపరిచి వివరిస్తారు. ఆ వివరణలో కొన్ని లేఖనములలో పేరుకొనబడని ప్రజలను గూర్చి సూచిస్తుంది. ఈ పాఠము మీద ఆధారపడి నిత్యత్వములో వారిని మనము పరిచయము చేసుకొను పర్యంతము వాటిని భద్రపరచగలము. రచయిత ఎక్కువ సంగతులను చెప్పుటకు ఇష్టపడటలేదు గనుక వివరణలతో కూడిన జాబితాలో నుండి అనవసరమైన వివరాలను తీసివేసియున్నాడు.

పాఠ్యాంశములో ఆరుగురు ప్రాముఖ్యమైన వ్యక్తుల పేర్లు న్యాయాధిపతులు, 1 మరియు 2 రాజుల గ్రంథములనుండి ఇవ్వబడ్డాయి. ఇవి మూడు జతల వర్గాలుగా చేయబడ్డాయి, ప్రతి జోడిలోని వ్యక్తి కాలక్రమనుసారమైన పద్ధతిలో పరాజయము పొందిన వారిని సూచించుచున్నాడు: **గిద్యోనుకు** ముందు **బారాకు** ఇశ్రాయేలీయులను నడిపించాడు, **యెప్తా సంసోనుకు ముందున్నాడు,** మరియు **సమూయేలు** యొక్క సేవ, **దావీదును** అభిషేకించడముతో చివరి దశకు వచ్చినది. ఈ మూడు పేరులు మూడు వర్గాలకు ప్రాతినిధ్యము వహిస్తున్నాయి: న్యాయాధిపతులు, ఒక రాజు మరియు తరువాత ఒక **ప్రవక్త.**

మొదటి వ్యక్తి గిద్యోనుగా పిలువబడియున్నాడు, (న్యాయాధిపతులు 6:11–8:32), అతడు ఐదవ న్యాయాధిపతి మరియు విశ్వాసము చేత మిద్యానీయులను జయించాడు. గిద్యోను సైన్యము మూడు వందల మంది ఉండి, వారు అ సంఖ్యాకమైన పెద్ద సైన్యాన్ని, కనీస పక్షమున 135,000 మిద్యాను సైనికులను ఎదుర్కొన్నారు (న్యాయాధిపతులు 7:6; 8:10).

బారాకు (న్యాయాధిపతులు 4:1–5:31) మరియు అతని పదివేల మంది మనుష్యులు, తొమ్మిది వందల ఇనుప రథములు కలిగిన మరియు ఇశ్రాయేలీయుల కన్న అతి పెద్ద సైన్యము గల కనానీయులను ఓడించారు. ఆ యుద్ధములో కనానీయుల సైన్యాధ్యక్షుడైన సిసేరా చంపబడ్డాడు – కాని అధిపతియైన బారాకు చేత కాదు, ఎందుకనగా ప్రారంభములో ప్రవక్త్రి దెబోరా యొక్క సలహాను అతడు అనుసరించలేదు. ఆమె ఇశ్రాయేలీయుల నాలుగవ న్యాయాధిపతి. సిసెరా ఒక స్త్రీ చేత వధించబడ్డాడు (న్యాయాధిపతులు 4:8, 9, 21). యుద్ధము కొరకు దెబోరా సలహా తీసుకోవడము గనుక బారాకు ఇష్టమైతే అతనికి దేవుని యందు విశ్వాసమున్నట్లుండేది ఎందుకంటే ఆమె దేవుని మార్గదర్శకత్వములోనే నాయకురాలు అయినది, అయితే అతని విశ్వాసం బలమైనదిగా ఉండవలసినంతగాలేదు. అంటే అతని విశ్వాసము ఉండవలసిన స్థాయిలో ఉండలేదు. అయినప్పటికి అతడు ఆ విజయము కొరకు పొందవలసిన గౌరవాన్ని పొందకపోయినప్పటికి, దేవుని యొక్క మరియు ఇశ్రాయేలీయుల[80] యొక్క గౌరవ ఘనతల కొరకు అతడు ఇంకనూ సైన్యాన్ని యుద్ధములోనికి నడిపించాడు.

సంసోను (న్యాయాధిపతులు 13:24–16:31). ఇశ్రాయేలీయుల పదమూడవ న్యాయాధిపతి పుట్టినప్పటినుండి నాజీరు చేయబడనివాడై అనేక మంది ఫిలిష్తీయులను చంపాడు. సంసోను ఒక పాపిగా ఉన్నాడు కాని అతడు తన పాపముల నిమిత్తము హెబ్రీ గ్రంథకర్త చేత ఘనపర్చబడలేదు. సంసోను యొక్క అతి గొప్ప బలహీనత దైవరహితమైన స్త్రీ

వలన మోహింపబడియుండడము. చివరికి అతడు నూతన బలమును తిరిగి పొందుకొనుట చేత దేవుని వలన దీవించబడ్డాడు. కాని, ఫిలిష్తీయులతో పాటు తన ప్రాణాన్ని కూడ పోగొట్టుకున్నాడు. దేవుని యందున్న తన యొక్క విశ్వాసము అతనికి సామార్థ్యాన్నిచ్చి చివరి సారిగా బల ప్రదర్శన చేయాడానికి శక్తినిచ్చింది.

యెప్తా (న్యాయాధిపతులు 11:1–12:7), తొమ్మిదవ న్యాయాధిపతి (సంసోను వలె) విశ్వాసములో దేవునికి దూరముగా ఉన్నాడు. తన కుమార్తె విషయములో అనాలోచితమైన మ్రొక్కుబడి చేసాడు, కాని తాను యిచ్చిన మాటను నమ్మకంగా కాపాడుకున్నాడు. తొందరలో పలికినప్పటికి, అతని ఒట్టు (వాగ్దానము) విశ్వాసముతో చేసియున్నదే. అతడు స్పష్టముగా దేవునియందు విశ్వాసముంచి దేవుని ఎదుట తన ప్రమాణమును చేసియున్నాడు. మరియు దాని నుండి వెనుదిరుగలేదు. బహుశా అతని కుమార్తె మానవ బలిగా అర్పించబడి ఉండవచ్చును లేక కేవలము ఒక యోగినిగా తన జీవితమును సమర్పించుకొనెను (తన "కన్యత్వమును" గూర్చి విలపిస్తూ ఉండివుంటుంది న్యాయాధిపతులు 11:37). ఇది చర్చించవలసిన విషయముగా మిగిలియున్నది. ఒక చట్టబద్ధము కాని కుమారుడుగా, యెప్తాకు స్వాస్థ్యము లేదు, అయితే అతని కుమార్తె అతనికి వారసులను అందించి ఉన్నట్లైయితే తన వంశాన్ని నిలబెట్లుకుని ఉండియుండవచ్చును. ఈ కారణము చేత ఆమె నిరవధికమైన కన్యత్వము అత్యధికమైన శోకతప్తమైనది. దేవుడు సమయానుకూలమైన తన చిత్తానుసారముగా ఆ పరిస్థితులకు అనుగుణముగా నిర్ణయమును చేయడానికి, ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజును ఏర్పాటు చేసుకొనే వీలులేదు. యెప్తా అమ్మోనీయులను ఓడించాడు మరియు ఇశ్రాయేలీయులకు స్పష్టమైన శాంతిని కలుగజేసాడు, అతడు ఏర్పాటు చేసిన స్థిరమైన సమాధానము వలన అతని వెనుక వచ్చిన వారు దానిని కొంత కాలము అనుభవించారు.

దావీదు (1 సమూయేలు 16 – 2 సమూయేలు 24), ఇశ్రాయేలీయుల రెండవ రాజు ప్రతి బైబిలు పాఠకునికి ఒక సుప్రసిద్ధమై చారిత్రక కథనాన్ని విడిచిపెట్టడు. అతడు నీతి న్యాయములతో పరిపాలన చేయుటయందు శ్రద్ధగలవాడు మరియు తన చివరి కీర్తనలో ఆయన యొక్క నీతి న్యాయమునుబట్టి దేవునిని స్తుతించాడు అతడు చెప్పుచున్నది ఏమనగా, "దేవుడు మనుష్యులందరిని" "యథార్థముగా" పాలించుటయందు ఆనందించును (2 సమూయేలు 23:2–7). క్రీస్తు రాకకు దావీదు సాదృశ్యముగా ఉన్నాడు. అతని గొప్ప విశ్వాసము తన యొక్క ప్రవచన రూపకమైన కీర్తనల ద్వారా బయలుపరచబడినది; అతని యొక్క జీవితములోను, రచనలలోను మన ముందు జరుగబోవు సంగతులను ఛాయా రూపముగా చూస్తున్నాము. అవి యేసుక్రీస్తు యొక్క మరణము మరియు పునరుత్థానములలో నెరవేర్చబడినవి. ఆయన దేవుని యొక్క గొప్ప కుమారుడు. "దావీదుకు చూపిన విశ్వాస సంబంధమైన కృపలను ..." (యెషయా 55:3, 4) అనే మాటల సముదాయము క్రీస్తు యొక్క పునరుత్థానం వైపు చూపిస్తున్నది (అపొస్తలుల కార్యములు 13:32–35). దావీదు యొక్క విశ్వాసము అతని నైతిక బలహీనతను నిరుత్సాహపరిచేదానికన్నా ఎంతో ఎక్కువైనది. అందుచేత, నీతిమంతుడైన ఏ మనుష్యుడైన ఆ జాబితాలో చేర్చబడి ఉండడానికి తగినవాడో అలాగే దావీదు కూడా ఇక్కడున్న నీతిమంతుల జాబితాలో చేర్చబడడానికి సరిపోయినవాడు.

సమూయేలు (1 సమూయేలు 2:21–25:1) పదిహేనవ చివరి ఇశ్రాయేలీయుల

న్యాయాధిపతి, కాని అతడు ఒక ప్రవక్త కూడ. అతడు ఒక మంచి వ్యక్తి కాని అతనికి ముందున్న ఏలీ వలె అతని కుమారులకు తర్ఫీదు యిచ్చినవాడు కాదు లేక ప్రవక్తల వంశములో ఉంచుకోలేదు (1 సమూయేలు 3:12, 13; 8:1-7). కాబట్టి, ఏ వ్యక్తి కూడ అతని మరణము తర్వాత అతని సంతానముగాని, ఆ పదవిని చేపట్టలేదు. మందసము ఫిలిష్తీయుల మధ్య ఉన్నప్పటికి దేవుడు మీతో ఉన్నాడని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకము చేసినవాడు సమూయేలు. మందసము తిరిగి వచ్చినప్పుడు సమూయేలు "దానిని మరుగైన ప్రదేశములో ఉంచి ప్రజల యొక్క విశ్వాసము మరొకసారి దేవునిపై కాక దానిమీద ఉండునట్లు చేసాడు"[81] అతడు తన కుమారుల విషయములో తప్ప అన్ని విషయములలో విశ్వాస పరుడుగా ఉన్నాడు.

> ఈ యొక్క జాబితాలో పేరు పొందిన ప్రతి వ్యక్తిని పరిశీలన చేస్తే ఎంతో కొంత ఆత్మీయ లోపాన్ని కలిగియున్నారు. ఆ విషయాలను లేఖనాలలో భద్రపరచడము జరిగినది. వారు వారి ప్రజల కొరకు విజయాన్ని, సమాధానాన్ని మరియు న్యాయాన్ని సమకూర్చినప్పటికిని, విశ్వాస వీరులైన ఈ నాయకులు పాప దోషారోపణ కలిగియున్నారు:దేవుడు తన ఉద్దేశములను సాధారణమైన స్త్రీ పురుషుల ద్వారా నేరవేర్చుకున్నాడు, కాని ప్రతి ఒక్కరికి బలహీనతలు ఉన్నాయి, నోవహు త్రాగి మత్తుడైన్నాడు, అబ్రాహాము తన భార్యను గురించి అబద్ధమాడాడు, శారా హాగరు పట్ల నిర్దయగా వ్యవహరించింది (ఇంటి నుండి బయటకు వెళ్లగొట్టింది), ఇస్సాకు తన భార్యను గురించి అబద్ధమాడినాడు, యాకోబు అతని తండ్రిని మోసము చేసాడు, యోసేపు యౌవన వయస్సులో గుసగుసలాడేవాడు, మోషే ఐగుప్తీయుడిని చంపాడు మరియు మెరీబా జలముల యొద్ద దేవునికి అవిధేయుడైనాడు, ఇశ్రాయేలీయులు అనేక రకాలైన చెడ్డ క్రియలలో మునిగిపోయారు, రాహాబు మరియు సంసోను, వారి వ్యభిచార కారణమునుబట్టి ఇద్దరు దోషులైయ్యారు, బారాకు దెబొరా సహాయము లేకుండా యుద్ధమునకు వెళ్ళాడానికి అంగీకరించలేదు, యెఫ్తా తన జీవితములో దోపుడు గాని పాత్ర వహించాడు మరియు ఒక తెలివి తక్కువ మ్రొక్కుబడి మ్రొక్కుకున్నాడు, దావీదు బత్షెబాతో వ్యభిచారము చేసాడు మరియు సమూయేలు తన కుమారులను దేవునికి[82] విధేయులుగా చేయు విషయములో తప్పిపోయాడు.

ఈ పాపములన్నీ కేవలము దేవుని అత్యధికమైన కృపను చూపిస్తున్నాయి. ఈ ప్రజలు తప్పిదములు చేసినప్పటకి ఆయన వారి విశ్వాసమునుబట్టి వారిని గొప్ప నాయకులనుగా చేసాడు.

**వచనములు 33, 34.** హెబ్రీయుల చరిత్రలో ప్రత్యేకమైన వ్యక్తులను పేర్కొనడముతో పాటు, రచయిత దేవుని కొరకు గొప్ప కార్యములను జరిగించిన ఇతరులను కూడా సర్వ సాధారణముగా పేర్కొనడము జరిగినది. తొమ్మిది సహసకృత్యములు మరల మూడు జాబితాలుగా చేసి భద్రపరచడము జరిగినది. మొదటి జాబితా రాజ్యములను ఓడించి విజయాలు సాధించి, న్యాయమును స్థాపించుట, మరియు వాగ్దానములను స్వతంత్రించుకొనుట అను వాటితో సంబంధమున్న కార్యములను గురించి చెప్పడము జరిగినది. అన్య రాజ్యములు యొక్క అపజయము తరచుగా నెరవేర్చబడినది, వారు తక్కువ శక్తితో, ఉన్నప్పటికి విశ్వాసముతో యుద్ధము చేయడానికి కొనసాగుతున్నప్పుడు ఇశ్రాయేలీయులు దేవుని సహాయాన్ని పొందారు. ఈ విశ్వాస విజయులు నీతిగా జీవించడానికి నిర్ణయించుకొన్నారు అందుచేత అది వారి యొక్క దేవుని స్వభావాన్ని వారి

జీవితాలలో ప్రతిబింబింపజేసారు (వచనములు 33, 34).

రెండవ జాబితాలోని వర్గము శ్రమలను సహించిన వారికి సంబంధించినది (వచనములు 35, 36). విశ్వాసముగలిగి దేవునిని వెంబడించువారు గొప్ప హింసను ఎదుర్కొన్నారు. అయినప్పటికి వారు శ్రమను అధిగమించారు. మూడవ జాబితాకు చెందిన వర్గము కూడా ఎంతో భాదను సహించిన వారి వలె వివరించబడియున్నారు, కాని వారు కూడా అదేవిధముగా అద్భుతకరమైన విడుదలను అనుభవ పూర్వాకముగా అనుభవించారు (వచనములు 37, 38).[83]

వీరికి మరియు మిగిలిన ఇతరులకు ఆరోపించబడిన వివిధరకములైన కార్యములు గొప్ప ప్రాముఖ్యతను కలిగియున్నాయి, ఎందుకనగా వారు వాటిని **విశ్వాసము వలన** సాధించారు (వచనము 33).[84] కొందరు విశ్వాసము గల వ్యక్తులు **రాజ్యములను జయించారు.** ఇంతకు ముందే రచయిత తెలియజేసిన పేర్లు గలిగిన గిద్యోను, బారాకు, యెఫ్తా మరియు సంసోను వంటి కొందరు వ్యక్తులు చేత అటువంటి విజయాలు సాధించబడినవి. మిగిలిన వారు **నీతి కార్యములను జరిగించారు.** ఈ విజయాలను గురించి లేఖనానుసారముగా పరిశీస్తే ప్రజా నాయకులైన సమూయేలు (1 సమూయేలు 12:1–5) మరియు దావీదు వంటి వారు తమ పట్టుదలతో కార్యములను చక్కగా నిర్వహించారని తెలియుచున్నది, మరియు దావీదు "... తన జనులనందరిని నీతి న్యాయములను బట్టి యేలు చుండెను" (2 సమూయేలు 8:15).

**వాగ్దానములు పొందియున్నారు** అనగా బహుశా దేవుని యొక్క కొన్ని వాగ్దానములు వారి జీవిత కాలములోనే నేరవేర్చబడియున్నాయి అని అర్థమై యుండవచ్చును. ధర్మశాస్త్రము క్రిందనున్న వారు, "ఆ వాగ్దానముల ఫలము అనుబవింపక పోయినను" మరియు "మీరు వాగ్దాన ఫలము అనుభవించలేదు" అని హెబ్రీయులకు 11:13, 39 తెలియజేయుచున్నది; ఏ విధముగా చెప్పినప్పటికిని, పరస్పర విరుద్ధమైన సమస్య ఏమిలేదు. ఈ రెండు వచనములు రెండు వేవేరు వాగ్దానములను మనకు చూచిస్తున్నాయి, క్రీస్తునందు మనకు వాగ్దానము చేయబడిన కడపటి ఆశీర్వాదము కూడా దీనిలో మిలితమై యున్నది. పురుషులు మరియు స్త్రీల యొక్క విశ్వాసమునుబట్టి నిశ్చయముగా పాత నిబంధనలోని ఇతర విధములైన "వాగ్దానములను పొందియున్నారు." యెహోషువ నాయకత్వములో ప్రజలు ఉన్నప్పుడు, దేవుడు తన ప్రజల కిచ్చిన మాట ప్రకారముగా, వారికి కనాను ఇచ్చాడు, మరియు దేవుడు వారికి వాగ్దానము చేసిన "దేశమంతయు" అప్పగించాడు (యెహోషువ 21:43). రాజైన సన్హెరీబు యెరూషలేము మీద దండ యాత్ర చేసి దానిని నాశనము చేయవలెనని తలంపు కలిగియుండగా దాని నుండి యెరూషలేము విడుదల పొందుటను యెషయా చూచియున్నాడు (2 రాజులు 19). దానియేలు బబులోను చెర యొక్క అంతమును చూసియున్నాడు. దేవుడు మెస్సీయను పంపించుటను గురించిన వాగ్దానములను ఆయన యందు విశ్వాసముగలవారు నమ్మారు, ఇప్పటికి వారు చూడడానికి బ్రతికియుంటామనే ఆశ లేకపోయినప్పటికి ఆయన వాగ్దానములయందు విశ్వాసముంచారు. దేవుని వాగ్దానములను గురించిన చివరి నెరవేర్పును హెబ్రీయులకు 11:35లో, నిత్యత్వమును గురించి "మరి శ్రేష్ఠమైన పునరుత్థానము" అనే మాటలో కనిపిస్తుంది.

**సింహముల నోళ్ళను ముయించిన** విశ్వాసులైన వ్యక్తులను గురించి కూడా ఇక్కడ చెప్పబడినది. ఈ విషయములో సంసోను (న్యాయాధిపతులు 14:6లో, అతని కథ 13 నుండి

16 అధ్యాయములలో చెప్పబడినది) మరియు దావీదు (1 సమూయేలు 17:34, 35) కూడా చేర్చబడియున్నాడు. ప్రత్యేకముగా, దానియేలును గురించి ఆలోచిస్తాము. ఆయన విషయములో, దానియేలు విశ్వాసమునుబట్టి దేవుడు అతనికి సహాయము చేయుటకు తన దూతను పంపి అతనిని సింహముల నోళ్ళ నుండి తప్పించాడు (దానియేలు 6:22).

మరి కొంతమంది విశ్వాసులను, **దేవుడు అగ్నిబలమును చల్లార్చి సంరక్షించాడు** (వచనము 34). ఇది దానియేలు 3వ అధ్యాయములోని షద్రకు, మేషకు మరియు అబెద్నగోల కథకు సరిగ్గా అన్వయించబడుతుంది. వారి యొక్క విశ్వాసము చాలా గొప్పదైయున్నది. ఎందుకంటే దేవుడు వారిని విడిపించుటకు కోరుకొనడని తెలిసినప్పటికి, వారు ఒక దేవతా విగ్రహము ఎదుట పూజించి దేవుని తిరస్కరించలేదు. ఇంకను అటువంటి సంఘటనలు, సందర్భాలు ఏవి ఉన్నాయో మనకు తెలియదు.

విశ్వాసులైన పలు నాయకులు **ఖడ్గ ధారను తప్పించుకొనిరి.** అలాగు పాత నిబంధనలో మరణము నుండి తప్పించుకొనిన వారిలో గోల్యాతు మీద విజయము సాధించి మరియు సౌలు నుండి తప్పించుకొని పారిపోయిన దావీదు చేర్చబడియున్నాడు (1 సమూయేలు 18:10, 11; 19:10). ఎలీయా యెజెబెలు విధించిన మరణ శిక్ష నుండి తప్పించుకున్నాడు (1 రాజులు 19:1–6), మరియు 2 రాజులు 6:18లో సిరియానులు అంధత్వము చేత మొత్తబడినప్పుడు ఏలీషా యెజెబెలు కుమారుడైన యెహోరామునుండి తప్పించబడి తన ప్రాణమును రక్షించుకున్నాడు (2 రాజులు 6:14–23, 31–33). ఎస్తేరు 4:13, 14 వాక్య భాగములో రాణియైన ఎస్తేరు మరియు దేవుని యొక్క ఏర్పాటునుబట్టి యూదులు రక్షింపబడియున్నారు అనే విషయాన్ని గురించి రచయిత ఈ విషయములో ఆలోచన చేస్తూ ఉండవచ్చును.

కొందరు **బలహీనులుగా ఉండి బలపరచబడిరి; యుద్ధములో పరాక్రమశాలులైరి; అన్యుల సేనలను పారద్రోలిరి**. ఈ వర్ణన రాజైన ఆహాబుకు అన్వయించదానికి సరిపోతుంది, “రెండు చిన్న మేకల మందలను” పోలి ఉంటుంది, మరియు అయినప్పటికిని శక్తిమంతులైన అరామీయులను ఓడించగలిగారు (1 రాజులు 20:27). బలహీనులైయుండి బలవంతులైన విశ్వాసులలో దావీదు బలవంతుడుగా చేయబడినాడు (1 సమూయేలు 17:49–51). అదే విధముగా బారాకు (న్యాయాధిపతులు 4:14). అదే విధముగా సంసోనును గురించి ఆలోచింపవచ్చును. అతడు ఒక దేవతా ఆలయమును సర్వ నాశనము చేయడానికి అపరిమితమైన శక్తిని పొందియున్నాడు మరియు ఇశ్రాయేలీలు బహు బలహీనులుగా ఉన్న కాలం తర్వాత ఒక బలమైన జనసమూహాముగా గుమికూడియున్న ఫిలిష్తీయులను కూలగొట్టి విస్తారమైన జనులను చంపగలిగాడు (న్యాయాధిపతులు 16:19–30).

లేఖనములలో నమోదు కాబడనటువంటి సంఘటనలు కూడా అదే విధముగా ఆ యొక్క వాక్య వివరణలో చేర్చబడియున్నవి. క్రీస్తు పూర్వము రెండవ శతాబ్దములో యూదామక్కాబీయుడు సిరియ దేశపు శక్తివంతమైన సైనికబలగాలను పారిపోయేలా చేసి యూదుల మీదనున్న దాస్యపు కాడిని పడద్రోసాడు. సిరియా (అరాము) రాజైన అంతియోకస్ ఎఫిఫనేస్ అధికారముతో గ్రీకు సంస్కృతిని మరియు మతాన్ని యూదులు అందరు అంగీకరించి, అవలంభించడానికి బలవంతముగా ప్రయత్నము చేయడము జరిగినది. యూదామక్కాబీయుడు అతిచిన్న సైన్యముతో సిరియా సైన్యము మీద ఒక

గొప్ప విజయాన్ని సాధించాడు. ఇది ఒక బైబిలు సంబంధమైన నమోదు చేయబడిన సందర్భాము[85] కాకపోయినప్పటికిని, ఇది వాస్తవముగా ఇశ్రాయేలు ప్రజలందరికి వారి చరిత్రలో బాగుగా తెలియబడినది, విజయము ద్వారా లభించిన విడుదల వలన వారు అతిశయాన్ని పొందియున్నారు.

ఈ అధ్యాయములో చెప్పబడిన వ్యక్తులందరు మరణమువరకు దేవునికి విశ్వాస పాత్రులుగా జీవించియున్నారు మరియు "దైవ అంగీకారాన్ని పొందియున్నారు" (వచనము 39a). వారు ఆత్మసంబంధమైన విధానములో బలమైన వ్యక్తులుగా రూపు దిద్దుకున్నారు – కొందరి జీవిత సందర్భాలలో శారీరకముగాను – దేవునియందు వారికున్న దృఢమైన విశ్వాసమునుబట్టి బలవంతులుగా చేయబడినారు.

**వచనము 35**. ఈ వాక్యము కథ యొక్క మరొక పార్శ్వమునుసరించి చెప్పడముతో ప్రారంభించబడుతున్నది: వారు ఎంతో విశ్వాసులైనప్పటికిని కొందరు గొప్ప హింసను అనుభవించారు. ఏది ఏమైనప్పటికి దేవుడు, తన జ్ఞానము చొప్పున నీతిమంతులైన, వారు పొందబోవు స్వాస్థ్యము కొరకు పునరుత్థానులైయుండుటకు ఎదురు చూచు ఋజువును వారికి సిద్ధపరిచాడు. కొంతమంది విషయములో **మృతులైనవారు** తిరిగి లేపబడిరి. అటువంటి రెండు అద్భుతములు ఏలియా ద్వారా చేయబడింది (1 రాజులు 17:17–24) మరియు ఎలీషా (2 రాజులు 4:18–37) ద్వారా కూడ జరిగించబడినవి. దుఃఖించుచున్న తల్లుల విశ్వాసముతో ప్రమేయము లేకుండ చనిపోయిన బిడ్డలకు మరల జీవమునిచ్చి యుండడము జరిగినది, ఇటువంటి పునరుత్థానము(లు) బహుశా సంభవింపకపోవచ్చును. క్రొత్త నిబంధనలోని **స్త్రీలు** మృతులలోనుండి పునరుత్థానము జరిగిన సంఘటనలలో ఏదో ఒక విధముగా సంబంధము కలిగియున్నారు. లూకా 7:11–17లో నాయీను గ్రామములో ఒక విధవరాలి కుమారుడు లేపబడిన ఒక సంగతి వ్రాయబడియున్నది (మార్కు 5:22–24, 35–42లో). యాయీరు అనువాని కుమార్తె కూడా మృతినుండి లేపబడినది (మత్తయి 9:18, 19, 24, 25; లూకా 8:41, 42, 49–56 కూడ చూడు). యోహాను 11:1–44లో లాజరు లేపబడుచున్నప్పుడు యేసుతో కూడ మరియ మరియు మార్తలు ఉన్నారు. అయినప్పటికి, మరణము తరువాత జీవితమును గురించి పాత నిబంధనలో కొంచెము తక్కువగా చెప్పబడినది. కాని చాలమంది యూదులు దానియందు విశ్వాసముంచారు. ఎంతోమంది జ్ఞానవంతులు చూడలేని విషయాలను సామాన్య ప్రజలు చూసారు.

వాక్య భాగంలో పేర్కొనబడిన వారిలో కొందరు **విడుదల పొంద నొల్లక యాతనపెట్టబడిరి.** ఇక్కడ వాడబడిన పదము (*tumpanizō,* "drum") ఒక సాగదీసిన జంతు చర్మము గుండ్రని చక్రము వంటి దానికి అతికించి తయారు చేసిన డ్రమ్ము వంటిదని సాధారణముగా అర్థమిచ్చుచున్నది. కాని ఈ సందర్భములోని యాతన అనే మాటకు ఒక చక్రము మీద ఒక వ్యక్తిని పరుండబెట్టి దానికి సాగదీసికట్టిన తర్వాత, ఆ వ్యక్తి కొట్టబడేవాడు అని అర్థమిచ్చుచున్నది, కొన్ని సందర్భాలలో తరచుగా చనిపోడము జరుగుతూ ఉండేది. యూదా శాస్త్రులలో ఒకడైన ఎలియాజరు విషయములో ఇలాగు సంభవించినది. మక్కాబీయుల కాలములో, అతనిని ఒక చక్రమునకు సాగదీసికట్టి చట్ట విరుద్ధమైన ఆహారమును రుచి చూడమని బలవంతపెట్టి చనిపోవు వరకు అతని కొట్టి చంపిరి. ఇక్కడ సాధారణముగా సూచిన సంఘటన దీనిని గురించి ఉండవచ్చు.[86] రెండు

నిబంధనల మధ్యకాలములో ఏడుగురు సహోదరులు పునరుత్థానమును గురించిన నిరీక్షణ విషయములో వారికున్న దృఢమైన నమ్మకము నిమిత్తమై అంగ విచ్ఛేదముగావించబడి మరణించారు.[87]

ఈ ప్రజలు దేవుని యందువారికున్న విశ్వాసమును విడిచిపెట్టలేదు, అలాగు చేసినట్లయితే వారికి విధించిన శిక్షలు, హింస నిలుపు చేయబడును; కాని దైవజనులుగా ఎంచబడిన ప్రజలకు అది చెల్లించడానికి ఎక్కువైన వెల అయియుంది. వారు **శ్రేష్ఠమైన పునరుత్థానమును** పొందగోరినందున ఆ విధమైన హింసలు పొందుటను సహించియున్నారు. ఈ "శ్రేష్ఠమైన పునరుత్థానము" ఏమిటి? మరణించిన వారందరి యొక్క పునరుత్థానమునకు వారు విశ్వాసముంచియున్నారా మరియు వారి యొక్క భూ సంబంధమైన జీవితాలను అనుభవించుటకు వారు విడిచిపెట్టబడాలనుకునే దానికన్నా దేవునితో కూడా నిత్యత్వములో ప్రవేశించుటకు సిద్ధపడియున్నారా? బహుశా కాబోలు. మనము హెబ్రీ క్రైస్తవులలో ఉన్న విశ్వాస రహస్యమును పరిశీలన చేసినట్లైతే, ఈ గ్రంథములో వివరించబడియున్న హెబ్రీ క్రైస్తవులు దీనికి విరుద్ధముగా వారి యొక్క విశ్వాసమును గురించి శ్రమననుభవించడానికి ఇష్టపడియుండనట్లుగా కనిపిస్తున్నది.

**వచనము 36.** సిలువ మీద యేసుకు జరిగినట్లుగా, దేవుని ప్రజలకు తరచుగా **తిరస్కారములు** సంభవించాయి (మత్తయి 27:41–44; మార్కు 15:31, 32; లూకా 23:35–39). ప్రజలందరి నుండి అవమానము వచ్చియున్నది మరియు తన స్వంత కుటుంబము నుండి అపహాస్యము వచ్చియున్నది, మరియు నిస్సందేహముగా దేవుని నామమునుబట్టి మాట్లాడ కూడదనియు అలాగు చేయుట మానవలెనని అతనికి బెదిరింపును అపహాస్యమును కలుగుచున్నదని యిర్మీయా పిర్యాదు చేయుచున్నాడు (యిర్మీయా 20:7–10). తదుపరి అతడు కొట్టబడి, చెరసాలలో ఉంచబడ్డాడు (యిర్మీయా 37:15). అటు తరువాత అతడు ఒక బురదగావున్న గోతిలో త్రోయబడి అక్కడనుండి ఎబెద్మెలెకు అను ఐతియోపియుని వలన విడిపించబడియున్నాడు (యిర్మీయా 38:6–13). యూదా పారంపర్యం ప్రకారము, యూదుల చేత ఐగుప్తులో యిర్మీయా రాళ్ళతో కొట్టబడ్డాడు (వచనము 37). యెహోయాదా కుమారుడైన జెకర్యా ప్రవక్త యూదా రాజైన యోవాషు చేత చంపింపబడ్డాడు (2 దినవృత్తాంతములు 24:20–22). ప్రభువుకు కూడా ఈ విధమైన అవమానకరమైన మరణము సంభవించినట్లుగా మత్తయి 23:37లో సూచించబడియున్నది. కొంతమంది హెబ్రీ క్రైస్తవులు కూడా ఈ విధమైన అవమానమును పొందియున్నట్లుగా బాహాటముగా కనిపిస్తున్నది (హెబ్రీయులకు 10:33; 13:13).

**కొరడా దెబ్బలు** ఒక చెక్క పిడికి అనేకమైన తెలు తాళ్ళుగాని ఇతర లోహపు తాళ్ళుగాని అతికించబడి ఉండేవి, వాటితో కొరడా దెబ్బలు కొట్టడానికి ఉపయోగించేవారు; ఆ చిల్లలకు లోహపు ముక్కలు గాని సీసపు గుండ్లుగాని తొడిగే వారు, అలా చేయడము వలన కొరడాతో కొట్టినప్పుడు అవి శిక్ష విధింపబడిన వ్యక్తి శరీరములోనికి దిగి మరల వెనుకకు లాగినప్పుడు శరీరమును చీల్చుకొని బయటకు వచ్చేవి. కొన్ని సమయాలలో చర్మము చీలుపోయి లోపలి అవయవములు బయటకు కనిపించేవి, మరియు కొందరైతే ఆ కొరడాల దెబ్బలకు చనిపోవడము జరుగుతూండేది. సుశిక్షితులైన కొరడా దెబ్బలు కొట్టేవారు, కొట్టే సమయాలలో చివరి దెబ్బలు పరిమితము చేయునప్పుడు ఉన్న సమయములో బాధితులు

తదుపరి కొంత దూరము ఒక సిలువను మోసేవారు.[88]

**బంధకములను ఖైదును** అనగా గొలుసులతో బంధించుట చెరసాలలో వేయబడుట అనేవి సాధారణముగా మతసంబంధమైన దురభిమానము గల బాధితులకు విరుద్ధముగా ఈ శిక్షలు విధించబడేవి (యిర్మీయా 37:4-21; 2 దినవృత్తాంతములు 16:7-10). దేవుని సమాచారమును తెలియజేసిన ప్రవక్తలలో ఒకడైన మీకాయాను చెరసాలలో బంధించారు (1 రాజులు 22:26, 27).

**వచనము 37.** రాళ్ళతో కొట్టబడిరి అనునది పాత నిబంధనలో అధికార పూర్వకంగా విధించు ముఖ్యమైన శిక్షను ప్రతిబింబింపచేస్తుంది (లేవీయకాండము 20:27; ద్వితీయోపదేశకాండము 21:21; యోహాను 8:3-5). యేసు యెరూషలేమును గురించి ప్రలాపించెను మరియు రాళ్లతో కొట్టబడిన దేవుని ప్రవక్తలను గురించి సూచించెను (మత్తయి 23:37; లూకా 13:34). యేసును వెంబడించుటకు మొదటి హతసాక్షియైన స్తెఫను క్రొత్తనిబంధన కాలములో అలాంటి మరణమును పొందాడు (అపొస్తలుల కార్యముల 7:58, 59).

కొంతమంది **రంపములతో కోయబడిరి**. దీని గురించైతే పాత నిబంధనలోగాని, అప్రమాణిక గ్రంథములలోగాని వాక్య ఆధారమైన వివరణ ఇవ్వబడలేదు; కాని ఒక ప్రాచుర్యము పొందిన సాంప్రదాయము ప్రకారము, మనష్షే పరిపాలన కాలములో ఇటువంటి శిక్ష యెషయాకు సంభవించడము జరిగింది. మనష్షే తదనంతర కాలములో తన యొక్క పాపమును గురించి పశ్చాత్తప్తుడై దేవునికి ప్రార్థన చేయగా దేవుని చేత క్షమించబడ్డాడు, మరియు తన సింహాసనము తనకు దక్కిన విషయమును మనము గుర్తు చేసుకొనవచ్చును (2 దినవృత్తాంతములు 33:9-13). చెప్పడానికి అతడు అటువంటి ఒక భయంకరమైన నేరము చేసిన నేరస్తుడేకాని తదుపరి అతడు క్షమించబడ్డాడు అనేది దేవుని యొక్క కృప ఎంత ఉన్నతమైనదో తెలియజేస్తున్నది.

**శోధింపబడిరి** అనే దానికి అర్థమేమిటంటే ఈ విశ్వాసులైన ప్రజలకు అటువంటి హింస నుండి తప్పించుకొనడానికి ఒక అవకాశము ఇవ్వబడినప్పటికిని వారు దానిని తిరస్కరించారు. దేవునియందు విశ్వాస ముంచిన వారికి ఇక్కడ ఆశీర్వాదకరమైన జీవితము ఉంటాది అనే దానికి బరోసా లేదు, కాని వెనువెంట వచ్చే జీవితములో "ప్రతిఫలమిచ్చే బహుమానము" ఉంటుంది (హెబ్రీయులకు 11:26; KJV). కొన్ని వ్రాత ప్రతులలో "శోధింపబడియున్నారు" అను మాట లేని ఆకారణము చేత RSV అనువాదములో అది వాడబడలేదు. వ్రాత ప్రతులలో అది కలుపబడి ఉంటే అది నకలు వ్రాసిన వాని తప్పిదము వలన కలిగియుండవచ్చును. "శోధింపబడిరి" అనే మాట *peirazō* నుండి వచ్చినది. అదే మాదిరిగా "రంపములతో కోయబడిరి" అనే మాటకు చాల దగ్గర పోలిక కలిగిన *prizō*[89] అను మాట నుండి అనువదింపబడియున్నది.

మరికొందరు **ఖడ్గము చేత చంపబడిరి.** తరతరాలలో దేవునియందు విశ్వాసము గలవారైయుండి అవమానించబడిన వారియొక్క సంఖ్య దేవునికి మాత్రమే తెలియును. ఒక విశ్వాస సమూహము వారి యొక్క విశ్వాసమునుబట్టి సంవత్సరముల తరబడి మరణించియున్నారు. ఈనాడు కూడా ప్రపంచములోని అనేక ప్రాంతాలలో ఉన్న క్రైస్తవులు నిరంతరము ఎడతెగకుండా అటువంటి అపాయమును ఎదుర్కొంటున్నారు మరియు

క్రీస్తునకు వారు చూపిస్తున్న భక్తి ప్రపత్తులనుబట్టి మరణ భయము వారికి కలుగుచున్నది. హెబ్రీయులకు 11 అధ్యాయము అప్పుడు మరియు ఇప్పుడు మిగిలియున్న విశ్వాసులైన క్రైస్తవులకు ఆదరణ, బలము, మరియు ప్రోత్సాహమును అందించుచున్నది.

ఇశ్రాయేలు రాజైన ఆహాబు పరిపాలన కాలములోనున్న అనేక మంది చంపబడ్డారు (1 రాజులు 19:10). యోషీయా ఒక గొప్ప యౌవనస్థుడైన రాజు ఫరోనెకో చేత చంపబడ్డాడు (2 రాజులు 23:29). బహుశా రచయిత ఆలోచనలు దోయేగు చేత చంపబడిన ఎనుబదియైదు దేవుని ప్రవక్తలను కూడా కలుపుకొని యుండవచ్చును (1 సమూయేలు 22:18). హతసాక్షులై ఎందరు మరణించారో వారందరిలో యిర్మీయా కూడ ఒకడై యుండి ఉండవచ్చును. (యిర్మీయా 26:14–16 ఇది యిర్మీయా కూడా ఆ విధముగానే హతసాక్షియై ఉండవచ్చునని తెలియజేయుచున్నది.) ఈ మరణాలకు అనుబంధము యూదా వ్యతిరేకుల బెదిరింపునకు వెరవక సబ్బాతు దినమున దేవుని ఆరాధించుటకు కూడిన యూదులను మక్కాబీయుల వ్యతిరేకులు[90] ఊచకోత కోసి చంపియున్న సంగతి మనము గుర్తుంచుకొనవలసియున్నాము. రాళ్ళు రువ్వి చంపడము మరియు ఇతర శ్రమలు పాత నిబంధనకు చెందిన ప్రమాణిక గ్రంథములో వివరించబడిన వ్యక్తుల మీదకు వచ్చియున్నవని తెలియజేయబడియున్నది. అయితే అదే విధమైన కథలు అప్రమాణిక గ్రంథములలో కూడ తెలియజేయబడియున్నవి. అటువంటి "నిగూఢమైన" పుస్తకాలు లేఖనములలో భాగము కాకున్నప్పటికి, వారి గాథలు యూదులకు తెలిసియున్నవి.

**గొఱ్ఱె చర్మములను** మరియు **మేక చర్మములను** ధరించుట అనేది, సమాజములో వారి పెదరికమునకు మరియు నీచముగా ఎంచబడిన వారనటుకు సూచనగా ఉన్నది. దావీదు, ఒక గొఱ్ఱెల కాపరిగా, గొఱ్ఱెలను మేపుటకు మాత్రమే యోగ్యతగలవాడైనందున అతడు నీచమైన వాడుగా ఎంచబడినాడు (1 సమూయేలు 17:15, 28, 34–36). ఈ పత్రికను అందుకొనిన చాలమంది గ్రహీతులు కూడా అదే విధముగా అతి పేదరిక వర్గానికి చెందినవారు. వారు తరచుగా సహాయము కావలసిన వారైయున్నారు, పౌలు సహాయమును సేకరించాడు (రోమీయులకు 15:26; గలతీయులకు 2:10).

తన ఇంటినుండి పంపివేయబడిన ఏలీయాకు "గొఱ్ఱె చర్మములు" అను వచన వివరణ సరిగా పోల్చబడియున్నది (1 రాజులు 17:3–9; 19:3–14; 2 రాజులు 1:8), అతని దుప్పటి గొఱ్ఱె బొచ్చుతో లేక అతను ధరించు వస్త్రము ఒక రకమైన గట్టి బొచ్చుతో తయారు చేయబడినది ప్రవక్తలు సాధారణముగా ముతకగా ఉన్న, వెంట్రుకలతో నేయబడిన వస్త్రములు ధరించెడివారు (జెకర్యా 13:4). **దరిద్రులు** (*hustereō*) అను దాని అర్థము "అవసరము చేత శ్రమ పొందుటకు" లేక "తక్కువ వాడుగా ఉండుటకు" అని తెలియజేయుచున్నది. వారు సమాజము నుండి వెలివేయబడినవారు, మరియు పురాతన మానవుడు జీవించినట్లు జీవించెడివారు అని అర్థమిచ్చుచున్నది.

**వచనము 38. అట్టి వారికి ఈ లోకము యోగ్యమైనది కాదు.** దేవుని విషయమై ఎవరైతే శ్రమనొందియున్నారో వారికి ఈ సమాజము యోగ్యమైనది కాదు లేక "విలువలేనిదిగా," వారికి ఎంచబడుతుంది అని తెలియజేస్తున్నది. విశ్వాస విజయులైన వ్యక్తులు లోకములో ఉన్న వారికన్నా అత్యున్నతమైన వారుగా ఉండియున్నారు, అంతే కాకుండ లోకములో ఉన్న సిరిసంపదలు మరియు గౌరవముకన్నా వారికి దేవునియందున్న భాగ్యమే మహా గొప్పది.

లోక సంబంధులైన వారు, దైవ సంబంధమైన విశ్వాసులతో పోల్చడానికి కూడా తగిన వారు కారు. ప్రవక్తలు ఇశ్రాయేలు ప్రజలను రక్షించడానికి వచ్చారు, కాని ఇశ్రాయేలీయులు వారిని చేర్చుకొనడము లేక వారి యొక్క సందేశాన్ని గాని వినక పోవుట వలన వారిని వారు అయోగ్యమైన వారుగా నిరూపించుకొన్నారు. ఈ లోకము ఎల్లప్పుడు ఉన్నతమైన గుణలక్షణములు కలిగిన వారిని తిరస్కరిస్తూనే ఉన్నది. హెబ్రీయులకు 11వ అధ్యాయములో పేర్కొనబడిన లేక ఉదాహరింపబడిన వారి గుణశీలము, లోక సంబంధులైన వారి మాటను విను వారి యొక్క మనసులలోని అంధకార సాదృశ్యమైన పాపముతో విభేదించుచున్నది.

లోక సంబంధమైన సమాజమును విడిచిపెట్టి, **భూమి లోపల బొరియల** (*opē*) లో, అనగా **గుహలలోను** లేక కొండలలోని పెద్ద గుహలలోను వారు నివసించారు. ఏలీయా యెజెబెలు నుండి పారిపోయి ఒక కొండ గుహలో కొంత కాలము దాక్కొన్నాడు (1 రాజులు 19:9). రాజైన అహాబు యొక్క గృహ నిర్వాహకుడైన ఓబద్యా యెజెబెలు యొక్క ఉగ్రతనుండి తప్పించి వంద మంది ప్రవక్తలను ఒక గుహలో దాచి వారిని పోషించి కాపాడియున్నాడు (1 రాజులు 18:4, 13). వెలివేయబడినవారుగా ఉండి, కుటుంబము యొక్క సహవాసమును పోగొట్టుకొని మరియు అదేవిధమైన మతసంబంధమైన నమ్మకము కలిగిన వారు కూడ కఠినమైన శ్రమలను పొందియున్నారు.

## విశ్వాసులందరి గురించిన సంగ్రహము (11:39, 40)

**39-40వీరందరు తమ విశ్వాసముద్వారా సాక్ష్యము పొందిన వారైనను మనము లేకుండ సంపూర్ణులుకాకుండు నిమిత్తము, దేవుడు మనకొరకు మరి శ్రేష్ఠమైనదానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దానఫలము అనుభవింపలేదు.**

**వచనములు 39-40. వీరందరు కొరకు,** లోక సంబంధమైన వస్తువులు మరియు కోరికలు కన్న అనుసరించడానికి శ్రేష్ఠమైన సంగతులు ఉంచబడియున్నవి. **వీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు** అనగా నెరవేర్చబడియున్న వాగ్దాన ఫలమైయున్న రాబోవుచున్న మెస్సీయను వారు పొందియుండలేదని తెలియజేయుచున్నది. క్రొత్త నిబంధన క్రింద ఏదైతే వాగ్దానము చేయబడియున్నదో దానిని పాత నిబంధన విశ్వాసులైన నాయకులెవరూ దానిని పొందియుండలేదు. Craig R. Koester ఈ విధముగా వివరణను ఇచ్చాడు,

> యేసు స్థాపించిన అతి శ్రేష్ఠమైన నిబంధన నేరుగా దేవుని యొద్దకు వచ్చు ప్రజలకు అవసరమైన శుద్ధికరణనను మరియు పరిశుద్ధపరచుటను చేయును (7:22; 8:6). ఈ పునాది మీద ఆధారపడి పరలోకపు యెరూషలేములో పొందబోవు దేవుని యొక్క వాగ్దానములన్నిటిని గురించిన పరిపూర్ణమైన వాస్తవ నెరవేర్పు కొరకు ప్రజలు ఎదురు చూడగలరు (12:22-24), అబ్రాహాము అతని వారసుల విశ్వాస యాత్ర ముగింపును ఆ పట్టణము తీసుకొనవచ్చు తెలియజేయుచున్నది (11:10, 16).[91]

ధర్మశాస్త్రమునకు విధేయులైన వారందరు క్రీస్తు యొక్క రెండవ రాకడ వరకు వేచియుండవలసిన వారైయున్నారు మరియు ఆయన ప్రాయశ్చిత్త కార్యముబట్టి ఆయన యందు మనకు దాచియుంచబడిన దాని పొందుకొనుటకు వేచిచూస్తున్నాము. పాత నిబంధన విశ్వాసమునకు చెందియున్న నాయకులు తదుపరి వాగ్దానమును వారు జీవించుచుండగా

పొందుకోలేదు. మనము ప్రస్తుత దైవ సంబంధమైన వాగ్దానములన్నియు నెరవేర్చబడిన యుగములో జీవిస్తూన్నాము. లోకాంతమున జరుగబోవు మృతుల పునరుత్థానము మాత్రమే మన వెనుక మిగిలియున్నది, అటు తర్వాత నిత్యత్వము వెంబడించును. హేబెలు మొదలుకొని 11వ అధ్యాయములో పేర్లు వ్రాయబడని వారు మరియు వ్రాయబడినవారు విశ్వాసమునుబట్టి దేవునివలన ప్రసిద్ధికెక్కారు. అది అన్నిటికన్న ఒక శ్రేష్ఠమైన ప్రతిఫలము అయివుంటాది. ధర్మశాస్త్రము క్రింద ఉన్న వారందరు అంతిమ రక్షణను పొందుతారని భరోసా ఇవ్వడమని దీని అర్థము కాదు. ధర్మశాస్త్రము క్రింద జీవించియున్న వారు కొందరు తర్వాత కాలములో దోషులుగా తీర్పు తీర్చబడియున్నారు (1 కొరింథీయులకు 10:5).

నూతనమైన మరియు **శ్రేష్ఠమైన** నిబంధన దాని వలన కలిగెడు అన్ని ఆశీర్వాదములు బహుశా కొంత శ్రేష్ఠమైనవైయుంటాయి. ధర్మశాస్త్రము క్రిందనున్న ప్రజలు, ప్రస్తుతము ఆయనను మనము ఎరిగియున్నట్లుగా క్రీస్తును గూర్చి వారు తెలుసుకొనియుండలేదు. మనము నిశ్చయముగా, శ్రేష్ఠమైన వాగ్దానమును, నిరీక్షణను, నమ్మకమును కలిగియున్నాము. ఇప్పుడు మనము క్రీస్తునందు కలిగియుండినట్లుగా వారికి నిరీక్షణతో కూడిన శ్రేష్ఠమైన రాజ్యము లేదు. ఈ పాఠ్యాంశము రచయిత ఆలోచన చేసిన విషయమైన "శ్రేష్ఠమైన" నూతన నిబంధన అనే వాస్తవము దగ్గరకు తిరిగి వచ్చుచున్నది.

**మనము లేకుండా పరిపూర్ణులుకాకుండు నిమిత్తము** అనగా రెండు నిబంధనల క్రిందనున్న విశ్వాసులందరును మహిమలో తుది ప్రతిఫలము లేక బహుమానము పొందుట కొరకు కలుసుకుంటారు. పాత నిబంధన క్రిందనున్న విశ్వాసులు లేకుండా దేవుని చేత విడుదల పొంది, విమోచింపబడిన విశ్వాసుల మొత్తము సంఖ్య పరిపూర్ణము కాదు. మనము వాస్తవానికి వారందరితో కలిసి విశ్వాసమునందు ఒకే ప్రజలము అయివున్నాము. "పరిపూర్ణులుగా చేయబడిన నీతిమంతుల యొక్క ఆత్మలతో మనము కలిసియుండి, ఎవరైతే ఒక గొప్ప విశ్వాసుల సమూహములో భాగమైయుండి," ఇప్పుడు ప్రస్తుతము సంఘములో జీవిస్తున్న వారందరితో కూడా కలిసి పరిపూర్ణులమై కొనిపోబడుదుమని హెబ్రీయులకు 12:23 తెలియజేయుచున్నది. పాత నిబంధనకు చెందియున్న పరిశుద్ధులు క్రీస్తునందు మనకు కలిగియున్న ఎంతో ఆశ్చర్యకరమైన ఆధికృతలను వారికి ఎన్నడును తెలియక పోయినప్పటికిని వారు దేవునియందు విశ్వాసము కలిగియున్నారు. Charles Wesley క్రింది కీర్తనకు మాటలు వ్రాస్తున్నప్పుడు అతడు నిజమైన భావమును కలిగియున్నాడు:

> ఇప్పుడు కూడా మనము విశ్వాసము చేత మన చేతులు కలుపుతున్నాము
> వారితో అనగా మనకు ముందు వెళ్ళిన వారు,
> మరియు శుభములతో రక్తానికి – బాగుగా ప్రోక్షింపబడిన బంధాలకు
> నిత్యత్వపు తీరము మీద.[92]

విశ్వాసములో మనకంటే ముందుగా వెళ్ళిన వారందరితో మనము ఉన్నాము. వారితో దృశ్యరూపముగా "నిత్యత్వపు తీరపు మీద" మనము కలుస్తాము.

పాత నిబంధన విశ్వాసులు బలులు అర్పించినప్పుడు దేవుడు వారి యొక్క పాపములను తీసివేసి యున్నప్పటికిని, వాస్తవానికి క్రీస్తు లేకుండ ఎవరును నిజముగా రక్షణ పొందలేరు (వచనము 40; రోమీయులకు 3:25, 26). పూర్వికులైన విశ్వాసులు ఆత్మీయమైన

భావములో క్రీస్తుతో ఐక్యమును పొందియున్నారు, ఇప్పుడు మనము ఉన్నట్లుగానే వారును ఉన్నారు; వారు లేనప్పటికిని, మరియు కలిగియుండనప్పటికిని, ఆయన రక్తము యొక్క పరిశుద్ధపరచు సార్థకత్వము లేకుండా పరిపూర్ణత సాధించియుండలేరు. పితరులు "మనము లేకుండా" పరిపూర్ణులు కాలేదు, మరియు "శ్రేష్ఠమైన దానిగా" ఏదైతే మనము ప్రస్తుతము దేవుని కృప వలన కలిగియున్నామో అది, దానిని వారు పొందియుండలేదని సత్య పూర్వకముగా చెప్పబడియున్నది అని చెప్పవచ్చును.

ధర్మశాస్త్రము క్రింద ప్రజలు, ఎన్నడును క్రీస్తు యొక్క రాజ్యమునకు దగ్గరగా వచ్చి యుండలేదు, వారు ఎరిగియున్న దానికి విశ్వాసులుగా ఉండియున్నారు, ఎంత ఎక్కువగా మనము విశ్వాసమును గట్టిగా పట్టుకొనియుండాలి! రచయిత తన యొక్క పాఠకులను బలవంతము చేయుచున్నాడు - మరియు ఈనాడు మనలను కూడా - మన ప్రభువును మరియు రక్షకుడునైన క్రీస్తుకు నమ్మకముగా నిలిచియుండుటకు.

## అదనపు అధ్యయనము కొరకు:
## హెబ్రీయులకు వ్రాసిన పత్రికలోని "సాక్ష్యము"

"సాక్ష్యము" అనే పదము *martureō* అనే పద రూపము నుండి భాషాంతరము చేయబడినది. ఒక క్రియ వాచకముగా, ఈ పదము "ఏదో సంభవిస్తున్న దానిని చూచుటకు" అను ఆధునిక భావమును కలిగియుండుట లేదు. ఈ నామ వాచకము ప్రాముఖ్యముగా "సాక్ష్యమిచ్చుచున్నవాడు" లేక "సాక్ష్యమును కలిగియున్నవాడు" అని అర్థమిచ్చుచున్నది. 11:2, 39 *martureō* నుండి "ఆమోదము పొందిరి" అనే మాట వచ్చింది. అదే మాట 11:4లో "సాక్ష్యము పొందెను (obtained witness)" మరియు 5వ వచనములో "సాక్ష్యము పొందెను (obtained testimony)" అను అర్థమును కలిగియున్నవి. KJV మరియు NIV అనువాదములలో అపొస్తలుల కార్యములు 22:20లో "హతసాక్షి" అను పదముగా అనువదించబడినది, మరియు ప్రకటన 2:13; 17:6లో అదే భావమును KJV కలిగియున్నది. ప్రారంభ క్రైస్తవ్యమునుండి ఈ అర్థమును పొందియున్నది.

యేసు యొక్క కార్యములకు లేఖనములు సాక్ష్యమునిచ్చుచున్నవి; మరియు ఆయన పునరుత్థానమునకు ప్రత్యేకమైన రీతిలో సాక్ష్యమునిచ్చుచున్నవి. ఈ సాక్ష్యము మనలను నిత్యజీవమునకు తీసుకొనిపోవు విశ్వాసమును అభివృద్ధిపర్చుకొనుటకు కావలసిన ప్రతి విషయమును మన కొరకు అందించుచున్నది.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11 అధ్యాయములో చెప్పబడియున్న విశ్వాసము యొక్క అద్భుతమైన లక్షణములు, పాత నిబంధనకు చెంది విశ్వాసపరులైన నాయకుల చేత పొందియున్న "సాక్ష్యము"నకు ఆరోపించబడిన గుణలక్షణములలో భాగముగా ఉన్నవి. హేబెలు, హనోకు మరియు నోవహులు దేవుని చేత వారికి సిద్ధపరచబడినది, అటువంటి యోగ్యత ప్రమాణము ("లేక సాక్ష్యము") అందువలన ఆయన కన్నుల యెదుట వారి యొక్క నీతిమంతత్వమునకు వారు అభయ ప్రధానము చేయబడియున్నారు. అబ్రాహాము, తన వ్యక్తిగత జీవితములో పరిపూర్ణతను సాధించు విషయములో పూర్ణ జ్ఞానముతో నీతిమంతుడుగా లేనప్పటికి "తాను చూడని విషయములను" గురించిన దేవుని మాటను అంగీకరించాడు (నోవహు చేసినట్లుగా; 11:7). అతడు వాటియందు పూర్తిగా

నమ్మకముంచాడు, అందునుబట్టి అతని యొక్క విశ్వాసము "నీతిగా ... ఎంచబడినది," లేక "అతనిని నీతిమంతుడుగా ... లెక్కించినది" (KJV; ఆదికాండము 15:6).

హెబ్రీయులకు 11:5లో హానోకుకు సంబంధించిన ప్రత్యక్ష సాక్ష్యము లేక ఋజువు ఇవ్వబడియున్నదేమనగా "అతడు దేవునిని సంతోషపర్చాడు" అని చెప్పుచున్నది. ఒక "సాక్ష్యము" మాటలతో సంబంధము లేకుండా పరలోక సంబంధమైన కార్యమువలన ఇవ్వబడుతుంది, కాని విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడిన ఒక వ్యక్తిని గురించి స్పష్టముగా ఎరుగుటకు, దాని ప్రభావమును గ్రహించుటకు ఖచ్చితమైన మాటలు అవసరమైయున్నవి. ఈ దినాలలో అనేకులు కోరేది కూడ అదే సత్యదూరము – చాల బలముగా దేవుని దగ్గర నుండి వారికి సాక్ష్యము ఉన్నదని వారు "అనుభూతి చెందుతారు." ఒక "సాక్ష్యము" లేక ఋజువు ఒక వ్యక్తిని గురించి ఇవ్వబడియున్నది అంటే సాధారణముగా ఒక ఖచ్చితమైన సమాచారము కావాలి అంతేకాని కేవలము ఒక "అనుభూతి" కాదని తెలియజేయుచున్నది.

## అన్వయము

### విశ్వాస స్వభావము (11:1)

హెబ్రీయులకు 11వ అధ్యాయమునుండి సేకరించిన నిర్వచనము ప్రకారము, "విశ్వాసము" పరిపూర్ణ నిశ్చయత (సంభవము) హద్దు మీద ఉన్న నమ్మకముయైయున్నది. "నీకు విశ్వాసమున్నది, కాని నాకు క్రియలున్నవి" అనేది కాదు. క్రైస్తవ్యము అనేది వాస్తవ చారిత్రక సంఘటనల మీద, అనేకములైన అద్భుత స్వాభావిక కార్యముల మీద ఆధారపడిన ఒక మతమైయున్నది. చారిత్రక వాస్తవాలు మన యొక్క విశ్వాసమునకు కావలసిన విషయాన్ని అందిస్తున్నాయి. ఇట్టి విశ్వాసము కలిగియుండుటకు కావలసిన వనరులను గురించి పౌలు రోమీయులకు 10:17లో రూఢిగా తెలియజేస్తూ ఇలాగు చెప్పుచున్నాడు, "వినుటవలన విశ్వాసము కలుగును, మరియు వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును." విశ్వాసము అనునది గతానికి సంబంధించిన సంఘటనల మీద ఆధారపడియున్నది. దేవుని వాక్యములో అది లికించబడి దాచబడియుండకపోయి ఉన్నట్లయితే, దానిని గురించి కొద్దిగానో లేక అసలు తెలుసుకోకుండనో మనం ఉండగలము. లేఖనములు అటువంటి విశ్వాసమును కలుగజేయుటకు కావలసిన ఋజువును సిద్ధపరుచుచున్నది అందువలన క్రైస్తవుడు దానిని కలిగియున్నాడు. ఒక బలమైన విశ్వాసముతో గలిబిలిగా ఉన్న లోకమును ప్రశాంతమైన అభయము కలిగి ఎదుర్కొందాము. "విశ్వాసము అనునది నిరీక్షించు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి ఉన్నవనుటకు ఋజువునైయున్నది" అని NIV 11:1లో తెలియజేబడింది. విశ్వాసము "మనము జయిస్తాము" అనే నిరీక్షణను కలిగియుంటుంది. "(దేవుడు) వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును" (ప్రకటన 21:4) అనే నిశ్చయత గల విశ్వాసమైయున్నది. బైబిలు సంబంధమైన విశ్వాసము ఏదనగా, మనము ఆయనను ప్రేమిస్తే ఆయన సమస్తమును సమాకూర్చి జరిగిస్తాడు (రోమీయులకు 8:28) అనే ఒక స్థిరమైన నమ్మకము కలిగియుండడమే.

విశ్వాసము మన కొరకు ఆశ్చర్యమైన కార్యములను చేస్తూ ఉన్నది. మనము విశ్వాసము

కలిగియున్నట్లయితే, మనము నమ్మాలి. మనము విశ్వాసము కలిగియున్నట్లయితే, పరలోకమును గురించి శ్రద్ధగా వెదుకుదుము. మనము విశ్వాసము కలిగియున్నట్లయితే, "... నేను నమ్మిన వానిని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయను కాపాడగలనని రూఢిగా నమ్ముకొనుచున్నాను" (2 తిమోతి 1:12) అని పౌలుతో పాటు మనము కూడ చెప్పగలము. విశ్వాసమును కలిగియుండుట అనేది సమర్పణ కలిగియుంటుంది. హెబ్రీయులకు 11వ అధ్యాయములో వివరించబడిన ప్రతి విశ్వాసి తన విశ్వాసమునకు సంబంధించి ఎంతో కొంత కార్యసాధన చేసియున్నారు. అనగా అతడు గాని ఆమెగాని వారి విశ్వాస సంబంధమైన కార్యములను జరిగించియున్నారు. ఆ సమర్పణనుబట్టి "... తాను వారి దేవుడనిపించుకోనుటకు దేవుడు వారిని గూర్చి సిగ్గుపడడు" (వచనము 16). ఆ సమర్పణను బట్టి, ఎవరైతే విశ్వాసము కలిగియున్నారో వారు ఒక "క్రైస్తవుడుగా" పిలువబడతాడు అనగా ఒక "ప్రభువు వర్గమునకు చెందినవాడు/పక్షస్థుడు" లేక "చిన్న క్రీస్తు"[93] అని అర్థము.

ఏ విధముగా ఒకవ్యక్తి అతడు చూడని వాటిని గురించి నిశ్చయతకు రాగలడు? "చూస్తున్నదే నమ్మబడుతూ ఉంటుంది" అనే మాటల భావము హెబ్రీ పత్రిక యొక్క ఆలోచన దృక్పథం కాదు. ఈ ఆలోచన కంటే మేలుగా "విశ్వసించునదే కనబడుతూ ఉంటుంది" అనేది ఈ పత్రిక యొక్క వాస్తవమైయున్నది. మనము చూడనిదేదైతే ఉన్నదో దానిని మనము నమ్ముతున్నాము, మరియు మన విశ్వాసమునుబట్టి ఆత్రుతతో ముందుగా మనము దానిని గురించి ఎదురు చూస్తూ ఉన్నాము. ఏమనప్పటికి, బైబిలు వివరించు విశ్వాసము ఇవ్వబడిన నిజాలనుబట్టి అది మరింత నిశ్చయమైనదిగా ఉంటూ, ఒకవ్యక్తి అంచకు ముందే వాటిని "చూడగలుగుతుంటాడు." మోషే "అదృశ్యమైన దానిని" చూడగలిగినాడు (వచనము 27). అబ్రాహాము "ఆ పట్టణము కొరకు ఎదురుచూస్తూ (ఉన్నాడు)" (వచనము 10). ఎందుచేతనంటే అతడు అది అక్కడ ఉన్నదని నమ్మాడు. దానిని అతడు "విశ్వాస నేత్రము"తో చూడగలిగియున్నాడు. దేవుడు అతనితో మాట్లాడియున్నప్పటి నుండి, దేవుడు కొంత స్థలములో ఉన్నాడు అనేది ఎరిగియున్నాడు; మనము "పరలోకము" అని పిలుస్తూ ఉన్న దానిలో దేవుడు నివసిస్తూన్నాడని అతడు భావించాడు. ఆక్రమములో అతని యొక్క విశ్వాసము ఋజువు నుండి వచ్చినదై అతనికి ప్రత్యక్షపర్చబడినది. నేనెప్పుడు టోక్యోకు వెళ్ళలేదు, కాని ఆ పట్టణము ఉనికి కలిగియున్నదని నమ్ముచున్నాను. దాని గురించి వార్తలలో వచ్చినది, దానిని చూచిన ప్రజలతో నేను మాట్లాడాను. నా చిన్నాన్న కుమారుడు అనేక సంవత్సరాలుగా జపానులో సేవకుడుగా ఉన్నాడు. అతనితో ఉన్న సహవాసమునుబట్టి నాకు నిశ్చయత కలిగినది, అందుచేత టోక్యోను గురించి అతడు చెప్పిన మాటను నేను అంగీకరించాను. ఎవరైతే సాక్ష్యమును గురించిన నమ్మకత్వమును అంగీకరిస్తారో అతను ఒక విశ్వాసి అవుతున్నాడు. అతనికి ఏదైతే చెప్పబడియున్నదో మరియు దానిమీద సాధ్యమైనంత నిశ్చయత కలగడానికి వాటి యెడల అతని యొక్క నమ్మకము అనుమతిస్తుంది. వారియొక్క జీవితాలను దేవుని కొరకు సమర్పించుకొనిన వారియందు నమ్మకమైన సాక్ష్యములను కలిగియున్నాము, భూసంబంధమైన తలంపుతో కాదు, ఎందుచేతనంటే సత్యమును గురించి వారిచ్చిన సాక్ష్యము వారు చూచిన దానిని గురించినదై ఉన్నది (1 యోహాను 1:1–3).

"నా రక్షణను గురించి నేను ఏమి అనుభూతి చెందుతున్నాను" అనేది విశ్వాసము కాదు

అంత కన్న ముఖ్యముగా, మన కొరకు ఏమి వాగ్దానము చేయబడియున్నది అనే వాస్తవ విషయాన్ని బైబిలు సంబంధమైన విశ్వాసము యిస్తున్నది. హెబ్రీ పత్రికలోని విశ్వాసమును గురించిన భావన దేవుడు మన నుండి కోరుతున్న ఒక కార్యములో మనలను చేర్చుచున్నది. "దేవుని పనిని" గూర్చి అడుగబడుచున్నప్పుడు ప్రజలకు నెరవేర్చడానికిచ్చిన పనిని గురించి దేవుడు అడుగుచున్నాడని దాని భావము. యేసు ఈ విధముగా జవాబు ఇచ్చియున్నాడు: "ఆయన పంపిన వానియందు విశ్వాసముంచుటయే దేవుని క్రియ" (యోహాను 6:29). విశ్వాసము అనునది అద్భుతమైన రీతిలో మన మనసులో ఒక దైవికమైన బహుమతివలె ఉంచబడిన క్రియ కాదు. బదులుగా, ఆ విశ్వాసము కొరకైన ఒక ఆధారముగా దేవుడు అనుగ్రహించుచున్నటువంటి దానికి ఒక ఋజువు చేత ఒక తెరువబడిన హృదయములో అది ఉత్పత్తియగుచున్నది. ఈనాడు, అనేకమంది సేవకులను "విశ్వాసమును ఏలాగు పొందగలను?" అని అడిగిన్నప్పుడు వారు, "నీవు సుళువుగా దాని కొరకు అడుగు" అని ప్రత్యుత్తరమిస్తున్నారు. యేసు బోధించిన్నది అదికాదు. దానికి ప్రత్యుత్తరముగా ఆయన తిరిగి జవాబిచ్చాడు, "విశ్వాసమనునది దేవుడు చేయుటకు నీకిచ్చిన పనియైయున్నది. రక్షించు విశ్వాసమును కలిగియుండుటకు దేవుడు నిన్ను కొంత ఏదైనా చేయడాన్ని కొరుతున్నాడు. అది విశ్వాసము పొందడానికి ఇవ్వబడిన అవసరమైన చేయవలసిన పనియైయుంది" (యోహాను 6:28, 29 చదువు).

మనము శ్రమలను ఎదుర్కొంటూ ఉంటే, తర్వాత మన మంచి కొరకు వాటి ద్వారా దేవుడు ఎలా పని చేసియున్నాడో చూస్తాము, అప్పుడు మన విశ్వాసము బలమైనది తయారవుతుంది. ఏమైనప్పటికి, దేవుని యొక్క వాక్యమునందు విశ్వాసముంచడమే మన విశ్వాసమునకు పునాదియైయున్నది.

**విశ్వాసము చేత మనము గ్రహించుచున్నాము (11:3)**

హెబ్రీయులకు 2:8లో "మనము ఇంకను చూడలేదుగాని" అను వాక్యమును ఉపయోగించుచున్నది; కాని 11:3లో దేవుడు ఈ లోకములో ఏమి చేసాడో దానిని మనము "చూస్తున్నాము" లేక గ్రహించుకొనుచున్నాము. భౌతిక నేత్రాలతో మనము ఏమి చూస్తున్నామో అది అనేకమైన శ్రమలు మరియు దుఃఖముతో నిండియున్న లోకము అయియున్నది. ఏదైమైనప్పటికిని, "విశ్వాస నేత్రము"తో మనము దృశ్యమైన దాని వెనుకనున్నది చూడగలము, అక్కడనుండి తన వారెవరైతే ఉన్నారో వారందరిని కనిపెట్టుచున్నాడు.

చెడు యొక్క కారకులు వృద్ధి చెందుచున్నప్పటికి,
ఇంకనూ ఈ సత్యము ఒంటరిగా శక్తివంతముగా ఉన్నది.
మరియు, అయినప్పటికి ఆమె తిరుగుచున్నది ఆ భ్రష్టుడిని వెలివేయడానికి ఇప్పుడు నేను
చూస్తున్నాను ఆమెయొక్క జనసమూహము చుట్టూ
పటాలముల యొక్క అందమైన, పెద్ద దూతలు,
ఆమెను బంధించడానికి, చెడు అంతటి నుండి.
...............................................
సత్యము ఎల్లప్పుడు పరంజా మీద
చెడు అను నిత్యము సింహాసనము మీద–

ఇంకను అపరంజా భవిష్యత్ ఊగుచున్నది,
మరియు, మసక వెలుతురు వెనుక తెలియబడనది,
నిలుచున్నాడు దేవుడు ఆక్రీనీడ లోపల,
కాపు పెట్టబడియున్నది అతని యొక్క స్వంతము మీద.[94]

ఇది ఆ విధముగా ఉంటుంది క్రైస్తవులు తెలుసుకొంటారు!

### దేవుడున్నాడని బైబిలు ఏ విధముగా ఋజువు చేస్తున్నది? (11:6)

దేవుడున్నాడని నిరూపించడానికి బైబిలు ఒక క్రమ పద్ధతి ప్రకారము కృషి చేయడము లేదు. దేవుని యొక్క కార్యములన్నిటిని గురించి ఈ వచనములన్నిటిలోను చెప్పుకొన్నవాటితో, దేవుని ఉనికిని గురించి సందేహించు విమర్శకునికి ఎలాంటి వాదనను అందించడమలేదు. దేవుడు ఉన్నాడనే విషయాన్ని తిరస్కరించువాడు ఒక "బుద్ధిహీనుడు" అని సామాన్యముగా లేఖనములు తెలియజేస్తున్నాయి (కీర్తనలు 14:1). ఎవరైతే మూర్ఖత్వముగా మరియు మొండి పట్టుదలతో ఆయనను తిరస్కరిస్తారో వారిని తుదకు దేవుడు విడిచి పెడుతుంటాడు (రోమీయులకు 1:18 –24). దేవుని గురించి అనిశ్చితితో బైబిలు ప్రారంభము కాలేదు గాని, ఆయన ఉన్నాడనియు, ఆయననుండి సమస్తము కలిగెననియు ఖచ్చితమైన సమాచారముతో ప్రారంభమాయెను (ఆదికాండము 1:1–3; యోహాను 1:1–3).

దేవుని గురించిన భావన మనస్సు యొక్క తాత్విక ఆలోచనతో కూడిన వంకర త్రోవలలో పోవువారు లేక అక్రమ రీతిలో ఆలోచించువారి కొరకు రూపొందించబడలేదు. ఆయన లోకమునకు గొప్ప వాస్తవమైయున్నాడు. ఆయన ఉన్నాడు అని మనము విశ్వసించకపోతే, మనము ఆయన సమీపమునకు తీసుకొనిపోబడుటకు ఆరంభించలేము. ఒకవ్యక్తి విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు, మరియు బాప్తిస్మము చేత క్రీస్తును అంగీకరించుటకు ఆహ్వానించబడినపుడు (యోహాను 1:11, 12) మరియు ఈ కార్యములు కోరబడిన రీతిలో అతడు చేస్తున్నప్పుడు, అతడు చీకటి మార్గములోనికి అడుగు వేయడములేదు, కాని వెలుగులోనికి నడుచుచున్నాడు. విశ్వాసము గుడ్డిది కాదు, లేక అది ఒక అజ్ఞానపు మనస్తత్వముగలవారు అంగీకరిస్తున్న మానసికమైన అసహజ కార్యము కూడా కాదు. దేవుని ఉనికిని తిరస్కరించుట ఎంత "అవివేకమో అంతే దుర్నీతియైయున్నది."[95]

### హేబెలు విశ్వాసమునకు విరుద్ధముగా కయీను విశ్వాస రాహిత్యము (11:4)

1966, న్యూయార్కులో జరిగిన ప్రపంచ సంబరాలలో, నేను ఒక క్రీస్తు సంఘముల యొక్క ప్రదర్శనశాలలో పనిచేసాను. ఒక కెనడా దేశపు వ్యక్తి రావడము జరిగింది, తర్వాత మేము పాత నిబంధన మరియు దానికి సంబంధించిన అద్భుతమును గురించిన సంభాషణలో మునిగిపోయాము. అతడు యోనా చరిత్రను మరియు పెద్ద సముద్ర మత్స్యమును గురించిన వృత్తాంతమును వ్యతిరేకించాడు. అప్పుడు నేను యేసు యోనా చరిత్రను నమ్మియున్నాడని మరియు ఆయన దానిని తన మరణ పునరుత్థానములకు పోలికగా బోధించియున్నాడని అతనికి చూపించాను (మత్తయి 12:38–40). క్రొత్త నిబంధన ఎల్లప్పుడు పాత నిబంధన చరిత్రకు మరియు ప్రవక్తల ప్రవచనాలకు పూర్తి సమ్మతితో

అంగీకరిస్తూ, దాని విషయాలన్నిటితో నిరవధికముగా అన్వయించబడుతూ ఉంది. పాత నిబంధనతో సంబంధము లేకుండా ఒకవ్యక్తి క్రొత్త నిబంధనయందు నమ్మగలిగియుండలేడు, అదే విధముగా లేక క్రొత్త నిబంధన లేకుండా పాత నిబంధనను ఒక్కడు విశ్వసించలేడు. హేబెలు రెండు నిబంధనలలోను ఒక చారిత్రాత్మకమైన వ్యక్తిగా ప్రదర్శింపబడియున్నాడు (మత్తయి 23:35; లూకా 11:51; హెబ్రీయులకు 12:24). అతడు ఈ లోకములో వశించాడు మరియు చంపబడ్డాడు, అతని హత్య ప్రపంచానికే మొట్ట మొదటి "సహోదర హత్య"గా నిలిచియున్నదని బైబిలు వివరణలనుబట్టి మనము గ్రహించుకొనుచున్నాము. ప్రతి హంతకుడు ఆనాటినుండి, అదే విధమైన ఆలోచనతో, అదే మాదిరిలో పాపము చేయుచూ – ఒక సహోదరునిగాని ఒక సహోదరినిగాని హత్య చేస్తూ ఉన్నాడు.

హేబెలు యొక్క విశ్వాస సంబంధమైన అర్పణ విషయములో అతని యెడల ఎటువంటి సాక్ష్యమును దేవుడు కలిగియున్నాడో మనకు తెలియదు, కాని ఆయన కయీను విషయములో మరోరకంగా చెప్పియున్నాడు: "నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును నీవు దానిని ఏలుదువు" (ఆదికాండము 4:7) అనెను. తన సహోదరుడు దేవుని చేత అంగీకరించబడడము కయీను అసూయ చెందడానికి కారణమైయింది, మరియు అతడు ఒక ఘోరమైన పాపమును చేయుట సమ్మతించుచు, దాని అంచున నిలబడియున్నాడని దేవుడు ఎరిగియున్నాడు. "పాపము నీ వాకిట పొంచియుండును" (ఆదికాండము 4:7) అని దేవుడు హెచ్చరించాడు. ఒక సింహము దాని ఎరమీదకు దూకడానికి సిద్ధముగా ఉన్నట్లుగా పాపము చేయువారి స్థితి ఉంటాదని చిత్రీకరించబడుచున్నది. కయీను తన పాపపు కోరికలను ఏలుటకు శక్తిగలవాడైయున్నాడని దేవుడు తెలియజేస్తున్నాడు. దేవునియందు సరియైన విశ్వాసముగలవారమై యున్నట్లైతే, పాపమును అదుపులో ఉంచుకొనే శక్తి మనలోనే ఉంటుంది. ఈ మాటలు మానవుడు పతనమైన తర్వాత చెప్పబడ్డాయి, అందుచేత మానవ జనాంగం నీతి మార్గమును అనుసరించలేనంతగా ఆదాము యొక్క సంతానములో "పూర్తి దుర్మార్గము" లేదు. లోకమును మరియు దాని పాపమును జయించిన విజయము మన విశ్వాసమే (1 యోహాను 5:4). బహుశా, దేవుడు హేబెలుతో ఈ విధముగా చెప్పియుండవచ్చును: "ఏ విశ్వాసము చేత నీవు నీ అర్పణను అర్పించావో, అది నీ విశ్వాసపు నాణ్యతను మరియు నీ హృదయము యొక్క యథార్థతను ప్రదర్శన చేసి చూపిస్తుంది. నీవు బాగా చేసావు. విశ్వాసమును కొనసాగించుము."

కయీను యెడల దేవుడు విధించిన శిక్ష కనికరముతో కూడినది, ఆయన దానిని చాల కఠినముగా చెప్పినప్పటికిని అది కృపతో కూడినది. కయీను మరియు హేబేలుల యొక్క పాఠము, మనకు మనమే యుక్తిగా ఆలోచించుకొనిన పద్ధతిలో ఆరాధించుచూ, అది సరియైన విధానమని కల్పించుకొనిన యెడల అది అపరిమితమైన అపాయకరమైనదిగా ఉంటుందని, మనము గ్రహించడానికి కారణమవుచున్నది. దేవుని ఆరాదించుటలోను మరియు మనము చేసే వాటన్నిటిలోను విధేయతతో కూడిన ఒక శక్తివంతమైన విశ్వాసము అవసరమైయున్నదని పాత నిబంధనలో లభ్యమవుతున్న ఉపమానములనుండి తెలుస్తున్నది (కొలొస్సయులకు 3:17).

**దేవుడు సాక్ష్యమిచ్చాడు (11:4)**

హెబ్రీయులకు 11:4లోని సాక్ష్యమును హేబెలుకు ఎవరు యిచ్చారు? దేవుడే ఇచ్చాడు! ఏ న్యాయస్థానములో ఏ ప్రయాణము క్రింద ఈ సాక్ష్యము లేక ప్రమాణము చేయబడియున్నది? దేవుని న్యాయాస్థానములో, మనము బైబిలును ఒప్పుకొంటాము. "దేవుడు బైబిలు మీద ప్రమాణము చేయడు. ఆయన బైబిలునందు సాక్ష్యమును మనకు ఇచ్చాడు. యిలా సాక్ష్యము యిస్తున్నాడు: 'వారు ఏమి చేసారో దానిని నేను చూసాను, మరియు వారు సత్యములోను మరియు న్యాయ మార్గమున ఉన్నారని సాక్ష్యమిచ్చుచున్నాను' అని చెప్పుతాడు."[96]

**హేబెలు మరణము నుండి బోధించుచున్నాడు (11:4)**

మరణము హేబెలు యొక్క జీవిత కథను సమాప్తి చేయలేదు, లేదా మన జీవితాలను మరియు మన ప్రభావమును అంతము చేయదు. ఇప్పటికిని హేబెలు ఏమి చెప్పుతున్నాడో దానిని గురించి ఈ వచనము ఒత్తి పలుకుచున్నది! అనేకమంది వ్యక్తులు మరణము తర్వాత ఎంతో ఉన్నతముగా కొమియాడబడినారు. చాలమంది విశ్వాసులను వారి యొక్క మరణము తర్వాత గౌరవించడానికి నేను నేర్చుకొని అభ్యాసము చేసియున్నాను.

మన క్రియలు మన వెంట వచ్చుచున్నవి (ప్రకటన 14:13), మరియు అవి మనము జీవించియున్న కాలములో చేసిన పనులను గురించిన మాటలు కన్న బిగ్గరగా ప్రకటన చేస్తున్నాయి. హేబెలు రక్తము భూమిలోనుండి మొర్రపెట్టుచున్నది (ఆదికాండము 4:10). ఈ మాటలు విశేషముగా పధ్య సాహిత్యములో వ్రాయబడియుంటుండగా, దేవుడు తుదకు నీతిమంతులను నిర్దోషులుగా నిరూపిస్తాడనే సత్యమును ఆ మాటలు బయలుపర్చుచున్నాయి. హేబెలుయొక్క రక్తము గొప్ప భావమును కలిగియున్నది, కాని యేసు రక్తము హేబెలు రక్తముకన్న శ్రేష్ఠమైన విషయములను పలుకుచున్నది (హెబ్రీయులకు 12:24). హేబెలు యేసు యొక్క ఛాయా రూపముగా చూపించబడియుండవచ్చును. అతని యొక్క రక్తము న్యాయము కొరకు మొర్రపెట్టుచున్నది; కాని యేసు రక్తము కృప, క్షమాపణ మరియు మానవ ప్రతీకారము అంతము కొరకు మొర్రపెట్టుచున్నది (రోమీయులకు 12:17-21).

**చనిపోని మనుష్యుడు (11:5)**

హనోకు నీతిమంతుడని మనము తలంచవచ్చును ఎందుచేతనంటే, "అతడు దేవునికి ఇష్టుడైయుండెను" (వచనము 5). పాత నిబంధనలో ఇద్దరు మనుష్యులు మాత్రమే మరణమును రుచి చూడకుండా జీవించారు: వారు హనోకు మరియు ఏలియా. మరణ ద్వారముగుండా వెళ్ళకుండా మన తండ్రిని కలుసుకొనుటకు వెళ్ళుట ఎంత గొప్ప గౌరవముగా ఉంటుంది అది! మనలో చాలామంది మరణము అంటే భయపడతాము, కాని దేవునితో ఉండటానికి ఆశపడతాము. మనము మరణఛాయలు గల లోయలగుండా ప్రయాణిస్తున్నప్పటికిని ఆయనతో ఉండాలని కోరుకుంటాము. ఇంత గొప్ప గౌరవాన్ని పొందుటకు వీరిద్దరికి అనుగ్రహించుట వలన పరలోకమందున్న మన తండ్రి ఎంత గొప్ప ఆశ్చర్యకరమైన ప్రేమను కనబరిచాడు!

**నోవహు యొక విధముగా చేసి ఉన్నట్లయితే ఏమి జరిగేది? (11:7)**

ఉదాహరణకు ఒకవేళ, నోవహు ఈ రీతిగా చెప్పియున్నాడనుకొందాము, "దేవా నీవు నన్ను రక్షిస్తావని నీయందు నమ్మకముంచుతున్నాను, ఎందుచేతనంటే, వ్యక్తిగతముగా నీతో నాకు సంబంధము ఉన్నది గనుక, కాని ఈ ఓడను నిర్మించడానికి అంత దీర్ఘకాలము నేను పనిచేయలేను" అని అనివుంటే తనకు తాను మరియు తన యొక్క కుటుంబాన్ని జలప్రళయము నుండి కాపాడుకొనగలిగియుండేవాడా? తప్పని సరిగా కాదు. విశ్వాసము, అంగీకరించబడాలి, ప్రేమతో క్రియలు జరిగించాలి (గలతీయులకు 5:6). ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును. ఒకని ప్రాథమిక విధేయత భయము చేత ప్రేరణ పొందాలి కాని అది మరి ఎక్కువ పరిపక్వము చెందిన విశ్వాసముగా వృద్ధి కావాలి. ఎందుచేతనంటే, అది పౌలుకు తెలిసియున్నది గనుక "దేవుని భయము" వలన రాబోవుచున్న తీర్పును గురించిన జ్ఞానమును తెలిసికొనుట ద్వారా అతడు మనుష్యులను సత్యము చేత ఒప్పించాడు (2 కొరింథీయులకు 5:10, 11). దానిని గురించి అతడు తెలుసుకొని యుండుట చేత దేవుని గురించిన భయము తన శ్రోతలలో కలుగజేయడానికి ప్రయత్నము చేసాడు, ఫేలిక్సుతో కుడా ఆ విధముగానే చెప్పాడు (అపొస్తలుల కార్యములు 24:25).

నోవహు విశ్వాసము, బాప్తిస్మమునందు మన యొక్క విధేయతకు సాదృశ్యమైన పోలికగా ఉన్నది (1 పేతురు 3:20, 21). అబ్రాహాము వలె అతడు విశ్వాసమునుబట్టి నీతికి వారసుడాయెను (ఆదికాండము 15:6). అక్షరార్థముగా నోవహు "విశ్వాసమునుబట్టి జీవించాడు." అంతే కాకుండా అతడు "నీతిమంతుడని" పిలువబడ్డాడు. వాస్తవానికి అతడు మూడంతల ఉన్నతమైన గౌరవాన్ని పొందుకున్నాడు: "నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడైయుండెను. నోవహు దేవునితో కూడా నడచినవాడు" అని ఆదికాండము 6:9 తెలియజేయుచున్నది.

**విశ్వాసము చేత, నోవహు విమోచనము సంపాదించాడా? (11:7)**

"విస్తరమైన జలసమూహమునుండి బహుదూరములో ఒక పెద్ద ఓడను నిర్మించుట ఎంత అవివేకము!" నోవహు ఆ సమాజానికి అవహేళన చేయడానికి అపహాస్యపు సాధనముగా ఉన్నాడు. విశ్వాస సంబంధమైన వ్యక్తి తరచుగా ఆ విధముగానే సమాజము చేత అవహేళన చేయబడుతూ ఉంటారు.

దేవుని అత్యున్నత అధికారము నుండి వాక్యము వచ్చియున్నదని ఎవరైతే అర్థము చేసుకొంటారో వారికి నోవహు మాదిరిగా ఉన్నాడు. అతడు దేవుని ఆదేశాలకు ఏదైన కలపడముగాని లేక తీసివేయడానికిగాని ధైర్యము చేసినవాడు కాదు. లేఖనములు నోవహు యొక్క విధేయతను గురించి ఒక ప్రత్యేకమైన ప్రశంసను నొక్కివక్కాణిస్తున్నాయి: "నోవహు అట్లు చేసెను; దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను" (ఆదికాండము 6:22).

ఓడ పొడుగును మూడు వందల యాభైమూరలు పెంచడానికి నోవహు సాహసము చేయలేదు (ఆదికాండము 6:15 చూడు). అలబామా రాష్ట్రములోని మోంటోగోమెరి దగ్గరలో ఉన్న ఒక జైలు దగ్గర, బైబిలు ఇతివృత్తాలకు సంబంధించిన కళానైపుణ్యముతో కూడిన ఓడ

మరియు జలప్రళయమును గురించిన కొన్ని వర్ణ చిత్రాలను ప్రదర్శించాను. ఒక అంశము దగ్గర, ఒక వ్యక్తిని, "నోవహు గనుక మూడు వందల మూరలకు బదులు ఓడ పొడుగును మూడు వందల యాభై మూరలకు పెంచినట్లయితే ఏమి జరిగి ఉండేది?" అని అడిగాను. "అది ఒక రాయి మునిగినట్లు మునిగిపోయి ఉండేది!" అని సమాధానమిచ్చాడు.

ఓడను నిర్మించుటలో నోవహు విధేయతను చూపించాడు. అతడు బల్లలను కూర్చడములో ఓక్ చెట్టు బల్లను కూడా దానికి కలపలేదు. అతడు బయట భాగము ఒక ఉచ్చులాంటిది కూడా ఉంచడానికి తెగించలేదు. దేవుని యొక్క ప్రతి ఆదేశానికి ఖచ్చితముగా లోబడుటలో అతడు విశ్వాసమును చూపించాడు. దేవుడు తన యొక్క వాక్యములో బోధించిన దానికన్న తక్కువ చేసియున్నట్లైతే, అది అంగీకరించదగిన విధేయతగా ఉండదు. నిజమైన విశ్వాసము ఆజ్ఞాపించబడిన ప్రకారము స్పష్టమైన విధేయతను కనబరుస్తుంది.

అతని యొక్క విధేయత ఆ ప్రకారముగా నోవహును ఒక చట్టబద్ధమైన వ్యక్తి చేసియున్నదా? ప్రతి పలకను చిత్రిక పట్టి, ఓడ యొక్క చట్రములో ఉంచినపుడు, జలప్రళయమునుండి తన యొక్క రక్షణను అతడు సంపాదించుకొంటున్నాడు అని అతడు అనుకొన్నాడా? అలా అది నీవు నమ్ముతున్నావా? ఎవరైతే బాప్తిస్మము కావాలని కోరుకొంటారో వారు బాప్తిస్మము వైపు నడిపించబడుతు, బాప్తిస్మము ద్వారా చట్టబద్ధతలోని మేము వస్తున్నాము అనే అంశమును ఆలోచించుట వలన బాప్తిస్మము వలన మేము రక్షణను సంపాదించుకొంటున్నాము అని వారంతట వారే తమ మనసులో తీర్పు తీర్చుకోవాలి. అప్రమత్తతతో దేవునికి విధేయులమడము అనేది తప్పనిసరిగా చట్టబద్ధంగా పొందుటయని కాదు. దీనిని "చట్టానికి విధేయత చూపించడము అంటే చట్టము కొరకు మాత్రమే" అని నిర్వచింపవచ్చును.

నోవహు దేవుని మాటను గురించిన రుజువును మాత్రమే పొందియున్నాడు, అయితే దానిని నమ్మడానికి మరియు దేవుడు చెప్పినట్లు ఖచ్చితముగా చేయడానికి అది చాలు. మరి నీ విషయములో ఏమిటి? తన కుటుంబమునకు బయటనుండి ఎవరు మార్పు చెందనప్పుడు అతడు మార్పు చెందాడు. అప్పటినుండి తన సమాజమును కలుసుకొనినట్లుగా కనిపించుట లేదు. కాని అతి కష్టము మీద అతడు ఒక విఫలుడైనాడు. వారికి బోధించడానికి ఒక ప్రయత్నము చేసాడు (2 పేతురు 2:5). మన చుట్టు ఉన్న ప్రజలు తప్పిపోయిన వారిగా ఉండడానికి ఎంపిక చేసుకున్నప్పటికిని మనము దేవుని వాక్యానికి నమ్మకముగా ఉన్నట్లైతే మనము విఫలులమవ్వము. "స్త్రీలు మరియు పురుషులు, వారికి మనమేమి చెప్పుతున్నాము అనే దానినిబట్టి మాత్రమే ప్రభావితమవ్వరుగాని మనకు దేవుడేమి చెప్పుతున్నాడనే దానికి మనమేలా స్పందిస్తూఉన్నాము అనే దానివలన వారు ప్రబావితమవుతారు."[97] ఓడ తలుపులు మూసి వేయబడిన తర్వాత, వర్షపు చినుకు బలముగా పడుతూన్నప్పుడు, వారికి కొంత సమయాన్ని కొద్ది సమయాన్ని మార్పు చెందడానికి ఇచ్చినట్లయితే, "ఎంత గొప్ప సువార్తికుడు నోవాహు!" అని మనము డంబములు చెప్పుకొంటూ ఉండేవారము. ఏ విధముగా జరిగినప్పటికిని, మారుమనస్సు కొరకైన దేవుని సమయము మాత్రము ఎల్లప్పుడు అంతానికి చేరుకుంటుంది, మరియు అతడు "ఇంకా సమయము లేదు!" చెబుతాడు; ఇదిగో, "ఇప్పుడే అనుకూల సమయము"; ఇదిగో, "ఇదే రక్షణ దినము" (2 కొరింథీయులకు 6:2) అని ఆయన చెప్పుచున్నాడు.

### ఈ దుఃఖ భరితమైన లోకము గుండా తిరుగులాడుచున్నాము (11:8)

ప్రతి విశ్వాసపు ప్రయాణం ఒక యాత్రయై ఉన్నది. కొందరు "హెబ్రూ" అను మాటకు "పై నుండి దాటిపోవుట," అనగా "నది మీద నుండి దాటిపోవుట" అన్నట్లుగా భావిస్తున్నారు. అబ్రాహాము తనకు తెలియని ప్రదేశాలకు వెళ్ళుతున్నప్పుడు తన నమ్మకాన్ని దేవుని యందు ఉంచాడు.[98] అతడు ఎల్లవేళల విధేయతతో కూడిన విశ్వాసముతో ముందుకు వెళ్ళుతున్నాడు (వచనము 8). ఎక్కువ మంది పరదేశులు చివరికి తమ స్వంత ఇంటికి చేరాలని ఆశిస్తూ ఉంటారు, కాని పితరులు ఆలాగు చేయలేదు. ఇశ్రాయేలీయులు అరణ్య యాత్రలో ఆ పాపమునే చేసియున్నారు. ఇశ్రాయేలీయు ఎప్పుడు వారు విడిచి వచ్చిన ఆ బానిస దేశము వైపే అది తమ స్వంత ఇంటిలా చూస్తూవున్నారు మరియు వారు అక్కడ అవమానాలు, బాధలు అనుభవించినప్పటికి అక్కడికే తిరిగి వెళ్ళాలని కోరుకున్నారు. అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులు ఎప్పుడు కూడా ఆ విధముగా ఆలోచించలేదు (11:8, 15).

అబ్రాహాము, శారాలకు తమ సొంత ఇంటిని విడిచిపెట్టి వెళ్ళడము చాలా కష్టమైన విషయమే ఎందుకంటే గుడారాలలో గడిపే తమ యొక్క మిగిలిన జీవిత దినాలలో ఎలాంటి సౌకర్యాలు, భద్రత ఉంటుందో వాటిని గురించి ఆలోచించే దృక్పథములో కష్టముగానే ఉంటుంది. క్రొత్త ప్రదేశముల కొరకు బయలుదేరి వెళ్ళడము మరియు అక్కడ ప్రజలు సంస్కృతిని గురించి ఆలోచిస్తే ప్రత్యేకముగా శారా విషయములోనైతే గుండె ఆగిపోవునంత బాధగా అనిపిస్తుంది. ఒక సౌకర్యవంతమైన సంతోష గృహిన్ని కలిగియుండాలంటే, భర్త వెంట వెళ్ళడానికి ఏ భార్యకైనా ఆనందముగా ఉంటుంది. కాని ఈ విషయములోనైతే, పిలుపు ప్రత్యక్షముగా దేవుని దగ్గర నుండి వచ్చింది; అబ్రాహాముకు వాస్తవముగా ఎక్కడికి వెళ్ళాలో ఎంచుకోవడానికి వీలులేదు కాని ఆ పిలుపును వెంబడించవలసినదే. కనానను దేశములో అబ్రాహాముకు కష్టాలొచ్చాయి, మరియు అతడు ఒక శ్మశాన భూమి తప్ప ఎప్పుడు స్వంత భూమిని సంపాదించుకోలేదు. అతని యొక్క వారసులు కూడా ఐగుప్తును విడచిపెట్టిన తర్వాత నలుబది సంవత్సరములు యాత్రికులుగా సంచరించారు.

మానవ ఆలోచన ప్రకారముగా, దేవుడు తన వాగ్దానములు నెరవేర్చడానికి, చాలా సమయము తీసుకుంటాడు; కాని ఎల్లప్పుడు దేవుడు వాటిని నెరవేర్చుచునే ఉంటాడు. ఈ లోకము మన ఇల్లు కాదు, అటువంటప్పుడు దీనిలో మనము ఎక్కడ నివశించినా తేడా ఏముంటుంది? మనము ఇక్కడ ఎల్లప్పుడు యాత్రికులమై యున్నాము (ఫిలిప్పీయులకు 3:20). అబ్రాహాము అన్ని విషయాలలోను దేవునిని నమ్మాడు అని 8వ వచనమునుండి మనము నేర్చుకొనవలసిన ప్రాముఖ్యమైన విషయమైయున్నది. ఆవిధముగానే మనము కూడ నమ్మాలి. కనాను కన్నా అన్ని విషయములలో ఎంతో శ్రేష్టమైన దేశము కొరకు ఎదురు చూస్తూ ఉన్నాను అనే సంగతి అబ్రాహామునకు తెలుసును (వచనములు 10, 16).

ఒక దినమున మనము ఎక్కడ ఉన్నను ఆయన కొరకు నిలువబడి "నేను దేవుని విశ్వసిస్తున్నాను. ఆయన వాగ్దానములు నమ్ముచున్నాను. నేనను ఆయనను ఎన్నడు విడిచిపెట్టనుగాని అంతము వరకు ఆయన చిత్తాన్ని వెంబడిస్తాను" అని నిస్సందేహముగా చెప్పే నిరీక్షణగలవారమై యుందాము.

**నమ్మడముకన్న అనుమానించడము సులభముగా ఉంటుంది (11:11)**

శారా దేవుని యొక్క దూత మాటల ద్వారా తనకు ఒక కుమారుడు కలుగుతాడని మొదటిగా ఆమె వినినప్పుడు శారా నవ్వడము సహజమైన విషయము. ఏమైనప్పటికి, ఆ సమయములో ఆమె అనుమానము విశ్వాసముగా మారినది. ఇస్సాకు జననము ఒక పునరుత్థానము వంటిది, ఎందుచేతనంటే "మృత తుల్యమైన" శారా గర్భమునుండి కుమారుడు జన్మించుట అన్ని విధాల ఒక పునరుత్థానమును పోలియున్నది. అన్ని విషయములలోను, విశేషముగా ఆత్మ సంబంధమైన విషయములలో నమ్మడానికన్నా అనుమానించడము చాలా సులభముగా ఉంటుంది. శారా యొక్క గర్భములో ఒక శిశువు పెరుగుతున్నప్పుడు, ఆమెకు ఏ విధమైన అనుమానము లేదు.

అనుమానించువాడు విశ్వాస విషయమైన రుజువుల మీద చూపించవలసిన నిమగ్నతను తప్పిపోతాడు. చాలామంది ప్రజలు అసంఖ్యాకమైన అనుమానస్తుల మధ్య ఒంటరిగా నిలబడలేక, కనీసము బాహ్యమునకు కనిపించే విధంగా అనుమానస్తులైన అధిక సంఖ్యాకులతో కలిసి వారిని వెంబడించడానికి నిర్ణయించుకొంటారు.

"పరిస్థితులను ఎదిరించే అల్ప సంఖ్యాకుల మార్గమును అనుసరించువారు గొప్ప నదులును మరియు పేద ప్రజలుగాను తయారగుతారు." ఇందువలననే నోవహు, యోసేపు, మరియు మోషేల యొక్క విశ్వాసము లేఖనములలో నిలిచియున్నది మరియు దేవుని యొక్క మనస్సులో కూడ స్థిరముగా నిలిచియున్నది. మనము సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోవడానికి ఇష్టపడాలి, మన మనస్సులలో ఏది సత్యమైనదని నిర్ణయించుకొని ఆ ఇరుకు మార్గమును అనుసరించడానికి నిర్ణయము చేసుకోవాలి. నాశన మార్గమున నడచువారు అనేకులు, జీవమునకు నడిపించును ఇరుకు మార్గమున ప్రవేశించువారు కొద్దిమందే (మత్తయి 7:13, 14).

**పరదేశులు మరియు పరవాసులు (11:13)**

పరదేశులుగా ఉండడము అనేది తరచుగా సమాజము నుండి వెళ్ళగొట్టబడినవారు అను అర్థమిచ్చుచున్నది. క్రైస్తవులముగా, మనము అదే విధమైన పరిస్థితిలో ఉన్నాము (1 పేతురు 1:1; 2:11), మరియు లోకము యొక్క శత్రుత్వమును అనుభవిస్తూవున్నాము. దానిని ఎదురుచూడాలి! ఆ భావమునకు అలవాటుపడునట్లు ఎదుగాలి. ఎందుచేత? ఎందుచేతనంటే, లోకముతో పాటు మనకు సామాన్యమైనది ఏమి లేనే లేదు. దాని అసభ్యకరమైన కార్యములతోను, దేవుని దూషించే వారితోను, అపవిత్రతతోను మరియు ఆయన నామమును దూషించువారితోను, ఆయన చిత్తము ఎదురించిన వారితో మనకు ఏ సంబంధము లేదు. మనము లోకమునుండి బయటకు పిలువబడియున్నాము. మరి యు నిత్యము ఆ ఆలోచనతో మనము జీవించాలి (యోహాను 15:19; 17:14, 16). పూర్వికులైన పితరులు చుట్టూ సంచరించారు. వారు నివసిస్తున్న ప్రాంతాల చుట్టూ శత్రువులు నిండుకొనియున్నారు, మరియు వారికి ఎప్పుడు వారిదైన స్వంత స్థలము వాస్తవముగా లేదు. అనేకులకు వారి స్వస్థలములో స్వచ్ఛగా అనుభవించడానికి ఒక స్థల ములేక పోవడము సంకటము కలిగించేదిగా ఉంటుంది. వాగ్దాన భూమిలో కూడా, పితరులు

తాము "యాత్రికులు" మరియు "అన్యదేశములో పరదేశులము" అని చెప్పుకున్నారు (ఆదికాండము 23:4; 28:4; 47:9). మనలో ఎంత మందిమి ఆ విధముగా ఆలోచించి మనంతట మనమే పరదేశులమని చెప్పుకుంటున్నామా! ఆ విధముగా ఆలోచన చేయడము వలన మన దృష్టి "పరలోక సంబంధము" మీద మరీ ఎక్కువగా కేంద్రీకరించబడుతుంది.

ఒక దేశ పౌరసత్వము లేని వ్యక్తిని అనేక మంది ప్రజలు శాపగ్రస్తునిగా, దుఃఖ భాదితుడుగా పరిగణిస్తారు. ఒక దేశములోనికి ప్రవేశించాలంటే ఆ దేశప్రవేశానికి కావలసిన ప్రవేశ అర్హత, ధృవీకరణ పత్రము, అక్కడ పని చేయడానికి అనుమతి పత్రము, అన్ని అవసరమైన రాజ్యము కోరుతున్న ధృవీకరణ పత్రాలు సమర్పించాలి, వాటితో పాటు ప్రయాణపు అనుమతి పత్రము, ఆ దేశము చేత వలస నివాసమునకు అనుమతి ధృవీకరణ పత్రము మరియు చేర్చుకోబోయే దేశపు రాజ్యా అనుమతి పత్రము వారికి చూపించాలి. ఎక్కడైనా, ఏ దేశానికైనా వెళ్ళి నివసించాలంటే ఆ దేశపు అనుమతి లేనిదే లేక వారు కోరిన సాంప్రదాయ అనుమతి ధృవీకరణ పత్రాలు పొందపపరచకుండా ప్రవేశించడము అసాధ్యమైన విషయముగా ఉంటుంది.

క్రైస్తవుడు కూడ అదే మాదిరి పరిస్థితిని ఎదుర్కొనవలసివచ్చేది. ఆది క్రైస్తవుల వైఖరిని రెండవ లేక మూడవ శతాబ్దములోని అధికార పత్రములలో స్పష్టముగా వివరించబడినదేమనగా: "వారు తమ సొంత దేశాలలో నివసిస్తూ ఉండేవారు, కాని వారి దేశములోనే పరదేశులుగా మాత్రమే గుర్తింపబడే వారు; ఆ దేశములో పైరులుగా వారి యొక్క కష్టలను భరించడానికి వారిలో వారే పాలుపంచుకోవాలి, మరియు వారు పరదేశులుగా కష్టనష్టాలను ఓర్చుకోవాల్సివచ్చేది. ప్రతి విదేశము వారికి ఒక పితృదేశము వంటిదిగా ఉండేది, మరియు ప్రతి పితృదేశము ఒక విదేశముగా ఉండేది."[99]

పరస్పర విరుద్ధమైన ఈ వాఙ్మూలము ఒక పరిశుద్ధుని యొక్క మనసైయుండాలి. పౌలు ఒక రోమా పౌరుడిగా తన హక్కులను కాపాడుకొనడానికి కైసరు యెదుట అర్జీ పెట్టుకొనవలసి వచ్చినది (ఆదికాండము 25:10), అయితే వారిని ఒప్పించడానికి ఆ సభ యొక్క ఏ ఓటరును ప్రభావితము చేసాడనడానికి స్పష్టమైన ఏ ఆధారమును లేదు. ఈ క్రొత్త "మత విధానమును" రాజకీయ పలుకుబడితో తీసివేయాలని కంకణము కట్టుకొని పౌలు మార్పుచెందక మునుపు చురుకుగా ఉన్నాడు. పౌలు దృష్టిలో క్రైస్తవ "సమాజము" అంతయు కూడా శాంతిభద్రతలకు భంగము కలిగిస్తుదని, యూదా జనులమధ్య కనబడిన క్రైస్తవులైన వారిని చెరపట్టి శిక్షించడానికి చట్టబద్ధమైన అధికారమును పొందాడు. అతడు మరణము వరకు వారిని తీవ్రముగా శిక్షించియున్నాడు (అపొస్తలుల కార్యములు 22:4; 26:10).

**వీరందరు విశ్వాసముగలవారై మృతి పొందిరి (11:13)**

ప్రభువునందు మృతులైనవారు ధన్యులు (ప్రకటన 14:13). మరణానికి దాని గురించిన అంతిమత్వం ఉంది. అది మనలో అనేకులకు భయంకరమైనది; మనకు ప్రియులైన వారిని విడిచిపెట్టి వెళ్ళడము భాదాకరము, అది ఎన్నటికిని ఒక భయంకరమైన విషయముగా ఉండవచ్చును మరియు మరణము తర్వాత మనకు ఏమి సంభవిస్తాది అనే భయము మనలను పీడిస్తుంది. మన భౌతిక దేహాలు దేనికి అనుసంధానించబడియున్నయో, దానినుండి విడిపోతాయని మనకు తెలుసు. మనము ఆత్మ సంబంధమైన శరీరముతో

జీవిస్తామని మనకు బైబిలు బోధిస్తున్నట్టు తెలుసు. మన విశ్వాసము మరణము మీద విజయము సాధించుట వలన మనలను నిజమైన విజయులుగా చేయుచున్నది. విశ్వాసమే విజయమైయున్నది! అది మన కొరకు లోకమునే జయించుచున్నది (1 యోహాను 5:4). "విజయము" అనే మాట *nikos,* నుండి దాని నుండి "Nike" అనే బ్రాండ్ పేరు వచ్చియున్నది. మన జీవితములో వచ్చే శ్రమలు విశ్వాసము వలన జయింపబడతాయి. మరణమందు తుదకు అత్యంత ఆశ్చర్యకరమైన దానిని చూడగలుగుతాము; అప్పుడు విశ్వాసము మనకు తెలిసినవాటికంటే ఈ విషయాలు స్పష్టముగా ఉంటాయి.

**ఆకర్షించు గృహ ప్రయాణమును (11:13-16)**

చివరికి ప్రతి ఒక్కరు తన మిగిలిన జీవిత దినాలన్నిటిని గడుపుటకు ఒక గృహాన్ని వెదికి కనుగొనుటకు తిరిగి తిరిగి అలసిపోయుంటారు. మనమందరము మన "తండ్రి దేశాన్ని" వెదకవలసినవారమై యున్నాము. చాలమంది తమ జీవనోపాధిని వెదుకుకొనడానికి లేక తాము భవిష్యత్తు స్థిరపరచుకొనుటకు గొప్ప గొప్ప పట్టణాలకు, దేశాలకు ప్రయాణిస్తూవుంటారు. ఒకవేళ పితురులైన వారు భూసంబంధమైన నివాసాన్ని కొరుకొని ఉంటే, వారు ఊరు అనే తమ పట్టణమునకు తిరిగి వచ్చియుండేవారు లేక అబ్రాహాము తాత్కాలికముగా చేసినట్లు, ఐగుప్తుకు తిరిగి వెళ్ళి యుండెడివారే! ఏమైనప్పటికి, దేవుని వాగ్దానములకు అనుగుణముగా ఆయన కోరుకున్న విషయాలన్నిటికిని తగినట్లుగా అనుసరించాలని పితరులకు తెలియును, అందుచేత వారి స్వస్థలాలకు తిరిగి వెళ్ళాలనే ఆత్రుత వారికి లేనేలేదు.

ఎన్నిసార్లు మనము మన యొక్క సంతోషకరమైన బాల్య దినాలను గురించి మాట్లాడుకొంటాము మరియు తిరిగి మన ఇంటికి వెళ్ళాలని అనుకొంటాము! బహుశా, మనకు ఎన్నటికి జరుగదు. ఒక్కసారి మనము విడిచిపెడితే మరల ఎప్పుడు మనం దానిని పొందలేము. మన పితరులు భూ సంబంధమైన గృహాల మీద అతి తక్కువ ధ్యాస, దృష్టి సారించారు, మరీ విశేషముగా తాము విడచివచ్చిన దేశము మీద (వచనము 15). వారి గృహాలు – మరియు మన గృహాలు – పరలోకములో సిద్ధపర్చబడి మనందరి కోసం ఎదురుచూస్తున్నాయి. ఎవరైతే పరలోకమే వారు ప్రధానమైన గురిగా చేసుకున్నారో వారు "పరలోక సంబంధమైన ఆలోచనలతో ఉందురుగాని ఏ విధముగానైన భూలోకసంబంధముగా మంచి జరుగునని తలంచారు"; అన్నిటికంటే మించి భూమిమీద మంచి జరిగించడానికే అధికముగా ఇష్టపడతారు. అటువంటివారు ఏ సమాజములోనైన విలువైన వ్యక్తులుగా ఉంటారు, ఎందుకనగా వారి ప్రాధాన్యతలు క్రమముగా ఉంటాయి. దేవుడు పితరుల విషయములో అతిశయిస్తున్నాడు మరియు ఆయన వారి దేవుడనని అనిపించుకోవడానికి ఎంతమాత్రము సిగ్గుపడడు (నిర్గమకాండము 3:6). ఆయన మీ దేవుడైయున్నాడా? ఆయన నిన్ను గురించి ఏ విషయములోనైన అవమానించబడుతున్నాడా?

యిహలోక జీవితమునందు తృప్తి చెందితే, మన పరలోకపు గృహమును చూడడానికి తక్కువ ఆత్రుత కలిగిన వారమైయుంటాము గదా? ఇప్పుడే నేను ఆత్రుతుగా నా ఇంటినిబట్టి ఆనందిస్తున్నాను, కాని నా నిజమైన సంతోషము నా కుటుంబము ద్వారా ఉంటుంది – మా భార్య, పిల్లలు, మరియు మనుమలతో పరలోకపు ఆనందాన్ని కనుగొనగలను. వారు

లేకుండా, ఇల్లు ఇల్లే కాదు. ఏదియేమైనా, నేను వయస్సులో పెద్ద వాడవుతున్నప్పుడు, నేను మరిమరీ ఎక్కువగా పరలోకము వైపు చూస్తూ నా జీవిత యాత్రను సాగిస్తాను. మనము వృద్ధులమవుతున్నప్పుడు మరియు బలహీనులమవుచున్నప్పుడు, పరలోకము ఎంత ఆశ్చర్యకరమైనదిగా ఉంటుందో పూర్తిగా గ్రహించగలుగుతాము.

పరలోకము కొరకైన మన ఆశను పెంచుకోవడానికి ఏది సంసిద్ధులను చేస్తున్నది? అది మన విశ్వాస పరిమాణము మీద ఆధారపడియుండి, తాత్కలికమైన విషయములకన్నా ఉన్నతమైన పరలోక సంబంధమైన విషయములను చూడగలుగుటకు వీలు కల్పిస్తుంది. పితరులవలెనే, మనము నిరంతరము నిలిచి ఉన్నటువంటి ఒక "శ్రేష్ఠమైన దేశము కొరకు ఎదురు చూస్తూ ఉన్నాము" కనిపించు వాటన్నిటికన్న ఉన్నతమైన పరలోకపు ఔన్నత్యమును మనము విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము, ఆ విశ్వాసము ముందున్న ఆ గృహమును వెదకుటకు మనలను బలవంతపెట్టుచున్నది.

అబ్రాహామునిగాని పితరులలో మరి ఎవ్వరైననుగాని దేవుని వాగ్దానములన్నిటి నెరవేర్పును వారి జీవిత కాలములో పొందియుండలేదు. "వీరందరు ఆ వాగ్దాన ఫలమును అనుభవింపక పోయినను దూరమునుండి చూసి, వందనము చేసి తాము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసముగలవారై మృతి పొందిరి ..." (వచనము 13).

**మనలను గురించి సిగ్గుపడడు (11:16)**

దేవుడు ఇశ్రాయేలీయులను తన ప్రజలని పిలిచాడని మరియు "వారి దేవుడను" అని చెప్పుకొనుటకు ఆయన సిగ్గుపడలేదనే విషయాన్ని తెలుసుకొనుట వలన ఇశ్రాయేలీయులు అతిశయము పొందియున్నారు. పరిస్థితులు ఏ విధముగా ఉన్నప్పటికి, అనేక శతాబ్దాలు గడచిన తర్వాత ఆయన యొక్క కుమారునియందు విశ్వాసముంచుటకు తిరస్కరించినందువలన వారు సిగ్గుపడుతూ ఉన్నారు. నీ యొక్క స్నేహితులు మరియు నీ సహోద్యోగులు బాహాటముగా నీవు దేవుని కలిగియున్నందుకు నిన్ను సిగ్గుపరుస్తూ ఉన్నారా? ప్రభువు మనతో సహవాసము చేయడానికి ఇష్టపడుతున్నాడు అనే విషయము మన ఆత్మలకు గొప్ప ఉత్సాహాన్నిస్తుంది. మనము కూడా ఆయనతో మనంతట మనమే ఆయనతో సహవాసము చేయడానికి తప్పనిసరిగా ఇష్టపడుతూ ఉండాలి. ఆయనను గురించి ఎప్పుడైనా ఎవరితోనైనా, నీకున్న విశ్వాసమునుబట్టి మాట్లాడుము. దేశబహిష్కరణకు లేక విమర్శకు గురియవుతామనే భయముగాని లేక ఆయనయందున్న నీ సంతోషమును నీరు గార్చే వారిని గురించి భయపడవద్దు.

**అబ్రాహాము యొక్క పరీక్ష మరియు దేవుని స్వభావము (11:17-19)**

వాగ్దానమువలన పుట్టిన బిడ్డ యొక్క మరణమును దేవుడు కోరుకొనడము చూడడానికి బాగుంటుందా? మానవ సంబంధమైన కారణములతో మరియు వివేచనతో ఆలోచిస్తున్న మనకు అది అలాగు జరుగకూడదు అనుకొంటాము. అబ్రాహామునకు తన కుమారుడగు ఇస్సాకును చంపమని దేవుడు ఆజ్ఞాపించుట నైతిక చట్టాన్ని[100] ఉల్లంఘించినట్లవుతుంది అని ఇమ్మానుయేల్ కాంట్ చెప్పాడు. క్రీస్తు మతమును నమ్మనివారు మరియు సందేహవాదులు,

దేవుని స్వభావము గురించి వారు గ్రహించిన జ్ఞానము తప్ప మిగిలిన విషయములు ఏవి ఎరుగని వారు ఎక్కడ అసంబద్ధాలుగా కనిపిస్తాయో వాటిని కనుగొనుటయందు ఆనందిస్తూ ఉంటారు.

ఈ బలి అర్పణ ఒక మానవుని విశ్వాసమునకు సంబంధించిన అత్యున్నతమైన పరీక్షయైయున్నది, రాబోవు తరములన్నిటికి అది ఒక మాదిరిగా ఇవ్వబడియున్నది. "విశ్వాసులకు తండ్రి" తన విశ్వాసమునకు తగిన గొప్ప పరీక్షను ఎదుర్కొనవలసి వచ్చినది. దేవుని యొక్క న్యాయపు తీర్పును సవాలులుగా తీసుకొను విషయములో అబ్రాహాము వేరే ఆలోచన లేనివాడుగా ఉన్నాడు; మన కొరకు కూడా అది మాదిరిగా ఉన్నది. మన హృదయములలో ఒక శ్రేష్టమైన దృఢ విశ్వాసమును వృద్ధి చేసుకొనడానికి, మన మనస్సులను బలపరచునది ఏదో అది ప్రభువుకు మాత్రమే తెలియును. ఈ పరీక్షను ఎదుర్కొనడములో అబ్రాహాము యొక్క విశ్వాసము సడలలేదు. కాని భవిష్యత్తులో ఎదుర్కొనబోయే పరీక్షలన్నిటికి అది బలాన్నిచ్చింది. పరీక్షలో అతడు కృతకృత్యుడవడము "మనముందు ఉంచబడియున్న నిరీక్షణను గట్టిగా చేపట్టుకొనుటకు బలమైన ప్రోత్సాహమును" మనకు అందించుచున్నది (6:18). ఒకవేళ అబ్రాహాము శోధనకు అవిధేయుడైయుండుటకు నిలిచియున్నట్లయితే, మనము అలా ఎందుకు చేయలేము? దేవునికి అసాధ్యమైమది ఏదియు కూడా లేదు.

మానవ శ్రమలను ఆలోచించినట్లయితే తరచుగా అంతము లేనిదిగాను మరియు నిరుపయోగమైనదిగాను కనిపిస్తూ ఉంటుంది. ఏదేమైనప్పటికిని, విశ్వాసపు నేత్రములు గుండా చూచినట్లయితే అది ఏ విధముగా ప్రజలను వినయ మనస్సుతో విధేయతకు నడిపిస్తుందో చూడగలము (5:8, 9). అదే విధముగా అది మనము సాధించబోయే ఒక శ్రేష్ఠమైన స్థితిని పొందుటకు మున్ముందు మన యొక్క నిశ్చయతను దృఢపరుస్తుంది (2 కొరింథీయులకు 4:16–18). లోహమును శుభ్రపరచి, మలినములను తీసివేసి బలమైన లోహముగా మార్చివేసే అగ్నివలె శ్రమలతో కూడిన శోధనను మనము చూడగలము. అదే విధమైన మాదిరిలో, యజమానుడు వాడుకొనుటకు అర్హమైన దానిగా మలచబడి యుందుము. యేసు శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడు వారికి సహాయము చేయగలవాడైయున్నాడు (హెబ్రీయులకు 2:18).

"మీ యొక్క పితరులను చూడుడి, వారు అత్యధికముగా శ్రమను అనుభవించారు; అబ్రాహామును గురించి ఆలోచన చేయండి, అతడు పరీక్షింపబడియున్నాడు." అని హెబ్రీ పత్రిక రచయిత మనలో స్పందన కలుగునట్లు ఈ రీతిగా చెప్పుచున్నాడు. అతని వాగ్దాన కుమారుని ఆయనకు బలిగా అర్పించమని దేవుడు చెప్పడము కన్నా విశ్వాసమును గురించిన ఒక గొప్ప పరీక్ష ఏదియు కూడా లేదు (ఆదికాండము 22:2).

### తండ్రి యొక్క విశ్వాసము కుమారుని యొక్క విశ్వాసముగా మారినది (11:20–22)

ఇస్సాకు వృద్ధుడైనపుడు అతని యొక్క కనుదృష్టి మందగించినది, కాని అతడు నిశ్చయతగలిగిన తన తండ్రియైన అబ్రాహాము యొక్క దర్శనమును మరియు విశ్వాసమును నిలుపుకొనియున్నాడు. అదే విధముగా తన కుమారులను ఆశీర్వాదించాడు. అనే మాదిరిగా యాకోబు తన మరణదినము సమీపించినప్పుడు అతడు ఎఫ్రాయీము మరియు మనష్షేలు

పొందబోవు గొప్ప ఆధిక్యతలను గురించి వెల్లడి చేసారు (ఆదికాండము 48:1-20). యోసేపు విశ్వాసమునుబట్టి భవిష్యత్తులో ఏమి సంభవిస్తుందో దానిని చూడగలిగిన సామర్థ్యము గలవాడైయున్నాడు. అతడు ఇశ్రాయేలీయులు విడిచి వెళ్ళి వాగ్దాన దేశము చేరుకొనుటను గురించి, తన స్వంత మరణమును గురించి మరియు ఏ విధముగా తన ఎముకలు ఐగుప్తు నుండి తీసుకొనిపోబడి కానానులో పాతిపెట్టబడతాయో ముందుగానే దైవజ్ఞానమునుబట్టి చూడగలిగినాడు (వచనము 22).

మనము మన యొక్క పిల్లలకు మరియు మనమళ్లకు మన చరిత్రను గురించిన విషయాలన్ని అత్యధికముగా మన సువిశేషమైన ఔన్నత్యమును గురించి చెప్పవలసినవారమైయున్నాము. పితరులకు దేవుడు వాగ్దానము చేసిన ఆధిక్యతలకన్నా తక్కువ స్థాయిలో జీవించకూడదని, వారికి తగిన స్థాయిలో జీవించాలని మనము బోధించవలసియున్నాము. మనము మన జీవితముగుండా ప్రయాణము చేస్తూ ఉన్నప్పుడు ఏ విధముగా దేవుడు మనలను ఆశీర్వాదించియున్నాడో మరియు ఏ విధముగా మన దుఃఖభరితములైన సందర్భాములను ఎన్ని పర్యాయములు వాటిని ఆశీర్వాదములుగా మార్చియున్నాడో వారికి గుర్తు చేయాలి.

తండ్రులు వారి పిల్లలకు దేవుడు మన జీతాలలో అనుగ్రహించిన ఆశీర్వాదము యొక్క మేలులు గురించి వినిపించి, వారిని దేవుని యందలి విశ్వాసమునకు ఒప్పించడానికి బలవంతపెట్టాలి. మనము ఈ విధముగా వారి కొరకు చేయగలిగినట్లయితే, వారు గొప్ప ధైర్యము గలవారుగా మరియు భవిష్యత్తులో మంచి విశ్వాసులుగా ఉండగలుగుతారు.

**శ్రమలను ఎదుర్కొనుటయందు విశ్వాసము (11:23-27)**

మోషే జనన సమయములో ఉన్న ప్రమాదకరమైన పరిస్థితిలోనుండి తలిదండ్రుల విశ్వాసమునుబట్టి అతడు తప్పించబడ్డాడు (వచనము 23). బహుశా అమ్రాము మరియు యాకెబెతులు ధైర్యవంతులైన మరియు విశ్వాసులైన షిఫ్రా మరియు పూయ అను మంత్రసానులను పిలింపించుటలో వారు తమ విశ్వాసమును ప్రదర్శించారు (నిర్గమకాండము 1:15-22). బిడ్డ కాన్పుకు సహకరించడానికి వచ్చినట్లుగా మరి ఏ ఒక్కరిని నమ్మియుండెడివారు కారు.

మోషే యౌవన ప్రాయములోనికి ఎదుగుతూ ఉన్నప్పుడు అతని తల్లి/దాది తన చెవిలో చెప్పిన మాటలు: "నీవు ఒక హెబ్రీయుడవు, దేవుడు ఎన్నిక చేసిన ప్రజలలో నీవు ఒకడవు మరియు నీవు ఒక ఐగుప్తీయుడవు కావు" అని విన్నాడు. యాకెబెతు యొక్క విశ్వాసము అతనిదైయ్యింది. తమ విలువైన జీవితాలను అతని కొరకు ఫణముగా పెట్టడానికి సిద్ధపడిన తన తల్లిదండ్రులను గురించి తెలుసుకొనినప్పుడు విశ్వాసించగలిగి ఉండలేడా? మన పిల్లలను ఎంత మృదువుగా పెంచియున్నామో మరియు అనేక సంవత్సారాలు జాగ్రత్తగా పోషించి, సంరక్షించామో బహుశా వారు జబ్బుపడిన సమయాలలో ఎన్ని నిద్రలేని సుదీర్ఘమైన రాత్రులు గడిపామో మన పిల్లలకు జ్ఞాపకము చేయవలసిన అవసరత ఉన్నది. ఈ విధమైన కథలను వారితో పంచుకొనుట ద్వారా వారు మనపట్ల వారి యొక్క బాధ్యతాయుతమైన ప్రాముఖ్యత చూపగలరు మరియు వారి యొక్క గొప్ప విశిష్టతను ప్రపంచమునకు చూపించగలుగుతారు.

నా తల్లి *Hurlbut's* పుస్తకమైన "బైబిలు కథ"ను నా కోసం చదివి వినిపిస్తూ ఉండేది, అది నా బాల్య దినపు జ్ఞాపకాలలో ప్రాధాన్యమైనది. నాకు తెలిసినంతవరకు ఈనాడు నాకున్న విశ్వాసమునకు సంబంధించిన గుణలక్షణములన్ని వాటివలన వచ్చినవే కాని మరి ఏ యొక్క దానిని నుండి వచ్చినవికావు. తల్లులారా, మీ యొక్క విశ్వాసము, ప్రేమ, మరియు మీ సంరక్షణ మీ పిల్లల్ని గమనించి వాటి యొక్క ఫలితాల్ని కార్యరూపములో ఉండునట్లు చూడగలిగితే అది తరతరముల వరకు నిలిచి ఉంటుంది.

మోషే ఒక యౌవనస్తుడుగా ఉన్నప్పుడు అధికారుల పని తీరుకు వ్యతిరేకముగా విధి నిర్ణయాలను తీసుకొనడానికి వెనుకాడేవాడుకాదు, ఎందుకనగా అతడు సర్వధికారనికి రాచరికపు హోదాను వదులుకొని వ్యవసాయపు జీవనోపాధిని ఎన్నుకున్నాడు, అవమానముతో కూడిన తిరస్కరాన్ని పొందటానికి అంతకన్నా విలువై అంతఃపుర సౌకర్యాలను వదులుకున్నాడు, పేదరికముతో కూడిన ఒక దేశసంచారిగా ఉండుటకు ఆశ్చర్యకరమైన ఐశ్వర్యాన్ని వదలుకొన్నాడు, "క్రీస్తు పొందిన నిందలను" పోలిన తన ప్రజల కోసం మరియు దేవుని కోసం అన్ని అవమానలను భరించడానికి ఇష్టపడ్డాడు. "అదృశ్యుడైన ఆయనను చూస్తూ ఉన్న వానివలే" మనము ఓర్చుకొనగలమా? కాలము లేక నిత్యత్వము మీద ఆధారపడి మనము నిర్ణయాలు చేసుకొనగలమా? మనము రాజకీయముగా ఏది యుక్తమైనదో దాని కొరకు ఎదురు చూస్తామో లేదా దేవుడు ఆలోచిస్తున్న విధానము మనము ఆలోచించడానికి ఎంపిక చేసుకుంటున్నామా? మనము "ప్రతిఫలము కొరకు - ఎదురు చూస్తూ" ఉన్నా మా మరియు రాబోవుచున్న క్రీస్తు అను ఒకని కొరకు ఎదురు చూస్తూ ఉన్నామా అనే దానిని గురించి మనము సరియైన ఎంపికలు చేసుకొనవలసినవారమై యున్నాము.

మోషే దేవుని యెడల పరిపూర్ణమైన గౌరవభావమును కలిగియుండుట చేత భయమును అధిగమించగలిగినాడు. విశ్వాసము కేవలము బలహీనత వైపుగాని కఠినమైన శ్రమ వైపుగాని చూడదు. అది లోకములో చెడు అనేది లేదని కపటముగా ప్రవర్తించదు - ఫరోలేడు, సాతాను లేడు. వీటికి అతీతముగా అది వాస్తవాన్ని అంగీకరిస్తుంది మరియు మన ఊహ శక్తికి మించిన అన్ని మంచి విషయాల కొరకు ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రార్థనలో పరలోకపు గదులలోనికి ప్రవేశించే ఆధిక్యతను విశ్వాసము చూస్తూంది, మరియు మృదుత్వము గలిగిన మరియు దయ చూపించేటటువంటి, మన ప్రతి అవసరమును అర్థము చేసుకునే మరియు ఇప్పుడు కూడా సమయోచితమైన సహాయమును అందిస్తూ ఉన్నారో ఆయన దగ్గరకు చేరువ చేస్తూ ఉన్నది (హెబ్రీయులకు 4:15, 16). "అదృశ్యుడైన వానిని చూస్తూ ఉండడము" కన్న అత్యంత విలువైన మహిమకరమైన విషయము మరొకటి లేనే లేదు.

### పాపము యొక్క భోగేచ్ఛలు మరియు వివేకముగల ఎంపికలు (11:25, 26)

పాపమందు సుఖసంతోషము ఉంటుంది. కాదని ఎవడైన చెప్పుతున్నట్లయితే వాడు ఒక అబద్ధికుడు లేక తెలివి తక్కువవాడు అయి ఉంటాడు. ఏమైనప్పటికి, పాపమువలన వచ్చు సుఖము మోసగించుతుంది; అది ప్రారంభములో చాలా చూడడానికి ఆకర్షణీయముగా

ఉంటుంది కాని చివరకు అది చేదైన అనుభవాన్ని మిగిలిస్తూ ఉంటుంది. పాపమువలన వచ్చు దోషా భారముతో పాటు పాపము విచారగ్రస్థమైన పరిస్థితికి నడిపిస్తుందనుటకు ఒక శక్తివంతమైన ఉదాహరణగా రాజైన దావీదు కథ మనకున్నది. చిట్ట చివరికి రాజు యొక్క క్రొత్త భార్యయైన బత్షెబా యుక్తిపరురాలైయుండి తన కుమారునికి సింహాసనము దక్కించుకొనుటలో నిశ్చయతను సాధించగలిగినది. అందువలన ఆమె మరియు దావీదు కలసి సంతోషాన్ని పొందియున్నారని లేక దానిని అనుభవించారని గాని భావించడము సందేహాస్పదమౌతుంది. ఇశ్రాయేలీయులందరు రాజు యొక్క పాపములను గురించి బాహాటముగా చెప్పుకొనియున్నారు.

బత్షెబాతో చేసిన పాపమును వెంబడించి, దావీదు యొక్క పరిపాలన వాస్తవముగా అరాజకత్వంలోనికి పడిపోయింది. దావీదు బత్షెబాల వ్యభిచారము వలన పుట్టిన బిడ్డ అతి శీఘ్రముగా చనిపోవడము జరిగినది. దావీదు కుమారులలో ఒకడైన అమ్నోను తన చెల్లియైన తామారును ధారుణముగా చెరిచాడు; ఆమె యొక్క సొంత అన్న అయిన అబ్షాలోము అమ్నోనును చంపడము ద్వారా తన ప్రతీకారమును తీర్చుకున్నాడు. తదనంతరకాలములో అబ్షాలోము తన తండ్రి వ్యతిరేకముగా ఒక తిరుగుబాటున నడిపినాడు మరియు రాజు ఆజ్ఞలను బట్టి చంపబడ్డాడు. జనభా లెక్క చూడమని రాజ ఇచ్చిన ఆజ్ఞకు, అతని యొక్క సైన్యాధికారి అలాగు చేయవద్దని ఎంతగా చప్పినను వినకపోవుట వలన భయంకరమైన అపారమైన ప్రాణ నష్టము సంభవించినది. అతని జీవితమంతా అటువంటి సంఘటనలతో నిండిపోయినది. పాపము చూడటానికి ఎంతగానో సుఖాన్ని మరియు సంతోషాన్ని ఇవ్వడానికి వాగ్దానము చేసినట్లుగా కనిపిస్తుంది, కాని అది ఏదైతే వాగ్దానము చేసిందో దానికి విరుద్ధమైన ప్రతిఫలాన్ని కలిగిస్తుంది. పాపము ఎప్పటికి సంతృప్తినిగాని సమాధానమునుగాని కలిగించలేదు. దేవుని యొద్దనుండి వచ్చిన క్షమాపణ మాత్రమే సమాధానని లేక సంతృప్తిని యివ్వగలదు.

మోషే ఒక ఇశ్రాయేలీయుడుగా జీవించడానికి తీసుకున్న నిర్ణయము ప్రతీ హేతువాది మరియు భౌతికవాదపు స్థాయి ఆలోచన ప్రకారము అది ఒక అజ్ఞాని యొక్క నిర్ణయముగా కనిపిస్తుంది. అతని విశ్వాసము యొక్క గొప్పతనము అతడు గుర్తించిన ఆత్మీయ విషయములు అవి విలువైన బంగారము మరింత వెండి కన్న అత్యధికమైన విలువ కలిగియున్నట్లుగా కనిపించుచున్నది. అబ్రాహాము గుడారము నివశించియున్నప్పటికన్న అత్యధికముగా అతడు శ్రమలను అనుభవించాడు, తుదకు అతని యొక్క శ్రమలు "క్రీస్తుకు కలిగిన నింద"కు పోల్చబడు స్థాయికి చేరుకున్నాయి (వచనము 26). నీవు అత్యధికముగా బాధింపబడినప్పుడు మరియు శ్రమపడుతున్నప్పుడు ప్రభువైన క్రీస్తు ఏ విధముగా సహించియున్నాడో ఆ విధముగా చేయడానికి ధ్యానించుము అటువంటి ఆలోచన ఆయన అడుగు జాడలను వెంబడించడానికి నీకు సహాయము చేస్తుంది. మోషే ఐగుప్తు నుండి పారిపోడానికిని నిర్ణయాన్ని ఎంపిక చేసుకొనినందున – తాత్కలికముగానైన – ఐగుప్తు అధిపతులు మోషేను ఏ విధముగా అవహేళన చేసియుంటారు! ధైర్యముతో కూడిన విశ్వాసమును కలిగియుండు. నీవు, కూడా "ఆ ప్రతిఫలమును" కొరకు ఎదురు చూడవచ్చు (వచనము 26).

**పరిస్థితుల మధ్యలో (11:27)**

హెబ్రీ రచయితకు ఉపయోగించడానికి అనేకమైన విజయవంతమైన విశ్వాసమునకు సంబంధించిన కథలు ఉన్నాయి. అందుచేత వాటన్నిటిని చెప్పుటకు అతడు తనను హద్దులో ఉంచుకున్నాడు. తదనుగుణముగా అతడు కొన్నిటిని మాత్రమే ఎంపిక చేసుకున్నాడు. మండుచున్న పొద దగ్గర, మోషే దేవునితో మాట్లాడుటను గురించి మాత్రము హెబ్రీ పత్రికలో చెప్పబడలేదు (నిర్గమకాండము 3). అగ్ని మధ్యను పొద మండుచున్నదిగాని, అగ్ని జ్వాలల వలన ఆ పొద కాలిపోలేదు, అటువంటి ఆసాధారణమైన దృశ్యమును చూడడానికి మోషేకు ఒక అసాధారణమైన అవకాశము లభించినది. మోషే అదృశ్యుడైన వానిని చూసాడు మరియు సమీపించరాని సర్వశక్తిమంతునికి దగ్గరగా అధైర్యముతో సమీపించానని అతడు తెలుసుకున్నాడు. నిస్సందేహముగా అతడు భయకంపితుడైనాడు, ఆ విధముగానే మరల అతడు సీనాయి దగ్గర భయకంపితమైన ధ్వనితో కూడిన దృశ్యాలను అనుభవపూర్వకముగా చూడగలిగినాడు.

ఈ సంఘటననుబట్టి ఇశ్రాయేలీయులను బానిసత్వమునుండి విమోచించడానికి అభిషేకించబడిన ఒకడిని అని అతడు తెలుసుకొన్నాడు, ఐగుప్తుకు తిరిగి వెళ్ళడానికి మోషే దేవుని పిలుపునకు విధేయత చూపించాడు. అతడు ఎంతటి సహనమును కలిగియున్నాడు: నలుబది సంవత్సరములు అతడు ఐగుప్తులో గొప్ప గౌరవమును పొందియున్నాడు, మరియు అటుతర్వాత నలుబది సంవత్సరములు అరణ్యములో వినయము కలిగినవాడుగా ఉన్నాడు! దేవుడు తనకు సంబంధించిన వారి యొద్దనుండి ఎల్లప్పుడు సహనము గల విశ్వాసమును ఎదురు చేస్తూ ఉంటాడు. విశ్వాసము వలన మోషే ఐగుప్తునుండి పారిపోయినాడు, మరియు విశ్వాసమునుబట్టి తిరిగి రావడములో విధేయతను చూపించాడు. ఆ పనికి తాను తగను అని అతడు ఆలోచన చేసినప్పుడు దేవుడతనిని ఎన్నుకున్నాడు; ఈ కార్యాన్ని సాధించడానికి తాను తగిన వానిని కాదు అని తనకు తానే ఆలోచన చేసుకున్నాడు, నలువది సంవత్సరములకు ముందు తాను పూర్తిగా సామర్థ్యము గలవాడినని తనలో తాను ఆలోచన చేసుకున్నాడు. దేవుడు మనుష్యుల జీవితాలలోనుండి విశేషమైన సందర్భాలనుబట్టి నిశ్చయముగా వారి ద్వారా గొప్ప కార్యములను చేయించడానికి ఆయన ఎంపిక చేసుకుంటాడు.

**గొఱ్ఱెపిల్ల రక్తము మరియు బిడ్డలను రక్షించడము (11:28)**

బిడ్డలను రక్షించడానికి గొఱ్ఱెపిల్ల రక్తము ఏదైన చేయగలదా? అంటే ప్రత్యక్షముగా తార్కికమైన సంబంధము అక్కడ లేదు. ఏదేమైనప్పటికిని, ఒక హెబ్రీయుడైన జఫన్యా అనే వ్యక్తి, ఒక గొఱ్ఱెపిల్లను చంపడానికి కావలసినవన్నిటిని గురించి మరియు దాని రక్తమును వారి ఇంటి ముందర ఉన్న తలుపు ద్వార బంధముల మీద చిలకరించుటను గురించి నేర్చుకున్న తర్వాత తన ఇంటిలోనికి వెళ్ళాడు అని ఊహించుకొందాము. అతడు భార్యయైన మారాతో ఇలా చెప్పుచున్నాడు, “మన ఇంటి ముందరి తలుపు అంతటికి రక్తన్ని పూయాలి.” అందుకు ఆమె తిరిగి ఇలా జవాబిస్తుంది, “మన ఇంటి మీద అటువంటి గందరగోళం సృష్టించలేను. తప్పనిసరిగా, దీనికంటే తక్కువైన దానిని మన బిడ్డను రక్షించుకోడానికి అమర్చుకొందాము. మనము మనలను మరియ మన పిల్లలను రక్షించుటకు దేవుని ప్రేమయందు నమ్మికయుంచుదము. బిడ్డలను కాపాడతాడు దీని కంటే ఎక్కువగా చాల

మంది ప్రజలు ఎన్నో తప్పిదములు చేసారు అయినప్పటికి దేవుడు వారిని రక్షించాడు అందుచేత ఆయన యొక్క కనికరము మీద నమ్మకముంచుదాము. మరియు అటువంటి తలుపు ద్వారము మీద ఎలాటి గందరగోళం సృష్టించకుండానే దేవుని పట్ల మన ప్రేమను చూపుతో ఉందాము.” పర్యవసానముగా, వారు దేవుని ఆజ్ఞకు లోబడలేదు.

ఆ విపత్కర పరిస్థితిలో ఏమి జరిగి ఉండవచ్చును? ప్రతి విశ్వాసియైన హెబ్రీయుడు అతని కుటుంబము ఆ రాత్రి కాలమందు రక్తము స్పష్టముగా కనిపించునట్లు ఇంటి ముఖ ద్వారము మీద పూసి ఉంటారు అని మనము నిశ్చయముగా చెప్పవచ్చును.

**ఇశ్రాయేలీయులు రక్షింపబడినప్పుడు (11:29)**

నిర్గమకాండము 14:30లో ఇలా చెప్పుచున్నది, “ఆ దినమున యెహోవా ఐగుప్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను.” 1 కొరింథీయులకు 10:1, 2లోని పౌలు యొక్క ఆలోచనను కొందరు పరిష్కరించడానికి ఇష్టపడుతారు. ఇశ్రాయేలీయులందరు మేఘములోను మరియు సముద్రములోను “మోషేనుబట్టి ... బాప్తిస్మము పొందిరి” అని పౌలు చెప్పాడు మరియు వారు ఆ సమయములో రక్షింపబడిరి. దీనిని గురించి ఆలోచించడానికి ప్రయత్నము చేసేవారు జల బాప్తిస్మము కంటే ముందుగానే వారికి విమోచనము వచ్చియున్నదని తెలియజేయుచున్నారు. పస్కా పశువు రక్తమును చిలకరించుట ద్వారా ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనే “విమోచింపబడియున్నారు” “మేము రక్తము ద్వారానే విమోచించబడ్డాము” అని వారు సమాధానము చెప్పుతున్నారు, మరియు ఇశ్రాయేలీయులు ఇంకను ఐగుప్తులో పస్కాను ఆచరిస్తూ ఉన్నప్పుడు ఇశ్రాయేలీయులు రక్తమును చేరుకున్నారు, “మేఘము క్రిందను మరియు సముద్రములోనికి వారు బాప్తిస్మము పొందకముందు పస్కాలో రక్షింపబడియున్నారని” కారణము చెప్పుదురు. దానికి భిన్నముగా, “క్రీస్తులోనికి” మన బాప్తిస్మమును పౌలు ఇశ్రాయేలీయుల రక్షణ కొరకైన ఎఱ్ఱ సముద్రములోని “బాప్తిస్మము”తో పోల్చుచున్నాడు.

ఇశ్రాయేలీయులు నీటి గుండా వారు ప్రయాణము చేసి దాటిపోవుట వలన రక్షింపబడియున్నారు మరియు మనము ఆ విధముగానే రక్షింపబడియున్నాము (మార్కు 16:16; 1 పేతురు 3:21). పస్కా పశువు రక్తము వలన విమోచనము అనేది ప్రథమ సంతానము యొక్క మరణము నుండి విమోచనమైయున్నది, అంతేకాని ఐగుప్తులోని ప్రజల బానిసత్వమునుండి విమోచనము కాదు. అప్పుడు వారి యొక్క బానిసత్వము ఇప్పుడు మన యొక్క పాపపు బానిసత్వమునకు మరింత స్పష్టముగా పోలికయైయున్నది; కాబట్టి ఎఱ్ఱ సముద్రములోనికి బాప్తిస్మము క్రీస్తులోనికి మన యొక్క బాప్తిస్మమునకు పోలికగా ఉన్నది, దాని ద్వారా మనకు విమోచనము దొరుకుచున్నది. ఇదే విషయాన్ని పౌలు ద్వారా 1 కొరింథీయులకు 10:1, 2 స్పష్టీకరించబడియున్నది (గలతీయులకు 3:26, 27 చూడుము). ఇశ్రాయేలీయులు “విమోచనము” పొందిన ఆ సమయమును ఐగుప్తీయులు నీట మునిగి చనిపోయిన “ఆ దినము”గా మోషే వ్రాసియున్నాడు (నిర్గమకాండము 14:30).

**దైవికమైన అధికారము (11:29)**

ఎక్కడైతే ఆజ్ఞ ఇవ్వబడియుండలేదో సర్వశక్తిమంతుని చేత ఉపదేశము స్పష్టముగా

చెప్పబడి యుండలేదో, అప్పుడు మనము విశ్వాసము ద్వారా కార్యమును జరిగించలేము. "ముందుకు సాగిపోండి" అని ఎర్ర సముద్రము దగ్గర దేవుడు చెప్పినప్పుడు, ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రము గుండా విశ్వాసమునుబట్టి వెళ్ళగలిగియున్నారు (నిర్గమకాండము 14:15, 16). దేవుడు ఒక నిర్దిష్టమైన పనిని మనము చేయవలనని బయలుపరచినయెడల, ఉదాహరణకు "వెళ్ళి, సువార్తను ప్రకటించుండి," కాని మనము ఎలా వెళ్ళాలని చెప్పలేదు, అంటే ప్రయాణము చేసే విధానని మనకి వదలిపెట్టడమైనది. కొంతమంది ఇశ్రాయేలీయులు నడచి వెళ్ళారు, మరికొందరు జంతువుల మీద ఎక్కి వెళ్ళారు, చిన్నపిల్లలు వారి యొక్క తల్లుల చేత మోసుకొని పోబడియుండవచ్చును. దేవుడు చేయమని చెప్పిన పని ఒక ప్రత్యేకమైన పద్ధతిలో చేయమనియుంటే మనము మరొక పద్ధతిలో చేయకూడదు. అలాంటిది దేవుని ఆజ్ఞ ప్రకారము చేయకపోవడమువుతుంది మరియు దైవికమైన అధికారమును ఉల్లంఘించడము అవుతుంది.

కొన్ని నిర్దిష్టమైన కార్యములు చేయుటకు క్రొత్త నిబంధన నిర్దేశక ప్రతిపాదనలను, ఆజ్ఞలను, ఉదాహరణలను, మరియు అంతర్భావం తెలుపుట ద్వారా దేవుని అనుమతిని మనకు తేలియచేస్తున్నది. ఏ బైబిలు సంబంధమైన ఏ ఆజ్ఞ ప్రత్యక్షముగాను మరియు ఈనాడు జీవించుచున్న ఏ వ్యక్తికిగాని ప్రత్యేకముగా ఇవ్వబడియుండలేదు. ఒక ఆజ్ఞ నేడు మనకు అన్వయిస్తుందా లేదా అని నిర్ణయించుటకు మనము తార్కికంగా రాబట్టాలి. ఉదాహరణ కొరకు, క్రొత్త నిబంధన ఇప్పుడు ఎక్కడ ఇలా చెప్పలేదు, "మార్టెల్ పేస్, నీవు మారుమనస్సు పొంది మరియు నీ పాపములకు క్షమాపణ పొందు నిమిత్తము బాప్తిస్మము పొందు." ఏది ఏమైనప్పటికి, ఈ వాక్యమును అపొస్తలుల కార్యములు 2:38 నుండి తీసుకొన్నాను. పెంతెకొస్తు దినమున అప్పుడు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి అనగా అతని యొక్క లేక ఆమె యొక్క పాపముల కొరకు మారుమనస్సు పొందుట అవసరమైయున్నది. నేను పాపము చేసియున్నాను, మరియు నా యొక్క పాప కార్యములకు క్షమాపణ కోరుకొనుచున్నాను. వారు చేసిన అదే క్రమములో అదే విషయములను నేను కూడ చేయడానికి అన్వయించుకోవలసిన అవసరత, కారణము నాకు ఉన్నది ఆ ప్రజలు వారి యొక్క పాపములను గురించి క్షమాపణ పొందటానికి ఆలాగున చేయడానికి ఆజ్ఞాపింపబడియున్నారు, నా పాపములు వారి యొక్క పాపముల వంటివి యధావిధిగా కాకపోయినను, నేను కూడా అదే మాదిరి చేయవలసియున్నది.

దేవుని సాధారణమైన అధికారముతో కూడిన ఆజ్ఞలలో క్రైస్తవులకు ప్రయోజనకారిత్వపు పరిధి ఉంది. ఉదాహరణకు, క్రైస్తవులు సమాజముగా కూడుకొనుటను గురించిన ఒక అపొస్తలుల ఆజ్ఞ ఉన్నది (హెబ్రీయులకు 10:25), కాని కూడుకొను స్థలము ఏ విధముగా ఉండాలి అనే దానిని గురించిన వివరణ ఇవ్వబడియుండలేదు మరియు ఆ విషయమును గురించి మన విచక్షణ జ్ఞానమునకు వదిలివేసాడు. ఆ విధముగా ఎంచుకోవడమనేది ఒక ఉపయుక్తమైన ప్రయోజనకారిత్వపు విషయమైయున్నది.

ఐగుప్తీయులు వాదించియుండవచ్చును, "మేము ఇశ్రాయేలీయులు సముద్రమును దాటుట చూచియున్నాము. ఇది చేయడానికి ఇశ్రాయేలీయులు గనుక దేవుని చేత అధికారము పొందియున్నట్లయితే, తప్పనిసరిగా మేము కూడా వారు చేసిన విధముగా మేము కూడా చేయగలము." ఏది ఎలా జరిగినప్పటికి ఆ ఆజ్ఞ ఐగుప్తీయుల కొరకు ఇవ్వబడలేదు;

మేఘముము క్రింద ఉన్నప్పుడు సముద్రము గుండా సాగి వెళ్ళడానికి అది ఇశ్రాయేలీయులకు మాత్రమే ఇవ్వబడినది. మనము కూడా అదే విధముగా “ఆరాధనలో వాయిద్య సంగీతమును వినియోగించడానికి దావీదుకు అనుమతి ఇవ్వబడినది, అందుచేత మనము కూడా అదే విధముగా చేయడానికి అనుమతించబడియున్నాము” (2 దినవృత్తాంతములు 29:25) అనుకొనవచ్చును. ఏమైనప్పటికి, దావీదు ఆ విధముగా చేయడానికి దేవుని చేత పాత నిబంధన క్రింద అధికారము పొందియున్నాడు, మరియు ఆ విధమైన ఆజ్ఞలు ఈనాడు మనకు అన్వయించబడవు (రోమీయులకు 7:1–6; 2 కొరింథీయులకు 3:1–11; కొలొస్సయులకు 2:14).

### విశ్వాసము కార్యము చేస్తున్నప్పుడు. కృప కార్య సాధకమౌతుంది (11:30, 31)

“నిర్భరముకలిగి ధైర్యముగా ఉండుము” అని యెహోషువా ప్రోత్సాహించబడియున్నాడు (యెహోషువ 1:9). కాని అతడు తన సాహసోపేతమైన పౌరుషాన్ని ప్రతిపక్షము వారికి ముఖాముఖీగా చూపించాలి. అతడు విశ్వాసము చేత యోర్దాను నదిని దాటటములో కార్యాన్ని జరిగించాడు మరియు యెరికోను జయించడములో విశ్వాసము చూపించాడు యెరికో గోడలు చొరబడనశక్యముగా కనిపిస్తున్నాయి, కాని వాటి చుట్టూ విశ్వాసముతో ఏడు దినములు ప్రదక్షణము చేసి, వాటిని కూలకొట్టారు.

మనము రక్షింపబడినప్పుడు, అది విశ్వాసము ద్వారా కృప చేతనే ఆ కార్యము పరిపూర్ణము చేయబడియున్నది (ఎఫెసీయులకు 2:8, 9). దేవుని కృప కార్యసాధకము కావడానికి ఒక జీవించు విశ్వాసము ఉండి తీరాలి. విశ్వాసము ఒంటరిగా ఉన్నట్లయితే “మృతమైనది”గా పిలువబడతాది, మరియు “క్రియలు లేని” విశ్వాసము మృతమై “నిరూపయోగము” అవుతాది (యాకోబు 2:17, 20).

“కృపనుబట్టి విశ్వాసము ద్వారా ఏడు దినములు యెరికో పట్టణము చూట్టూ ప్రదక్షిణములు చేసినప్పుడు దాని గోడలు కూలిపోయాయి” అని మనము చెప్పవచ్చును. అదే విధముగా, రాహాబు నీతిమంతురాలుగా తీర్చబడినది లేక రక్షింపబడినది, కృపచేత విశ్వాసము ద్వారా ఇశ్రాయేలు వేగుల వారిని సమాధానముగా చేర్చుకొని, వారిని దాచిపెట్టి కాపాడినప్పుడు (ఆమెకు సంబంధించిన ఋజువు లభ్యమైన దానిని ఆధారము చేసుకొని) తన యొక్క విశ్వాసమును ఆమె కనుపరచినది. యాకోబు 2:25 అదే విషయమును తెలియజేయుచున్నది – ఆమె “తన క్రియల ద్వారా నీతిమంతురాలుగా తీర్చబడియున్నది” అని ఆ వాక్యభాగము తెలియజేయుచున్నది. దానితోపాటు విశ్వాసమును కూడా చూపించియున్నది. హెబ్రీ పత్రిక గాని – క్రొత్త నిబంధనలోని మరి ఏ ఇతర పుస్తకాలు కాని – విశ్వాసమువలన మాత్రమే నీతిమంతులుగా తీర్చబడుదుము – అని ఎప్పుడును బోధించుట లేదు. ఒకని పొరుగువాని దృష్టిలో మాత్రమే నీతిమంతునిగా తీర్చబడటము జరుగుతుందని మరియు ఆత్మ యొక్క రక్షణ కాదు అని ఎవరైతే యాకోబు పత్రికను ఆలోచన చేస్తున్నారో వారు యాకోబు 2:14ను ఆలోచన చేయడము లేదు: “నా సహోదరులారా క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా?” యాకోబు రక్షణము గురించి మాట్లాడుచున్నాడు, ఇతరుల

యొక్క కన్నుల యెదుట వారి దృష్టిలో కేవలము నీతిమంతునిగా తీర్చబడటము గురించి మాత్రము కాదు.

**నైతిక స్థితి?**

సంవత్సరముల తరబడి క్రైస్తవ నీతిశాస్త్రాన్ని అధ్యయనము చేస్తూ ఉన్నప్పుడు తరచుగా ఐగుప్తు మంత్రసానులు (నిర్గమకాండము 1:15-21) మరియు రాహాబుల చేత చెప్పబడిన అబద్ధములు చేర్చబడియున్నాయి. రెండు సందర్భములను కూడా లేఖనములు బలపరుస్తున్నాయి గనుక ఇటువంటి పిర్యాదులు ఒక ప్రశ్నను తలెత్తుతున్నాయి. ఒక గొరమైన చెడ్డతనమును నిరోధించుటకు, అబద్ధమాడుట ఒక పాపముగా పాత నిబంధనలో లెక్కించబడనట్లు కనిపిస్తున్నది. ఐగుప్తులోని మంత్రసానులు నిర్దోషులైన బిడ్డల యొక్క మరణమును అరికట్టడానికి అబద్ధమాడారు; మరియు యెరికో పట్టణములోనికి ప్రవేశించిన వేగుల వారిని కాపాడటానికి రాహాబు అబద్ధము చెప్పినది. ఈ రెండు సందర్భాలలోను ప్రాణాలు కాపాడబడ్డాయి.

దేవుడు క్రొత్త నిబంధనలో కొన్ని సందర్భాలలో వేరుగా వ్యవహరిస్తాడని వాదిచుట అనుమానముతో కూడిన భావమైయుంది. రాహాబు స్పష్టమైన రీతిలో దేవుని ప్రజలతో గుర్తించబడటానికి మరియు ఈ కార్యము వలన తనయొక్క అర్హతను చూపించడానికి ఆశించినది. ఆమె తన యొక్క పాపపు జీవితాన్ని అసహ్యించుకోవడానికి నిర్ణయించుకొన్నది మరియు ఆమె వేగుల వారిని రక్షించే సమయానికి తన చెడ్డ ప్రజల పట్ల హీనమైన భావాన్ని కలిగియున్నది. ఆమె ఇశ్రాయేలీయులలో ఏ ఒక్కరైనా చేయగలిగే రితీలోనే ఆమె వ్యవహరించినది; అందువలన, ఆమె తన హృదయములోను, జీవితములోని దేవుని యొక్క ప్రజలతో చేరినది.

**పట్టణముల యొక్క నాశనము (11:31)**

దేవుడు మొత్తము పట్టణాలను మరియు ప్రజలను నాశనము చేయమని ఇచ్చిన ఆజ్ఞ విషయములో విమర్శకులు ఈ పాత నిబంధనలోని "అవినీతి" కథలపై దాడి చేస్తూ ఉంటారు. "న్యాయవంతుడు మరియు ప్రేమించే దేవుడు అలాంటి కార్యములను ఎలా చేయగలడు? క్రొత్త నిబంధనలోని దేవుని స్వభావానికి అది విరుద్ధమైనది!" అని వారు ఆక్షేపణలను తెలుపుదురు. మానవ కల్పితమైన మతములకు తమ జీవితాలను అర్పించుకొని నీతి బాహ్యమైన పట్టములను నిర్మూలము చేయడము తప్ప మరొక మార్గములో వ్యవహరించలేము. ప్రజలందరు సంపూర్ణముగా దేవునికి తిరుగుబడి మరియు దేవుని వైపు తిరుగలేనంత స్థాయికి వెళ్లిపోయారు.(హెబ్రీయులకు 6:4-6 మీద ఉన్న చెర్చను పునఃపరిశీలన చేయి.) వారి పాపముల యొక్క స్వభావమును బట్టి అట్టి పట్టణములను వాగ్దాన భూమినుండి తుడిచివేయవలసి యున్నది.

ఆదేశ స్థానిక నివాసుల అక్రమము సంపూర్ణమైనప్పుడు ఇశ్రాయేలీయులు వారి పట్టణాలను స్వాధీనపర్చుకొనుటకు వాగ్దానము చేసుయున్నాడు (ఆదికాండము 15:16). ఇశ్రాయేలీయులు కనాను దేశములోనికి ప్రవేశించినప్పుడు ఇశ్రాయేలీయులు అమోరీయుల కన్నా నీతిమంతులుగా ఉన్నారు. గనుక వారు విధేయతతో కనాను ప్రజలను ఆ దేశమునుండి

తొలగించినట్లయితే, వారు వారి అన్యదేవతా విగ్రహారాధనకు గురియైయుండేవారు కారు. దేవుడు ఆదేశించిన ప్రకారము సరిగ్గా అదే చేయటకు వారు విఫలులైనందున విశ్వాస భ్రష్టత్వానికి నడిపించబడ్డారు. వారి చుట్టూ ఉన్న విగ్రహారాధికులైన ప్రజలను అనుకరించినప్పుడు, ఇశ్రాయేలీయులులను తొలగించడానికి కారణము, దేవుడు వారి కిచ్చిన దేశములో ప్రథమ స్థానమును పోగొట్టుకొనడమే అవుతుంది.

బర్టన్ కోఫ్‌మన్ ఈ విషయమును గురించి ఒక మంచి ఉదాహరణను యిచ్చాడు. ఒకప్పుడు రైలు యు ఎస్. లోని ఖండాంతర విభజన రేఖను దాటి వెళ్ళేవి, కొలరెడోలోని మఫట్ సొరంగ మార్గము గుండా ప్రవేశించి ప్రయాణించేవి. ఈ రైళ్ళు ప్రయాణించడం అక్కడ నుండి అతి కష్టము, ఎందుకంటే కొండ మార్గములో పైకి ఎక్కించడము మరియు కొండల మీద నుండి క్రిందకు రావడము చాల కష్టమైన విషయము, అందుచేత రైలు పట్టాలనుండి తప్పిపోయే దానిని అరికట్టే సాధనాలు ప్రతి మలుపులో ఏర్పాట్లు చేయబడ్డాయి. ఆ నిర్వాహకుడు వచ్చే రైళ్ళను ఆపుచేసి మరొక మార్గములో రైలు వెళ్ళేలా చేసి క్రిందనున్న గ్రామాన్ని నాశనము కాకుండా చూసేవాడు. రైలు గనుక స్వాధీనము తప్పినట్లయితే వినాశనము జరిగేది.[101] అదే మాదిరిగా, నిత్య నాశనము వైపు ప్రజలు లొంగి వెళ్ళుతారని దేవునికి తెలియును. ఇశ్రాయేలీయులు కలుషితము కాకుండునట్లు కనానులో నివసిస్తున్న అన్యజాతులను ఏరి వేయడానికి లేక తుడిచి వేయడానికి దేవుడు ఆజ్ఞాపించియున్నాడు.

### కొందరు అద్భుతకార్యముల వలన, మరికొందరు దైవకటాక్షమువలన సహాయము పొందియున్నారు (11:32-34)

హెబ్రీయులకు 11:33, 34లోని కొన్ని కార్యములు, అద్భుతమైన ఏవుని యొక్క జోక్యము వలన నెరవేర్చబడియున్నవి, ఇదిలా ఉండగా మరి కొందరు దైవకటాక్షమువలన విజయమును సాధించినట్లుగా కనిపించుచున్నది. ఉదాహరణకు మిద్యానీయులను ఓడించుటలో గిద్యోను రాత్రి సమయములో దాడి చేయుటకు ముందు చేసిన ఆలోచనలో మంచి తెలివిని ప్రదర్శించాడు, లాంతరులను పగులగొట్టి, బూరల శబ్దము చేసి శత్రువులను భయందోళనతో కూడిన అయోమయస్థితిలోనికి గురి చేసాడు. ఇది చూడడానికి సహజమైన శక్తికిమించిన దేవుని ప్రత్యేక్ష జ్యోక్యము అవసరమైనట్లు కనిపించదు. అటువంటి కార్యములు అద్భుతములు లేకుండగానే జరిగినవి. గిద్యోను యొక్క కథలోని మిగిలిన సంభవాలలో స్పష్టముగా అద్భుతకార్యములు కనిపిస్తూన్నాయి (న్యాయాధిపతులు 6:36-40). ఎప్పుడైతే పొడి నేలమీద ఉన్న గొర్రె బొచ్చు మీద మాత్రమే మంచుపడినట్లు గమనించి యున్నప్పుడు, మరియు నేల తడిగా ఉండి గొర్రె బొచ్చు పొడిగా ఉన్నదో, అతడు అవి అద్భుతరీతిగా జరిగియున్నవని, కేవలము హఠాత్తుగా ఏక కాలములో జరుగలేదని గిద్యోను తెలుసుకొన్నాడు. మిద్యాను సైనికుడు పొందియున్న బయల్పాటు (న్యాయాధిపతులు 7:9-15) అద్భుతకరమైనది; భవిష్యత్ సంఘటనలకు సంబంధించిన స్పష్టమైన వివరాలు ప్రత్యక్ష బయల్పాటు ద్వారా మాత్రమే కలుగుతుంది. అది అసాధారణమైన విధానములో ఇవ్వబడుతుంది. సైనికుల సంభాషణలో వారికి సంభవింపబోవు అపజయమును గురించి గిద్యోను వినగలినది అద్భుతము కాదు, కాని అది పూర్తిగా ఒక మేలుకరమమైన దైవకతాక్ష కార్యక్రమము. అతడు వారి సైనిక దండు విడిది చోటునకు వెళ్ళి వారి సంభాషణ

వినియుండక పోయినట్లయితే అది ఒక అద్భుతకరమైన విషయముగా ఉండేది (కనీసము, అప్పుడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానముతో).

కొన్నిసార్లు దేవుడు కంటికి కనిపించని విధానాల ద్వారా పని చేస్తూ ఉంటాడు. అవి స్పష్టముగా అద్భుతరీతిలో ఉంటాయి. స్త్రీలు సహితము మృతులైన తన వారిని పునరుత్థానము వలన మరల పొందిరి. ఎవడైన ఒకడు తాను అద్భుతకార్యములను చూచియున్నాను అని తలంచితే తాను చూచిన ఆ మరణించి కొన్ని దినముల తర్వాత తిరిగి ప్రాణము వచ్చిన వ్యక్తిని నీకు చూపించమని అడుగుము. ఏ “అద్భుతములు చేయు విశ్వాసి” యైననుసరే శరీరము మీద గీసుకున్న చిన్న గాయమునైనను వెంటనే స్వస్థపర్చలేడు, మరియు నిజముగా ఈనాడు ఎవ్వరు కూడా చనిపోయిన వానిని తిరిగి బ్రతికించలేరు.

దేవుడు గతములో తన ప్రజలకు మేలు చేయడానికి అద్భుతము కాని విధానాల ద్వారా పని చేసియున్నట్లయితే, ఈనాడు కూడా ఆయన అలా ఎందుకు చేయలేడు? మనకు తెలియబడని రీతిలో సంఘటన వెనుక నుండి పనిచేస్తూ ఉండవచ్చును. ఆయన ఏ విధముగా మన కొరకు చేసియున్నాడని మనము చనిపోయి తర్వాత ఆయన సన్నిధిలో న్యాయపు తీర్పు తరువాత కూడ మనము గ్రహించలేకపోవచ్చును. నీవు ఒక అద్భుత కార్యము చూసానని చెప్పడములో జాగ్రత్త కలిగి ఉండు. దేవుని సూచక క్రియలు, అద్భుతములు ఒక నిశ్చయతతో కూడిన దైవ సందేశమును లేక పరలోకమునుండి పంపబడిన వార్తాహరుని దృఢపరచుటకు యివ్వబడినది, మన అనుకూలత కొరకు లేక వింతపుట్టించుటకు మాత్రము కాదు. క్రొత్త నిబంధనను బయలుపర్చిన సందేశములో అద్భుతములు భాగమై ఉన్నవి. క్రొత్త నిబంధన బయల్పాటు మరియు అద్భుతములు వెనువెంట జరిగాయి.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11వ అధ్యాయములో అనేకమైన వ్యక్తులను గురించి చదివియున్నాము, వారు తమ విశ్వాసము చేత గొప్ప కార్యములను జరిగించారు. మనము కొన్నిసార్లు, బలమైన విశ్వాసము లేకుండానే గొప్ప కార్యము చేయడానికి ప్రయత్నము చేస్తాము. ఒక గొప్ప విశ్వాసమునకు చేసే ప్రయాణము సుదీర్ఘమైనదిగా ఉండవచ్చును, అందుచేత నీవు వెంటనే దానిని సాధించడానికి ప్రారంభించాలి. రోజురోజుకు విశ్వాసము వలన జీవించడములో నీ విశ్వాసము కొద్ది కొద్దిగా వృద్ధిలోనికి రావాలి, అలా జరగడానికి కృషిచేయాలి. నీ విశ్వాసము ఎంతగా అభివృద్ధి చెందినది చూడడానికి ఒక రోజు నీవు మెల్కొంటావు. నీవు ఎవరితోనైతే సంవత్సరాల తరబడి నడిచియుంటున్నావో, ఆ దేవుని సన్నిధిలో నీవు ఉండాలని కోరుకుంటావు. మంచి కొరకైన నీ గొప్ప ప్రభావము ఇతరులను ప్రభావితం చేసియుండవచ్చు.

### ఈ ప్రజలకు ఈ లోకము యోగ్యమైనది కాదు (11:35-40)

విశ్వాసము వృద్ధి చెందుతూ ఉంటుంది: ఒక వేడి ఇంటిలో కాదు, పురుగులు మరియు వ్యాధుల నుండి కాపాడుట కాదు, కాని జీవితము యొక్క కాలుతున్న మూసలో, వాస్తవ బెదిరింపుల మధ్య విశ్వాసము అభివృద్ధి చెందుతూ ఉన్నది. శ్రమల మధ్య మన విశ్వాసము ధీర్ఘశాంతముతో కూడిన దృఢ విశ్వాసముగా మారుతుంది. అనేకమంది ఎవరైతే వారి విశ్వాసమును గురించి శ్రమపడారో వారు “తమ విడుదలను అంగీకరించడము”లో దోషము లేనివారు లేక శిక్షనుండి తప్పించుకొనుటకు మోషే నిబంధనను తిరస్కరిస్తారు.

క్రీస్తు శకము మొదటి శతాబ్దము చివరిలో, క్రైస్తవులనబడేవారు వారి ఒప్పుకోలులో "*kurios kaisar*" ("కైసరు ప్రభువు") నుండి "*kurios Chistos*" ("క్రీస్తు ప్రభువు") అను మాటను మార్చుకొనుట ద్వారా బలవంతపు మరణమునుండి విడుదల పొందుతారు. "మాతో పాటు రండి, మేము మిమ్ములను ఇబ్బంది పెట్టడము, మీరు మాత్రము ప్రత్యేకముగా ఉండాలని కోరుకోవద్దు," అని లోక సంబంధులు ప్రతి నిత్యము మాతో చెప్పుతూనే ఉంటారు. "మేము జీవిస్తున్న విధానములో మీరు చేస్తే చాలు, మేము మిమ్ముల్ని హింసపెట్టాము" అని కూడా చెప్పుతూ ఉంటారు.

లొంగి పోవడానికి మరియు లోకముతో ప్రాచుర్యము పొందడానికి శోధన ఎంత బలమైనది! ఉద్దేశించబడని దానిగా సంఘమును మార్చుటకు కొరుకొనువారికి ఈ శోధన గొప్ప ప్రేరేపణయైయున్నది. హెబ్రీయుల యొక్క ఈ మాటలు ప్రారంభ క్రైస్తవులకు క్రీస్తు యెడల వారి భక్తి విశ్వాసము కొనసాగించడానికి గొప్పగా ప్రోత్సాహాన్ని యిచ్చాయి. వారు సహించారు మరియు వారి రక్షకుని కొరకు రక్తాన్ని చిందించారు. "శ్రేష్ఠమైన పునరుత్థానము"ను పొందడానికి వారు ఓర్చుకున్నారు (వచనము 35). అనేక మంది పరిశుద్ధులు హింసింపబడి చంపబడియుండగా ఇంక అనేకమంది మరీ ఎక్కువగా సంఘానికి చేర్చబడ్డారు. శ్రమతో కూడియున్నప్పటికిని, చాలా మంది ప్రజలు ఏది సత్యమో దాని కొరకు నిలుచుటకు ఇష్టాన్ని చూపిస్తూ ఉన్నారు. మరి కొంతమంది యేసు సువార్తను ప్రచురము చేయడానికి తమ ప్రాణాలు సహితము త్యాగము చేయడానికి కూడ ఇష్టపడుతూనే ఉన్నారు.

### అనేక మంది అదే మాదిరిగా త్వరలోనే శ్రమ పొందియుంటారు (11:36-40)

అంటియోకస్ ఎఫిపెనేస్ ఆధ్వర్యమున క్రీ.పూ. రెండవ శతాబ్దములో అనేకమంది యూదులు సిరియనుల చేత వధించబడి యూదా మతమునకు కీర్తి తెచ్చారు. ఆ కాలపు చరిత్రను యూదుల చేత ప్రత్యేకమైన సమాజ వందిరపు కూడికలలో నిరవధికముగా గుర్తు చేసుకొనడము జరుగుతున్నది.

"యాతనపెట్టబడినవారు" (*thlibō;* వచనము 37) గొప్ప ఒత్తిడి లేక (బలవంతము) లేక హింసను పొందారు. యూదుల చరిత్రలోని సంఘటనల వలె సంఘమునకు హించ కలిగినందున 36 నుండి 40 వరకు ఉన్న వచనాలలో ఉపయోగించబడిన ఆ పదాలు విశిష్టమైయున్నవి. క్రీస్తు సిలువ మీద మరణించిన తర్వాత తమ విశ్వాసమునుబట్టి మరణించియున్న వారి నుండి క్రైస్తవులకు ముందున్న పరిశుద్ధుల గుణశీలము వేరుచేయబడియుండలేదు. వారందరు ఏకముగా ఒకే గొప్ప సహవాసమునకు చెందియున్నారు, "అందుచేత వారు మనము లేకుండా సంపూర్ణులు కాలేదు" (వచనము 40).

కొన్ని సమయాలలో క్రీస్తు వైపుకు మార్పు చెందినవారిని "మృతి చెందినవారని" మరియు తమ రక్తసంబంధులతో ఎలాంటి సంబంధము లేదని తమ కుటుంబ సభ్యులైనవారు తెలియజేసారు. వారి పేర్లు వారి కుటుంబ సభ్యుల చిట్టాలలో నుండి తుడిచివేయబడి, తదుపరి ఎప్పుడును అవి జ్ఞాపకము చేయబడలేదు. ఇతరులు, తమకు ప్రియులైన వారి

చేత దేశ బహిష్కారము చేయబడుదుమని తెలుసుకొని, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందటానికి ఇష్టపడినప్పటికిని మరియు అది తప్పనిసరియని తెలిసియున్నప్పటికిని తిరస్కరిస్తూ ఉన్నారు. ఆ కారణము చేతనే దేవుడు బాప్తిస్మమును ఒక విశ్వాస సంబంధమైన బహిరంగ కార్యక్రమముగా ఆజ్ఞాపించియున్నాడా?

శ్రమలు మన ఆత్మలను శుద్ధి చేస్తుంటాయి (లూకా 22:31–34లో సాతానుడు పేతురుతో చేయించడానికి ఆశించినట్లు, “జల్లించుట” కాదు). మన విశ్వాసము బలీయమైనదిగా అభివృద్ధి చెందడానికి తప్పని సరిగా పరీక్షించబడాలి (యాకోబు 1:12–15).

అట్టి శ్రమలకు “మరీ శ్రేష్ఠమైన” బహుమానమును దేవుడు మనకు సిద్ధపరచియున్నాడు (వచనము 40). మనము “విజేతలకన్నా మరీ శ్రేష్ఠమైన వారమై యున్నాము” (రోమీయులకు 8:37; NKJV). “మొదటి పునరుత్థానము”లో పాలుపొందు ఆశీర్వాదమును కలిగియుండుట వలన మనము “విజయమునందు మునిగియున్నాము” (NASB) (ప్రకటన 20:5, చూడు 6; 2:10, 11 చూడు). ప్రకటన గ్రంథములో చెప్పబడియున్నవారు క్రైస్తవులైయున్నందున మరియు హతసాక్షులగునంతగా తమ విశ్వాసమును నిలుపుకొన్నందువలన “మొదటి పునరుత్థానము”లో పాలుపొందియున్నారు. ఈ విధముగా విజయులైయున్నందువలన, వారు “రెండవ మరణము వలన హానిపొందరు” (ప్రకటన 21:8). “జయించుట” అనే పదానికి శ్రమలను మరియు హింసలను సహించి నిలువబడుట అని అర్థమిచ్చుచున్నది, దానినే ఆత్మీయ “పునరుత్థానము” అని వర్ణించియున్నారు. “మొదటి పునరుత్థానము” క్రీస్తు మరల వచ్చునప్పుడు శరీర సంబంధమైన ఒక భౌతిక పునరుత్థానమునకు సంబంధించినది కాదు, గాని ఒకవ్యక్తి పరలోకమునకు చేరడానికి ముందు మరణము మీద సాధించిన ఒక విజయమైయున్నది.

**ఆశ్చర్యకరమైన ప్రవక్తలు (11:36–40)**

ప్రవక్తల ముఖ్యమైన పని “భవిషత్తు” గురించి మాట్లాడుటకంటే దేవుని కొరకు లేక తరుపున “మాట్లాడడమే.” వారు పాపమును విడిచిపెట్టియున్నారు మరియు పురాతన మార్గములను అనుసరించి (యిర్మీయా 6:16) జీవించడానికి సరియైన మార్గమును చూపించియున్నారు. ఒక ప్రత్యేకమైన అవసరమున్నప్పుడు, దేవుని యొద్దనుండి ప్రత్యక్ష సందేశముతో ఆశీర్వాదించబడియున్నారు. కొంతమంది అద్భుతకార్యములను జరిగించియుండగ, మరికొందరు అద్భుతము చేయలేదు, కాని వారందరు ఆత్మ చేత మాట్లాడిరి.

వారు మాట్లాడిన ప్రతీ వర్తమానము, మాట ద్వారాగాని లేక అక్షరార్థముగా వ్రాయడము ద్వారా గాని దేవుని చేత ప్రేరేపించబడినవారై దేవుని మూలముగా పలికియున్నారని 1 పేతురు 1:10–12 వచనములు సూచించుచున్నవి. వారు తమ అభిప్రాయములను బోధించలేదు గాని, “దేవుడు ఇట్లనెను” అని చెప్పేవారు. దేవుడు వారికి కొన్ని ఆలోచనలను అప్పగించి మరియు “మీరు ఈ సమాచారమును మీకిష్టమొచ్చిన విధానములో మీకేది శ్రేష్ఠమని అనిపిస్తుందో దానిని ప్రజలకు అందించుడి” అని చెప్పియుండలేదు, కాని వారు దేవుని వాక్యమును మాట్లాడిరి. వారు వ్రాసినప్పుడు దేవుని వాక్యమునే వ్రాసిరి. దేవుడు ప్రతి

రచయిత ఉపయోగించిన పదజాలమును మరియు మాట శైలిని ఉపయోగించాడు. ప్రవక్త ఉపయోగించుటకు అలవాటైన పదజాలమును మరియు వినువారు వినడానికి అలవాటు పడిన పదాలకు భిన్నమైన పద జాలముతో సమాచారమును మార్చవలసిన అవసరత ఏమున్నది? దేవుడు "ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగుతలతో సరి చూచుచు, ఆత్మ నేర్పు మాటలతో" వారి రచయితల పద జాలముతో ఆయన అర్థమును తెలియజేయుటకు వినియోగించాడని 1 కొరింథీయులకు 2:13 సూచిస్తున్నది.

లేఖనములు సంపూర్ణమైన ప్రేరేపణను కలిగియుండకపోతే మనము వాటిమీద ఏ విధముగాను ఆధారపడియుండలేము. దేవుడు గనుక "మౌఖిక, సంపూర్ణమైన దైవప్రేరేపణ" వాక్యమును మనకు అనుగ్రహించి ఉండకపోతే, దేవుడు అందించదలసుకొన్న ఆయన సందేశమును మనము పొందియున్నామని ఏలాగు తెలుసుకొనగలము? అవసరమైన సందేశమును యిచ్చుటకు మాటలు కావలసియున్నవి.

---

సూచనలు

[1]Donald A. Hagner, *Encountering the Book of Hebrews: An Exposition*, Encountering Biblical Studies (Grand Rapids, Mich.: Baker Academic, 2002), 142. [2]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 227. [3]Thomas G. Long, *Hebrews*, Interpretation (Louisville: John Knox Press, 1997), 113. [4]Hagner, 143. [5]Long, 113. [6]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 116–17, n. [7]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 438–39. [8]Hagner, 142. [9]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: InterVarsity Press, 1982), 198–99. [10]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 279.

[11]Marvin R. Vincent, *Word Studies in the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1946), 4:509–10. [12]Guthrie, 225. [13]Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* (Moberly, Mo.: Scripture Exposition Books, 1992), 193, n. 1. [14]Hughes, 441. [15]Ibid., 438. [16]Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 171. [17]James Macknight, *A New Literal Translation, from the Original Greek of All the Apostolical Epistles with a Commentary and Notes* (Edinburgh: by the author, 1795; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1984), 560. [18]Reese, 194. [19]Bruce, *Hebrews*, 279. [20]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 294.

[21]Hewitt, 172. [22]Henry Alford, *The New Testament for English Readers* (Chicago: Moody Press, 1958), 1553. [23]Bruce, *Hebrews*, 281, n. 24. [24]These groupings were adapted from Long, 115, 119. [25] Stedman, 119. ఈ "దినకంటే" అనే పదములో ఈ భావము కొరకు లూక 12:23 చూడు. [26]Reese, 195, n. 9. [27]Macknight, 560. [28]Hughes, 455. [29]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 207, n. 10. Lightfoot pointed out that *laleō* ("మాట్లాడుదును") హెబ్రీ పత్రికలో ఎల్లప్పుడు దైవికమైన పలుకులను సూచించుటకు ఉపయోగించబడినది. కావున "పలకుబడిన దైవికమైన లేఖనముల" ద్వారా నేడు హేబెలు

మాట్లాడుచున్నాడు. [30]హనోకు తీసుకొని పోబడుటకు ముందు దేవునికి ఇష్టుడైయున్నాడని ఆదికాండము 5:24 సూచిస్తున్నది, అయితే అతడు పరలోకమునకు కొనిపోబడిన తరువాత బైబిలులోని అతని గూర్చిన సాక్ష్యం ఇవ్వబడినది. (Bruce, *Hebrews*, 289, n. 52.)

[31]Walter Bauer, *A Greek English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 302. [32]"విశ్వాసము" అను పదమును ఇక్కడ దేవుని చిత్తమునకు అనుగుణంగా జీవించు జీవితమును గూర్చిన భావముతో కూడినదై యున్నందున ఒకే అర్థమునిచ్చే పదములు కావని Reese అంటున్నాడు. (Reese, 196, n. 11.) ఈ భావము, హెబ్రీయులకు 11:3 మినహాయించి, హెబ్రీ పత్రికలోని సాధారణమైన అర్థముతో పొందిక కలిగియున్నది. [33]Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 (New York: Doubleday, 2001), 477. The word is used in the LXX in regard to "fear" of the enemy army of Antiochus Epiphanes in 2 Maccabees 8:16. [34]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 358. [35]"వాగ్దాన భూమి" లేక "వాగ్దానము చేయబడిన భూమి" అనే ప్రయోగం బైబిలో హెబ్రీయులకు 11:9లో మాత్రమే కనిపిస్తుంది. [36]Koester, 485, 494–97. [37]NIVలో అబ్రాహామునకు ముందుగా దేవుడు "చెప్పినది" ఇది అని ఆదికాండము 12:1–3లో చూచించబడిది. [38]Charles Rosenbury Erdman, *The Epistle to the Hebrews: An Exposition* (Philadelphia: Westminster Press, 1934), 113. [39]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 396. [40]Bruce, *Hebrews*, 298–99.

[41]Ibid., 299–301. [42]Reese, 200. పౌలు ఇక్కడ రోమీయులకు 4:19లో "మృతతుల్యమైనట్టు" అనే పదమును రోమా పత్రికలో వాడిన perfect participle passiveనే వాడబడినది. (Bruce, *Hebrews*, 302.) [43]రచయిత ముందువాడిన *pistei* ("విశ్వాసమునుబట్టి") బదులుగా *kata pistin* (విశ్వాసములో) వాడడం "అది ఒక సాధారణమైన భాషా మార్పు మాత్రమే" అని F. F. Bruce సూచించాడు. (Bruce, *Hebrews*, 302, n. 113). [44]Alexander Nairne, *The Epistle of Priesthood; Studies in the Epistle to the Hebrews* (Edinburgh: T. & T. Clark, 1913), 396. [45]Koester, 498. [46]ఆదికాండము 22:1–14లో వృత్తాంతమును యూదులు "ఇస్సాకును బంధించుట" అని పిలువబడుచున్నది. దీనిని "హతసాక్షుల విమోచనా సమర్థత" యొక్క ఐతిహాసిక ఉదాహణముగా ఆలోచించారు (Bruce, *Hebrews*, 309). బహుశాఈ వాక్య భాగ్యమును "అబ్రాహామను పరిక్షించుట" అని పిలిచారు. దేవుడు ఆయనను "పరిక్షించాడు," అనగా "ఒకని గుణలక్షమును ప్రత్యక్షమగునట్లు ఆతనిని కష్టమైన పరిస్థితిలో ఉంచుట" (Koester, 490–91). [47]Hughes, 482, n. 51. [48]Guthrie, 236. [49]Bruce, *Hebrews*, 311. [50]చివరకు, అబ్రాహాము తన అర్పణను సంపూర్తి చేయుటకు దేవుడు అనుమతించలేదు. అందు నిమితము దేవుడు ఒక్క గొర్జెపిల్లను అనుగ్రహించాడు. అది ఇంతకు ముందే పొదలో చిక్కుకొని వేచియున్నది. అబ్రాహాము దానిని తిసుకొని దేవునికి అర్పించెను. (చూడు ఆదికాండము 22:8, 13, 14.)

[51]*The Epistle of Barnabas* 7:3; Irenaeus *Against Heresies* 4.5.4. [52]Koester, 492. [53]Hughes, 487. [54]Josephus *Antiquities* 15.7.9. [55]Brown, 212. [56]హెబ్రీ వాక్యములో "మంచము" అనుటకు *mittah*, అనే పదము ఉన్నది, "చేతికఱ్ఱ" అనే పదమునకు *matteh* అనే పదము వాడబడినది. ఇందులోని అచ్చులు క్రీ. శ. 900లో Masoretes వారి ద్వారా చేర్చబడినది. వారు అక్షరమును తప్పుగా సూచించి ఉండవచ్చు. (Jimmy Allen, *Survey of Hebrews*, 2d ed. [Searcy, Ark.: by the author, 1984], 129.) [57]Koester, 493. [58]Guthrie, 238. [59]బిడ్డను తల్లిదండ్రులు దాచిపెట్టుట జరిగినది, అయితే అతడు రాజ గృహములో పెరిగాడు. తరువాత తనకున్న ఆధిక్యతలన్నిటిని విడిచిపెట్టి శ్రమ జీవితాన్ని కోరుకొన్నాడు. నాశనం భయపెట్టిది, అయితే శత్రువులు నాశనము చేయబడ్డారు మరియు ఇశ్రాయేలీయులు రక్షింపబడ్డారు. (Koester, 507 నుండి తీయబడినది.) ఈ వృత్తాంతము గ్రీకు శైలికి సమముగా ఉంది. [60]Bruce, *Hebrews*, 317, n. 171లో సూచించిన విధంగానే తల్లిదండ్రుల విశ్వాసమును సెప్టూంజెంట పేర్కొంటుది.

[61]Philo *Life of Moses*, *1* 3.9. [62]Ibid., 1 3.23–24; Josephus *Antiquities* 2.9.6. [63]Josephus

*Antiquities* 2.10. [64]Eupolemus (c. 150 B.C.) రచనలు కొన్ని మాత్రమే ఉన్నాయి. ఈ ప్రతిపాదన Eusebius of Caesarea *Preparation for the Gospel* 9.26.1లో భద్రపరచబడినది. [65]ఐగుప్తుల రాజుల పట్టి Manetho (or Manethon of Sebennytos, Egypt's greatest historian) ప్రకారముగా ఉన్నది. ఈ పట్టి వివాదస్పదమైనది; అది సరియైనదైతే, మోషే క్రీ. పూ. 1525లో జన్మించి ఉండాలి, మరియు నిర్గమము క్రీ. పూ. 1446–1447లో జరిగియుండాలి. Thutmose II and Thutmose III పరోల వెనుక బలముగా ఉన్నవాడు Hatshepsut. Reese, 205–6, n. 36లో మంచి వివరణ యివ్వబడినది. [66]ధనము అను పదమునకు మూల పదము "నిలువచేయు గది" అనునది. ఐగుప్తుల ధాన్యాము సంపదనము యిస్తుంది. (Koester, 503.) మొదటి శతాబ్దములో ఐగుప్తు రోమునకు ధాన్యాగారముగా ఉన్నది. (Josephus *Wars* 4.10.5.) [67]Hughes, 496–97. [68]Lightfoot, 217. [69]Bruce, *Hebrews*, 322. [70]Koester, 509.

[71]Milligan, 412–13. [72]Westcott, 373; Hughes, 498. [73]F. F. Bruce, *The Books and the Parchments*, rev. ed. (Westwood, N.J.: Fleming H. Revell Co., 1963), 44. [74]Kenneth Samuel Wuest, *Hebrews in the Greek New Testament for the English Reader* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1951), 208. [75]Bruce, *Hebrews*, 325, n. 214. "Sea of Reeds" (*yam suph*) (రెల్లు మొక్కల సముద్రము) అను పదము దక్షిణ దిక్కునున్న Gulf of Suez, మరియు Gulf of Aqaba లకు ఉపయోగించబడినది. ఈ ప్రాంతాలు బైబిలో సూచించబడిన ఎఱ్ఱ సముద్రములోని భాగమైయున్నాయి, కావున బైబిలు సూచించినది సరిగా ఉన్నది. (Allen, 132.) [76]Gerald F. Hawthorne, "Hebrews," in *The New International Bible Commentary*, ed. F. F. Bruce, H. L. Ellison, and G. C. D. Howley (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1986), 1528. [77]Bruce, *Hebrews*, 327, n. 226. [78]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 347. [79]Koester, 517. [80]Bruce, *Hebrews*, 332.

[81]Ibid., 333. [82]Allen, 133. నేను యోసేపును ఈ గుంపులోనికి చేర్చలేను. అతడు తన సహోదురలకు కనిన కలను ఉత్సాహముతో చెప్పిన యవ్వనుడని నాకు అనిపిస్తున్నది. [83] ఇలాంటి పట్టిక చేయడం Guthrie, 243–44 నుండి. [84]గతములో "విశ్వాసమును బట్టి" అని అన్ని సందర్భములలో హెబ్రీ పత్రికలో ఉన్నది అయితే ఇక్కడ మాత్రం "విశ్వాసం ద్వార" అని ఉంది. NASBలో ఇలాంటి వ్యత్యాసం కనిపించదు. (Reese, 211, n. 54.) పేర్కొనబడిన నాలుగురలో ముగ్గరుపై దేవుని ఆత్మ వచ్చేనని Bruce గుర్తించాడు (గిద్యోను, న్యాయాధిపతులు 6:34; యెఫ్తా, న్యాయాధిపతులు 11:29; సమ్సోను, న్యాయాధిపతులు 13:25), దీనిని వారి యొక్క విశ్వాసమునకు ముగింపు రుజువుగా తిసుకొనవచ్చు (Bruce, *Hebrews*, 331). [85]See 1 Maccabees 3:17–20. [86]2 Maccabees 6:18–28. [87]2 Maccabees 7. [88]Josephus *Wars* 2.21.5; 6.5.3. [89]Hewitt, 187. [90]1 Maccabees 2:38.

[91]Koester, 520. [92]Charles Wesley, "Let Us Join Our Friends Above" (http://gbgm-umc.org/Umhistory/wesley/hmns/umh709.stm; Internet; accessed 21 September 2006). [93]Draper, 314. [94]James Russell Lowell (1819–91), "The Present Crisis," *The Complete Poetical Works of James Russell Lowell*, ed. Horace E. Scudder (Boston: Houghton Mifflin Co., 1897), 67. [95]Hughes, 462. [96]Long, 115. [97]Brown, 202. [98]"పరదేశిగా" నివాసించడమంటే అబ్రాహాము అనేక సంవత్సరము నివాసించినప్పటికి పౌరత్వపు హక్కులులేక "నివాసిస్తున్న విదేశియుడు." (Koester, 494.) [99]*The Epistle of Mathetes to Diognetus* 5:5. "Mathetes" may not be a proper noun; it simply means "a disciple." [100]Koester, n. 400.

[101]James Burton Coffman, *Commentary on Hebrews* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1971), 295.